


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 21 | సంచిక : 355 వెల : 4 సోమవారం 02 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12






# సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తాం: రేవంత్

హైదరాబాద్, డిసెంబర్1: రైతు భరోసాను కొనసాగిస్తామని ,. సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వారి ఖాతాలలో వేస్తామని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ,ఇప్పటికే రైతు భరోసాపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని చెప్పారు. అసెంబ్లీలో చర్చించి విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు.వరికి రూ.500 బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యంతోనే భోజనం వడ్డించేలా ఆదేశాలు ఇచ్చామని అన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణను అప్పుల మయంగా చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు.ఈ ఏడాది కాలంలోనే 20వేల కోట్ల రుణమాఫీ చేశామని.. ఇది దేశంలోనే ఒక రికార్డు అని చెప్పారు. అసెంబ్లీలో విధి విధానాల పై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు. సన్నాలకు రూ. 500బోనస్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.బీఆర్ఎస్, బీజేపీ రూపంలో వచ్చే మారీచులను రైతులు నమ్మొద్దని అన్నారు. బీపీటీ, హెచ్ఎంటీ, తెలంగాణ సోనా వేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. తమ ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తు ందన్నారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

వివరాలు 2లో




# 6 గ్యారంటీలు.. 66 మోసాలు

- మారింది పాలకులే గానీ పాలన కాదు
- బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన
- హామీలు అమలు చేయకుండా విజయోత్సవాలా..?
- 'ఛార్జిషీట్' విడుదల సందర్భంగా రేవంత్ సర్కార్‌పై నిప్పులు చెరిగిన కిషన్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్1:కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. 'కాంగ్రెస్ గ్యారంటీల గారడీ'.. 6 గ్యారంటీలు.. 66 మోసాలు పేరుతో బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల చేసింది.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.గత సంవత్సరం కాలంగా మార్పు పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్. తెలంగాణ రాష్ట్రంలో మార్పు రావాలి.. కాంగ్రెస్ కావాలి అనే నినాదంతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చి ఏడాది పూర్తి అయ్యింది. తెలంగాణ ప్రజలు గత సంవత్సరకాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంతో కంటే ఎక్కువ కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నారు అని కిషన్ రెడ్డి విమర్శించారు.పాలకులు మారిన పాలనా విధానం మారలేదు అన్నట్టు.. తెలంగాణ ప్రజలు మార్పు కోసం ఓటేశారు కానీ..

వివరాలు 2లో

# సుపరిపాలన అంటూ డబ్బా కొట్టుకుంటున్నడు

## - రేవంత్‌పై హరీశ్‌రావు మండిపాటు



/హైదరాబాద్, డిసెంబర్1:ఏడాది కాంగ్రెస్ పాలన అన్ని రంగాల్లో విఫలమైందని,. ఈ సర్కారు ఉత్త బేకారు ఉన్నదని ప్రజలు అను కుంటున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.ఎవరు మెచ్చుకునే పరిస్థితి లేదు గనుక, ముఖ్యమంత్రి తన భుజం తానే తట్టు కుం టున్నాడని.. మాది సుపరిపాలన అం టూ డబ్బా కొట్టుకుంటున్నాడని విమర్శిం చారు.. ఈ మేరకు ఒక లేఖ ఆయన నేడు విడుదల చేసారు.నీది సుపరిపాలన అని ప్రజలు చెప్పాలని.. నువ్వు కాదు రేవంత్ రెడ్డి అన్నారు. నీ అపరిపక్వత నీ అసమర్థత, నీ ప్రతికూల వైఖరితో రాష్ట్రంలో నేడు అన్నిరం గాల్లో ప్రతికూల వాతావరణం నెలకొన్నదం టూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము మంచి ఆర్థిక వృద్ధితో రాష్ట్రాన్ని అప్పగిస్తే.. నీ రాక తర్వాత ఆశించిన మేరకు ఆర్థిక వృద్ధి రేటు పెరగలేదన్నారు. వృద్ధిరేటు పెంచే సత్తా లేదు.. సంపద పెంచలేక, ప్రజలకు పం చలేక నోటికి వచ్చినట్లు

వివరాలు 2లో




# తెలంగాణలో మూడు రోజులు వానలు..

- హెచ్చరించిన ఐఎండీ

హైదరాబాద్, డిసెంబర్1: తెలంగాణలో రాగల మూడురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతా వరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. హిందు మహాసముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాను నేపథ్యంలో తమిళనాడుతో పాటు ఏపీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోనూ వర్షాలుపడుతాయని పేర్కొంది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వస్తాయని అంచనా వచేసింది. సోమవారం నుంచి మంగళవారం వరకు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జిల్లాల్లో వానలుపడే అవకాశాలున్నాయని చెప్పింది. అలాగే ఈ నెల 4 వరకు తేలికపాటి జల్లులు పడే సూచనలున్నాయని పేర్కొంది.


# ఏటూరునాగారంలో భారీ ఎన్‌కౌంటర్...

## - ఏడుగురు మావోయిస్టులు మృతి



ములుగు:డిసెంబర్1: ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఏటూరు నాగారం చల్పాక అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఎన్‌కౌంటర్‌పై పోలీసులు అధికారిక ప్రకటన చేయలేదు.కాగా, మృతుల్లో మావోయిస్టు కీలక నేతలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఇల్లందు-నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి కురుసం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35)తోపాటు అతని దళ సభ్యులు మృతిచెందారు. మృతిచెందినవారిలో ఏటూరునాగారం మహదేశ్‌పూర్ కార్యదర్శి ఎగోలపు మల్లయ్య అలియాస్ మధు (43), ముస్సకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), ముస్సకి జమున (23), జైసింగ్ (25), కిశోర్ (22), కామేశ్ (23) ఉన్నారు. ఘటనా స్థలంలో రెండు ఏకే 47 రైఫిల్స్, పెద్ద మొత్తం ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది. 14 ఏండ్ల తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇది అతిపెద్ద ఎన్‌కౌంటర్ కావడం విశేషం.

# డిసెంబర్ 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు



హైదరాబాద్, డిసెంబర్1:ఈ నెల 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో రైతు భరోసా విధివిధానాలు, కులగణన వివరాలపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉన్నది. అయితే ఈ సమావేశాల్లో.. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తోంది. ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అటకెక్కించడంపై ఆసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎండగ ట్టాలని నిర్ణయించింది.రైతు భరోసా విధివిధానాలపై అసెంబ్లీలో చర్చిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ఉదయం ఒక ప్రకటన చేశారు. కులగణన వివరాలపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరుగుతుందని చెప్పా రు. కాంగ్రెస్ ఏడాది పాలన తనకు సంతృప్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అంతేగాక సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేస్తామని ప్రకటించారు.

# సీఎం రేవంత్‌ను కలిసిన టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం !

హైదరాబాద్, డిసెంబర్1:టీజీపీఎస్సీ ఛైర్మన్‌గా నియమితులైన బుర్రా వెంకటేశం ఆదివారం ముఖ్యమంత్రితో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. తనపై నమ్మకముంచి ప్రతిష్టాత్మకమైన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా ఎంపిక చేసిన సీఎంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగ నియామకాలు, ప్రభుత్వం గతంలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలుకు సంబంధించి బుర్రాకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు.



## 6 గ్యారంటీలు.. 66 మోసాలు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ గ్యారంటీల గారడీనీ ఏడాదిలోనే తెలుసుకున్నారు అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.తెలంగాణ మొత్తం కాంగ్రెస్ గ్యారంటీల గారడి.. 6 అబద్ధాలు.. 66 మోసాల పేరిట ప్రజలను బీజేపీ పార్టీ చైతన్యం చేయనుంది. గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ల పేరుతో మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో బీజేపి పార్టీ ఎండగడుతుంది అని కిషన్ రెడ్డి తెలిపారు.గత ఏడాది డిసెంబర్ 9న అందరికీ రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది కానీ.. ఏడాది గడిచినా రుణమాఫీ పూర్తి కాలేదని అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్.. ఇప్పటి వరకు ఒక్కసారి కూడా రైతు భరోసా ఇవ్వలేదని కిషన్ రెడ్డి మండిపడ్డారు.ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందన్నారు. పదేళ్లపాటు నియంతృత్వపాలన, కుటుంబ పాలన, అవినీతి పాలన సాగిందని విమర్శించారు.నిరంకుశ, అవినీతి పాలనను పదేళ్ల తర్వాత ప్రజలు గద్దె దించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనకు ఏమాత్రం తేడాలేదని కిషన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఆదిలాబాద్ ఎంపీ నగేశ్, బీజేపీ ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, రామారావు పాటిల్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాల్వాయి హరీశ్, పైడి రాకేష్ రెడ్డి, బీజేపీ నేతుల పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టయ్య కుటుంబానికి ఎమ్మెల్సీ కవిత భరోసా..

**హైదరాబాద్, డిసెంబర్1:** మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య కుటుంబ సభ్యులకు బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భరోసా ఇచ్చారు. అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్సీ కవిత ఆయన భార్య పద్మావతి, కుమారుడు రాహుల్‌ను కలిశారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవిత తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.గతంలో తమ కూమార్తె ప్రియాంక వైద్య విద్య అభ్యసించడానికి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆర్థిక సాయం చేసిన విషయాన్ని గుర్తు చేసిన పద్మావతి చేసుకొని.. కృతజ్ఞతలు తెలిపారు. ఇదే తరహాలో భవిష్యత్తులోనూ బీఆర్ఎస్ పోలీస్ కిష్టయ్య కుటుంబానికి దన్నుగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబాలను కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకున్నారని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. కవిత వెంట టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రానంద్ తనోబా ఉన్నారు.

## నేను ఎక్కడికి పారిపోలే.. హైదరాబాద్‌లోనే డెన్‌లో ఉన్నా

- పోలీసులు ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చా
- నా సమాధానంపై పోలీసులు స్పందిస్తే విచారణకు వెళ్తా
- అరెస్ట్ చేస్తారన్న సమాచారంతోనే
- హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశా
- మరోసారి రామ్‌గోపాల్ వర్మ స్పందన

**/హైదరాబాద్, డిసెంబర్1:** ఏపీలో వివిధ చోట్ల తనపై నమోదైన కేసులపై ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ మరోసారి స్పందించారు. ఆదివారం ఆయన ఓ మీడియా చానల్‌తో మాట్లాడుతూ తనపై ఐదు కేసులు పెట్టడం వెనక కుట్ర ఉందని ఆరోపించారు. తన ట్వీట్ల వెనక రాజకీయ దురుద్దేశం లేదని, కేవలం ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకే ట్వీట్లు పెట్టానన్నారు. తాను పోలీసులకు భయపడి ఎక్కడికి పారిపోలేదని, హైదరాబా ద్‌లోని డెన్‌లోనే ఉన్నానన్న రామ్‌గోపాల్‌వర్మ, అరెస్ట్ చేస్తారన్న సమాచారంతోనే హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశానని వెల్లడించారు.పోలీసులు ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చానని, తన సమాధానంపై పోలీసులు స్పందిస్తే విచారణకు వెళ్తానని స్పష్టం చేశారు. కాగా, ఏపి సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌ను కించపరిచేలా సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారన్న అభియోగాలపై రామ్‌గోపాల్‌వర్మపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. టిడిపి నేతల ఫిర్యాదు మేరకు వివిధ స్టేషన్లలో రామ్‌గోపాల్‌వర్మపై పోలీసులు ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు.ఇందులో భాగంగానే విచారణకు హాజరు కావాలని ఒంగోలు పోలీసులు రామ్‌గోపాల్ వర్మకి రెండు సార్లు నోటీసులు పంపారు. వ్యక్తిగత కారణాల వల్ల పోలీసుల విచారణకు రెండుసార్లు రామ్‌గోపాల్‌వర్మ డుమ్మా కొట్టారు. దీంతో రామ్‌గోపాల్‌వర్మను అదుపులోకి తీసుకునేందుకు ఏపి పోలీసులు నేరుగా హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వచ్చారు. ఆ సమయంలో రామ్‌గోపాల్ వర్మ ఇంట్లో లేకపోకపోవడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు వేచి చూసి చేసేదేమి లేక పోలీసులు వెనుదిరిగారు.

# సంక్రాంతి తర్వాత రైతు భరోసా పైసలు వేస్తాం: రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

గుజరాత్ గులామని విమర్శించారు. ఆయనకు తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలపై చర్చిద్దాం రావాలని సీఎం సవాల్ విసిరారు.తెలంగాణను అప్పుల్లో ముంచారు.రాష్ట్రంపై రూ. 7లక్షల కోట్లు అప్పు చేశారని ధ్వజమెత్తారు. ప్రతినెలా రూ. 6500 కోట్లు వడ్డీకే కట్టాల్సి వస్తోందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలాదిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదని చెప్పారు.ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రతిపక్షాల మాటలను నమ్మొద్దని అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అధైర్యపడకుండా అమలు చేస్తామని అన్నారు. రైతులను రాజు చేయాలన్న లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. 2023 వానాకాలంలో రైతు బంధును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. రైతులు సన్న వడ్లు పండించాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు.తాము అధికారంలోకి రాగానే రూ. రూ. 7625 కోట్లు రైతుబంధు నిధులు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు.రైతు భరోసాను కొనసాగిస్తాం..”రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఈ విషయాలను ఎప్పుడూ బయటపెట్టలేదు. అధికారంలోకి రాగానే అన్ని అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. రైతులకు తొలి ప్రాధాన్యం ఇస్తుంది కాంగ్రెస్ ఒక్కటే. నెహ్రూ నుంచి వైఎస్సార్ దాకా రైతులే మా ఎజెండా. కేసీఆర్ బకాయి పెట్టిన రైతుబంధును మేం చెల్లించాం. అధికారంలోకి రాగానే రూ.7,625కోట్ల రైతుబంధు నిధులు చెల్లించాం. ఆగస్టు 15నాటికి 22.22లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశాం. ఆగస్టు 15నాటికి రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమచేశాం. నిన్న 3.14లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ2,747కోట్లు వేశాం. ఇప్పటివరకు 25.35 లక్షలమంది రైతుల ఖాతాల్లో.. రూ.21వేల కోట్లు జమ చేశాం. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ రైతులను మోసం చేసింది. రైతు భరోసాను కొనసాగిస్తాం. సంక్రాంతి తర్వాత రైతు భరోసా డబ్బులు వేస్తాం.అని చెప్పారు రేవంత్.

# సుపరిపాలన అంటూ డబ్బా కొట్టుకుంటున్నడు

(మొదటి పేజీ తరువాయి)

మీదకు నెట్టుతున్నావని.. ఆడరాక మద్దెల ఓడు అనే సామెతకు నీ మాటల్ని మించిన నిదర్శనం లేదంటూ ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి ఆదాయం పెంచే సత్తా లేదని.. ఇచ్చిన హామీలు అమలు చేసే చిత్తుశుద్ధి, ప్రజలకు వాస్తవం చెప్పే దమ్ము లేదని విమర్శించారు.కాంగ్రెస్ పాలన ఎట్లుందంటే.. ముందు దగా, వెనుక దగా, కుడి ఎడమల దగా దగా అన్న శ్రీశ్రీ కవితలా ఉందన్నారు. రూ.7లక్షలకోట్ల అప్పు అని ఏడాది కాలం నుంచి చెప్పిన అబద్దం మళ్లీ మళ్లీ చెబుతున్నారంటూ ఫైర్ అయ్యారు. అబద్దాలు ప్రచారం చేస్తే గోబెల్స్ ప్రచారం అంటారని.. గోబెల్స్‌ని మించిన రేబెల్స్ ప్రచారం నీది అంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం దాచిందని అసత్య ప్రచారం చేస్తున్నావని.. ప్రభుత్వం అట్ల దాచే అవకాశమే ఉండదు రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డారు.అప్పులు బహిరంగ రహస్యమేనని.. గణాంకాలన్నీ పబ్లిక్ డొమైన్‌లో ఉంటాయన్నారు. ప్రతీ ఏటా అసెంబ్లీలో ప్రవేశపెట్టే కాగ్ నివేదికల్లో ఉంటాయన్నారు. ఆ నాడు సీఎల్పీ లీడర్‌గా ఉన్న భట్టి విక్రమార్కకు రాష్ట్ర అప్పులు ఎంతో, ఆదాయం ఎంతో తెలియదా? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న మొత్తం అప్పు రూ.4,26,499 కోట్లు అని అసెంబ్లీ వేదికగా లెక్కలతో సహా నిరూపించానన్నారు. ఇప్పటికీ అదే సవాల్ చేస్తున్నానన్నారు. నా వాదనలో సత్యం ఉందని.. సత్యాన్ని ఎదుర్కొనే శక్తి నీకు లేదని.. ఆర్థిక మంత్రికి లేదన్నారు.తోచిన అబద్ధమల్లా చెప్పి ప్రజల్ని తొవ్వ తప్పిద్దామనే తొండి బుద్ధి మీది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఛానల్ వేదికగా కూర్చుందామని.. ఏ ఆర్థిక నిపుణులతో కూర్చుందామో చెప్పు.. తప్పించుకోవద్దన్నారు. నీపేరే ఎగవేతల రేవంత్ రెడ్డి అని.. రైతుబంధును ఎవరు ఎగ్గొట్టారో ప్రజలకు తెలియదా? అంటూ ప్రశ్నించారు. ప్రజల విజ్ఞత మీద నీకు చాలా తక్కువ అభిప్రాయం ఉందన్నారు. మోసం చేసుడు నీకలవాటు, మోస పోవుడు ప్రజలకు అలవాటు అనే కదా నీ నమ్మకం అంటూ తీవ్రంగా స్పందించారు.గత ఎన్నికలకు ముందు రైతుబంధు కోసం 7,200 కోట్ల నిధులు సిద్ధం చేసి రైతుల ఖాతాల్లో వేసేందుకు ఎన్నికల కమిషన్ పర్మిషన్ తీసుకున్నామని.. తెల్లవారితే ఖాతాల్లో వేస్తామని తొర్రూరు సభలో స్వయంగా నేనే ప్రకటించానన్నారు. రైతుబంధు ఖాతాల్లో పడితే నీకు ఓట్లు డబ్బాలో పడవని భయమై, దుర్మార్గంగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు ఆపింది నువ్వేనన్నారు. నోటికి కాడికి వచ్చిన బుక్కను ఎగ్గొట్టిన పాపాత్ముడివి నువ్వు అంటూ మండిపడ్డారు.ఇప్పుడైతే రూ.10వేలు, మేమొస్తే రూ.15వేలు అని రైతులను ఊరించి, నమ్మించి ఓట్లు కొల్లగొట్టిన ఘరానా మోసగాడివి నువ్వు అంటూ ఘాటుగా స్పందించారు.పార్లమెంట్ ఎన్నికల ముందు మేము నిలదీస్తే విధిలేక మేము సిద్ధం చేసిన నిధులతో రైతుల ఖాతాల్లో 5వేలే వేశామని.. 7500 ఎందుకు వేయలేదంటూ నిలదీశారు. నిజాయతీ ఉంటే సమాధానం చెప్పాలనన్నారు.మొన్న వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టినవని.. రైతుబంధును ఆపింది నువ్వు, లేని ఆశలు రేపింది నువ్వు, తీరా అధికారంలోకి వచ్చి ఎగవేసింది నువ్వు.. ఎగ్గొట్టింది మేమా నువ్వా? అంటూ ఫైర్ అయ్యారు. అబద్ధానికి అంగీ లాగు వేస్తే అచ్చం రేవంత్ రెడ్డి లెక్కనే ఉంటదని ప్రజలు అనుకుంటున్నారన్నారు. వరుసగా రెండు సంవత్సరాలు కరోనా వచ్చి రాష్ట్ర పరిస్థితి అతలాకుతలం అయిపోయినా కేసీఆర్ రైతు బంధును ఆపలేదని గుర్తు చేశారు.మా హయాంలో మొత్తం 11 విడతల్లో రూ.72,815 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేసిన రైతు బాంధవుడు కేసీఆర్ అన్నారు. ఆరు నూరైనా రైతు బంధు ఆపని కేసీఆర్ ఎక్కడా? ఏడాదిలోనే చేతులెత్తేసిన నువ్వెక్కడ ? కేసీఆర్ పేరు ఉచ్చరించే నైతికత కూడా నీకు లేదన్నారు.నీకు దమ్ముంటే, రైతుల మీద నిజమైన ప్రేమ ఉంటే.. నీది నిజమైన ప్రజాపాలనే అయితే సంపూర్ణ రుణమాఫీతో పాటు, వరంగల్ డిక్లరేషన్ తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు.అప్పుడు చెయ్యి రైతు పండుగను.. అప్పుడు నీ పరిపాలన విజయోత్సవాలు చేయి అంటూ హితవు పలికారు. ౖ పైన పటారం లోన లొటారం, నీ పాలనంత డంబాచారం.. ఆ డంబాచారంలో భాగమే రైతు పండుగ, విజయోత్సవాలన్నారు. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి రైతుబంధును ఆపిన విషయం, అధికారంలోకి వస్తే 15వేలు ఇస్తామని చెప్పిన విషయం.. నీకు గుర్తులేకపోవచ్చు రేవంత్ రెడ్డి. ఆ ఫిర్యాదు కాపీ, ఎన్నికల కమిషన్ ఆదేశాలను, మీరు మాట్లాడిన వీడియోను పంపుతున్నా చూడాలన్నారు.

# ప్రతి ఎకరానికి సాగు నీరందిస్తాం ...పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

**పెద్దపల్లి: డిసెంబర్1:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లతో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు పండించారన్నారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందన్నారు.డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల



వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100 శాతం ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని ఆదేశించారు.సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామన్నారు.సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లతో 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని, డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని, పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలన్నారు.కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.

**సన్నాలకు బోనస్ తో రైతుల్లో ఆనందం: మంత్రి శ్రీధర్ బాబు** సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందించడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.అధికంగా లాభం చేకూరుతుందని, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలన్నారు.చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలన్నారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. పోతారం ఎత్తిపోతలకు పథకం, భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలన్నారు.

**నాణ్యమైన భోజనం అందేల చూడాలి: మంత్రి పొన్నం ప్రభాకర్** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలో కలెక్టర్ల తో పాటు ఉన్నతాధికారులు సందర్శించి నాణ్యమైన భోజనం అందేలా చూడాలి. మెస్ చార్జీలను గ్రీన్ ఛానల్ ద్వారా అందిస్తున్నామన్నారు. ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని, రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారన్నారు.

## వేములవాడ రాజన్నను, కొండగట్టు అంజన్నను దర్శించుకున్న హీరో శ్రీకాంత్

**కరీంనగర్: డిసెంబర్1:** ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ ఆదివారం వేములవాడ రాజరాజేశ్వర స్వామిని, కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. తర్వాత మీడియాతో మాట్లాడుతూ తొలిసారి వేములవాడ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నానని ఆయన తెలిపారు. వైజయంతీ మూవీస్ బ్యానర్ లో తన కుమారుడు రోషన్ ఓ సినిమా చేయబోతున్నట్లు తెలిపారు.



# ప్రతిభా వంతులకు కోపా ఉపకార వేతనాల కోరకు దరఖాస్తుల ఆహ్వానం





**విస్సన్నపేట : న్యూస్-9 (ప్రతినిధి కమలాకర్)** కోపా ట్రస్ట్ విస్సన్నపేట వారి సౌజన్యంతో గతంలో మాదిరిగానే విస్సన్నపేట,నూజివీడు,వైలవరం,ఏ కొండూరు,తిరువూరు,గంపలగూడెం, చాట్రాయి,రెడ్డిగూడెం మండలాల్లోని ప్రతిభావంతులైన కాపులలో పేద విద్యార్థిని విద్యార్థులకు వెనుకబాటు తనము నుండి బయటకు తెచ్చే ఉద్దేశంతో ప్రోత్సాక ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందని,కావున ఇంటర్ నుండి పీజీ వరకు చదువుకునే విద్యార్థిని విద్యార్థులు తమ వివరాలను 25-12-2024 తేదీ లోపు నమోదు చేసుకోవాలని ఇప్పటివరకు కాపా ట్రస్టు ద్వారా 3290 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనాలు 82 లక్షల 77 వేల రూపాయలు ఇవ్వటం జరిగిందని,అదే పరంపరలో ఈ సంవత్సరం కూడా ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు దాతలు సహకారంతో ప్రోత్సాహక ఉపకార వేతనం అందించుటకు సుముఖంగా ఉన్నారని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం కాపా ట్రస్ట్ పనిచేస్తుందని,అంతేకాక గత 18 సంవత్సరాలుగా విస్సన్నపేట మండలంలోని పేద విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక ఉపకార వేతనాలు అందించడం జరిగిందనీ, ఒక్క కాపు కుటుంబాల వారికే కాకుండా ప్రతిభావంతులైన పేద కుటుంబాల విద్యార్థినీ విద్యార్థులకు 10 శాతం నుండి 15% వరకు ప్రోత్సాహక ఉపకార వేతనాలు పంపిణీ చేస్తున్నామని కోపా ట్రస్ట్ డైరెక్టర్ మరియు ట్రెజరర్ తుంగల నాగేంద్రబాబు మీడియా సమావేశంలో తెలియజేశారు,కావునా విద్యార్థినీ విద్యార్థులు త్వరిత గతిన తుంగల నాగేంద్రబాబు,కోపా డైరెక్టర్, డోర్ నెంబర్ 8-136,జల వాయు విల్లా, శ్రీనివాస్ నగర్ విస్సన్నపేట, పిన్ కోడ్ 521215, ఎన్టీఆర్ జిల్లా,ఈ చిరునామాను సంప్రదించాలని,లేదా ఫోన్ నెంబరు ద్వారా 9866606304,8367326304 కు స్వయంగా ఫోన్ చేసి గాని,లేదా పోస్టు ద్వారా గాని మీ పూర్తి వివరాలు పంపించవలసిందిగా కోరడం జరిగింది, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాపా ట్రస్ట్ యాజమాన్యం కోరటం జరిగింది.

# మిట్టగూడెం గ్రామానికి పిహెచ్డి డాక్టర్ తో గౌరవాన్ని తెచ్చిపెట్టిన పొడేటిరవీంద్ర



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** మిట్టగూడెం అనే కుగ్రామం నుండి పీహెచ్డీ హార్డ్ వేర్ సెక్యూరిటీ నుండి డాక్టరేట్ కైవసం.చదువుకు ఆటంకం అనేది పేదరికం కాదు అని నిరూపించిన పోడేటి రవీంద్ర విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామపంచాయతీ శివారు మిట్టగూడెం గ్రామానికి చెందిన పోడేటి అప్పారావు ద్రౌపది గార్ల కుమారుడు పొడేటి రవీంద్ర పీహెచ్డీ లో డాక్టరేట్ సాధించటం జరిగింది, వివరాల్లోకి వెళితే చిరు ఉద్యోగి అయిన పొడేటి అప్పారావు ద్రౌపది లకు ఇద్దరు పిల్లలుగా కాగా కూతురు పావని, కుమారుడు రవీంద్ర,పావని ఎంఏ బీఈడీ చేయగా రవీంద్ర మొదటి నుండి చురుకుగా ఉంటూ చదువులో ప్రథమ స్థానంలో 10 వ తరగతి లో 496 మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఇంటర్ లో 800 మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరిగింది అనంతరం ఎంసెట్ లో మంచి ర్యాంకు సాధించి బీటెక్,ఎంటెక్ సునాయాసంగా పూర్తి చేసి మెరిట్ ఆధారంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగం నిర్వహిస్తూ ఉండగా నిట్ ప్రవేశ ప్రకటన రావడంతో నిట్ లో ప్రతిభకు గాను పీహెచ్డీ ప్రవేశ పరీక్షలో విజయం సాధించి ఐదు సంవత్సరాల కాల వ్యవధిలో కృత నిశ్చయంతో చదువే ధ్యేయంగా పీహెచ్డీ హార్డ్ వేర్ సెక్యూరిటీ లో మార్గదర్శకులు విశ్వవిద్యాలయ విభాగాధిపతి పత్రి.శ్రీహరిరావు వారి సహాయ సహకారాలతో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ కళాశాల నుండి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (%భ్రస%) డాక్టరేట్ పట్టాను పొడేటి రవీంద్ర అందుకోవటం జరిగింది.ఇంతటి ఘనత సాధించటానికి ముఖ్య కారకులైన కుటుంబ సభ్యుల ప్రోత్సాహం తల్లిదండ్రుల ప్రోత్సాహం వారి నిరంతర పర్యవేక్షణ తో పాటు తన భార్య కీర్తన యొక్క తోడ్పాటు ఈ విజయాన్ని సాధించడానికి ఎంతగానో ఉపయోగ పడ్డాయని రవీంద్ర తెలియజేశారు,డాక్టరేట్ సాధించిన సందర్భాన్ని మాట్లాడుతూ తల్లిదండ్రులైన పొడేటి అప్పారావు తల్లి ద్రౌపది ఆనంద భాష్పాల తో సంతోషాన్ని వ్యక్తపరిచారు,కుటుంబ సభ్యులైన బాబాయి,పిన్ని పోడేటి.వెంకటేశ్వరావు (చిట్టిబాబు),సీత అలాగే అక్కా,బావ మద్దాల. సుబ్రహ్మణ్యం,పావని దంపతులు,మేడా.లక్ష్మణ కుమార్,శిరీష దంపతులు,గంటా.పృథ్వి,అనీషా దంపతులు రవీంద్ర కు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ విషయం తెలిసిన చుట్టుపక్కల మండలాల నుండి గ్రామాల నుండి అనేకమంది రవీంద్ర కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

# గత మూడు దశాబ్దాలుగా విద్య ఆవశ్యకతకు పెద్ద పీట వేస్తున్న మహనీయుడు గోటేటి.సుబ్రహ్మణ్యేశ్వరరావు





**విస్సన్నపేట:న్యూస్ -9(ప్రతినిధి కమలాకర్)**ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజక వర్గంలోని విస్సన్నపేట మండలం నర్సాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నడవటానికి ఇబ్బందికరంగా ఉన్నదనీ తెలుసుకొని విద్యార్థుల సౌకర్యార్థం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రావెల్ తో రహదారి సౌకర్యవంతంగా ఏర్పాటు చేసారు,అందుకు పాఠశాల చిన్నారులు,అధ్యాపక బృందం మరియు విద్యార్థుల తల్లి దండ్రులు,గ్రామస్తులు ముక్త కంఠంతో గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలియచేసారు. నర్సాపురం గ్రామంలో తన సొంత నిధులతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ గురుకుల పాఠశాలలో సభా సమావేశాలకు వేదికను తన సొంత ఖర్చులతో మూడు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసారు,ఇలా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉండటంతో జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చుకున్నారని స్థానికులు చెబుతున్నారు.

# కోపల్లి భాస్కరరావు పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న విస్సన్నపేట ప్రముఖులు



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** జిల్లా కాపరేటివ్ ఆడిట్ ఆఫీసర్ గా మంచిలీపట్నం నందు కోపల్లి.భాస్కరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేయటం జరిగింది, కోపల్లి భాస్కరరావు చదువులో అంబేత్కర్ ఆశయ సాధనలో ఉన్నత ఉద్యోగం సాధించటంలో యం.ఏ,యం.ఈ.డి,యం.టెక్,హెచ్.డి.సి.ఎం,వంటి చదువులతో డిప్యూటీ రిజిస్టర్ గా అనేక ఉన్నంత చదువులను చదివి ఎంత ఎదిగినా ఒదిగి ఉండే మృదు స్వభావిగా జిల్లా పరిషత్ సెంటర్ పెడన రోడ్డు మచిలీపట్నం నందు అట్ట హాసంగా విస్సన్నపేట నుండి పెద్ద సంఖ్యలో బయలుదేరి (జీ-కన్వెన్షన్) హాల్ కి వెళ్లిన మేరుగు.రమేష్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రెసిడెంట్ ఎన్టీఆర్ జిల్లా,సి.ఎస్.ఐ టౌన్ చర్చి సభ్యులైన ఉపాధ్యాయులు కొండరాజ్ కుమార్,బూరుగు రామారావు,వీర్ల కిషోర్ మాస్టార్లు పాల్గొని పుష్ప గుచ్ఛాలతో శాలువా కప్పి సన్మానించి శుభాభినందనలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు,ఉద్యోగులు,ప్రజాప్రతినిధులు,ఆత్మీయులు తదితరులు పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు కోపల్లి భాస్కరరావు గురించి మాట్లాడుతూ ప్రశంసలతో కొనియాడారు పని చేసిన ప్రతి చోటా అంకితభావంతో పని చేశారని,కిందిస్థాయి ఉద్యోగుల తో ఎంతో మర్యాదగా అంటూ అందరి మన్ననలు పొందారని అన్నారు.ం

# 2కే రన్ ను వరంగల్ కాశిబుగ్గ సెంటర్లో



**వరంగల్ జిల్లా...** ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జిల్లా క్రీడల అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2కే రన్ ను వరంగల్ కాశిబుగ్గ సెంటర్లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి...

# స్టేట్ స్ట్రీట్ కంపెనీ ఉద్యోగుల స్కూల్ రూరల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం





**వరంగల్ :** యూత్ ఫర్ సేవా ఆధ్వర్యంలో మట్టేవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్టేట్ స్ట్రీట్ కంపెనీ ఉద్యోగుల స్కూల్ రూరల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం.స్కూల్ గోడలకు పెయింటింగ్ వేసిన ఉద్యోగులు పిల్లలకు డెవలప్మెంట్ క్లాసులు నిర్వహించిన వాలంటీర్స్

## మెనూ ప్రకారం

# విద్యార్థులకు భోజనం అందించాలి

### -హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య





**హనుమకొండ :** విద్యార్థులకు మెనూ ప్రకారం దైనందిన భోజనం అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి గృహం లోని వివిధ వసతులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు భోజన శాల, తాగునీటి సౌకర్యం, శానిటరీ,, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు విద్యార్థులకు అందిస్తున్న దైనందిక భోజన సౌకర్యాలను విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు సక్రమంగా అందే విధంగా చూడాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థులతో కమిటీ ఏర్పాటు చేసి మెనూ ప్రకారంగా భోజన సౌకర్యం కల్పిస్తున్న దైనందిక రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. తాగునీటి సౌకర్యం సక్రమంగా నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన ఫిల్టర్ పాయింటును ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు.

అనంతరం విద్యార్థినులతో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థినులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ జిల్లా అధికారిణి శ్రీలత, గిరిజన సంక్షేమ అధికారి ప్రేమలత, వసతి గృహాల సంక్షేమ అధికారి కృష్ణ, హాస్టల్ వార్డెన్ జయలక్ష్మి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అప్పులతో రాష్ట్రాన్ని విచ్చిన్నం చేసింది

### - చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్



**మొగుళ్లపల్లి :డిసెంబర్ 01:**పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ అప్పులతో రాష్ట్రాన్ని అన్ని ప్రభుత్వ శాఖలను విచ్చిన్నం చేసిందని చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజాపాలన ఏడాది పూర్తయిన సందర్భంగా ఆదివారం ఆయన పీపుల్స్ న్యూస్ తో మాట్లాడారు. గడిచిన పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ. 7 లక్షల కోట్ల అప్పులకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెల రూ. 59,509 కోట్ల వడ్డీని చెల్లిస్తోందని, అయినప్పటికీ ఎక్కడ కూడా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆపలేదన్నారు, కాంగ్రెస్ ది ప్రజా పాలన... సంక్షేమ అభివృద్ధి ఫలాలను సమానంగా ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. వారు పదేళ్లలో చెయ్యని అభివృద్ధిని తాము సంవత్సర కాలంలో చేసి చూపించామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రూ. 500 గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితి రూ. 10 లక్షలకు పెంపు, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడంతోపాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ కమిటీలను నియమించినట్లు వివరించారు.రైతులకు రుణమాఫీ,వ్యవసాయ కమిషన్ ఏర్పాటు, పంటల బీమా, సన్నధాన్యానికి రూ 500 బోనస్ కొనుగోలు కేంద్రాలకు ప్రత్యేక అధికారుల నియామకం వంటి ఎన్నో పనులను రాష్ట్ర ప్రభుత్వం చేసిందన్నారు. ఏడాది కాలంలోనే 50వేల ఉద్యోగాలను భర్తీ మెగా డీఎస్సీ , నోటిఫికేషన్, టీఎస్ పి ఎస్సీ ప్రక్షాళన చేశామన్నారు.

# నేడు రాష్ట్రవ్యాప్తంగా సీఎం చేతుల మీదుగా 213... 108 కొత్త అంబులెన్సులు రిలీజ్ అవుతున్నాయి....

### - మొగుళ్లపల్లి మండల కేంద్రానికి అంబులెన్స్ వచ్చేనా..
### -సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్



**మొగుళ్లపల్లి :డిసెంబర్ 01,:**ఈ నెల రెండు తారీఖున రాష్ట్రవ్యాప్తంగా 108 అంబులెన్సులు 213 కొత్తగా రిలీజ్ కాబోతున్నాయి సీఎం చేతుల మీదుగా ప్రారంభించబోతున్నారు భూపాలపల్లి జయశంకర్ జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి 108 అంబులెన్స్ వచ్చేనా అని అనుమానంగా ఉంది వెనుకబడిన మండలానికి కేంద్రానికి తప్పకుండా నిరుపేదలకు సౌకర్యంగా 108 అంబులెన్సు కేటాయించాలని జిల్లా కలెక్టర్ డిమాండ్ చేస్తా ఉన్నాం నిరుపేదలు ప్రభుత్వ దావకానకు పోవాలంటే చాలా ఇబ్బంది పడతా ఉన్నారు,మొగుళ్ళపల్లి నుండి చిట్యాల కు రావాలన్న అక్కడనుండి భూపాలపల్లికి వంద పడకల ఆసుపత్రికి పోవాలన్న నిరుపేద ప్రజలు ప్రైవేట్ వెహికల్స్ మీద ఆధారపడి పరిస్థితి ఉన్నది. డబ్బులు లేక వైద్యం సరిగా అందగా నిరుపేదల అల్లాడిపోతున్నారు తక్షణమే నేడు మన భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలానికి 108 అంబులెన్స్ వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నరసింహుల పేట డిసెంబర్ 01:** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ఆదివారంపూర్వ విద్యార్థ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకొని పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనకు స్థానిక ఉన్నత పాఠశాల వేదికగా మారింది. చిన్నతనంలో ఆడి పాడిన క్షణాలను గుర్తుకు తెచ్చుకుని రోజంతా ఆనందంగా గడిపారు. ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పదవ తరగతి 2002-2003 పూర్వపు విద్యార్థులు అందరూ ఒకచోట కలుసుకొని ఆనందంగా గడిపారు. విద్యను నేర్పించిన గురువులను నర్సింహులపేట ఉపాధ్యాయులు రాంమోహన్ రావు సునీళ్ళు శ్రీనివాస్ మల్లారెడ్డి సార్ సోమిరెడ్డి యల్లా రెడ్డి .రవిశంకర్ రామచంద్రమూర్తి విష్ణువర్ధన్ రావు .శ్రీనివాస్ బుచ్చిరెడ్డి అన్వర్. ఇరగానిబిక్షం ఇద్దయ్య అటెండర్సాల్వతోఘనంగా సన్మానించారు. అనంతరం అందరూ కలిసి అలనాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. 21ఏళ్ల తర్వాత కలిసిన వారందరూ వయసు హోదాను మరచి రారా పోరా అంటూ పగలంతా ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా గడిపారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణను అందరూ కలిసి నిర్ణయించుకున్నారు

# జీవితాలను మార్చే ఆయుధం విద్యే..!!

**నెల్లికుదురు, డిసెంబర్ 01:** జీవితాలను మార్చే ఆయుధం విద్యేకే ఉంటుందని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్, ఆదివారం నెల్లికుదురు మండలంలోని కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయమును లిజాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ పర్యటించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థుల జీవితాలను మార్చే ఒకే ఒక ఆయుధం విద్య అలాంటి విద్యను అధించడంలో టీచర్స్ అందరు కూడా భాగస్వాములు రావాలని విద్యార్థులందరూ కూడా విద్యతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను ఆచరిస్తూ అభ్యసించాలని విద్యార్థులకు విశా నిర్దేశం చేశారు.పాఠశాల విద్యార్థుల కు అందుతున్న వసతులపై ఆరాతీశారు.నాణ్యమైన ఆహారం అందించాలని విద్యార్థుల ను కన్న బిడ్డలవే చూసుకోవాలని,సూచించారు.విద్యార్థులకు అందుతున్న అహారం పై ఆరాతీశారు.



# పోటీ పరీక్షలు భవిష్యత్తులో విద్యార్థులకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి

### -ఎంఈవో లింగాల కుమారస్వామి

**మొగుళ్లపల్లి :డిసెంబర్ 01,:** రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై విద్యార్థినీ, విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎంఈవో నల్లాల కుమారస్వామి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పోటీ పరీక్షల్లో విద్యార్థినీ, విద్యార్థులు చురుగ్గా పాల్గొని ప్రతిభ కనబరచాలన్నారు. ఈ పోటీ పరీక్షలు భవిష్యత్తులో మార్గదర్శకాలుగా నిలుస్తాయన్నారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీలలో మండల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన పట్టెం ధరణిధర్, ద్వితీయ స్థానం పొందిన బూర అశ్రుత, తృతీయ స్థానం పొందిన బొడ్డు సాయి కిరణ్ లకు బహుబతులను అందించి, వారిని అభినందించి, ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి వెంకన్న, డి చంద్రయ్య, శ్రావణి, ఎం ఆర్ సీ సిబ్బంది చంద్రమౌళి, వేణు, సదయ్య, శివకుమార్, అనిల్ కుమార్, వసంత, రాజయ్య, శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫెయింజల్ తుపాను ప్రభావం.. ఏపీలో భారీ వర్షాలు



**అమరావతి :** ఫెయింజల్ తుపాన్ ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విశాఖ తిరుపతి, అన్నమయ్య, నెల్లూరు తదితర జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. తిరుమలలో గోగర్భం జలాశయం రెండు గేట్లు ఎత్తి నీరు దిగువకు విడుదల చేస్తున్నారు.కుమారధార, పసుపుధార పావినాశనం, ఆకాశగంగ, జలాశయాల్లో పూర్తిస్థాయికి నీటి మట్టం చేరింది. తిరుమలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రెండో ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగిపడ్డాయని తెలిపారు. సిబ్బంది ఎప్పటికప్పుడు జేసీబీలతో బండరాళ్లను తొలగిస్తున్నారు.ప్రకాశం జిల్లా కొత్తపట్నం సముద్రతీరం అల్లకల్లోలంగా మారింది. సముద్రం 20 మీటర్ల మేర ముందుకు రావడంతో తీర ప్రాంతవాసులు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. భారీవర్షాల కారణంగా విశాఖ-తిరుపతి, విశాఖ-చెన్నై విమాన సర్వీసులను రద్దు చేశారు.

# కమాండింగ్ ఆఫీసర్‌గా మేజర్ జనరల్ అజయ్ మిశ్రా



**హైదరాబాద్:**తెలంగాణ ఆంధ్రప్రదేశ్ సబ్ ఏరియా జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రా బాధ్యతలు స్వీకరించారు. ఇవాళ సికింద్రాబాద్‌లో ఆయన బాధ్యతలు చేపట్టారు. మిశ్రా 1992లో ఆర్టిలరీ రెజిమెంట్‌లో చేశారు. ఖడక్‌వాస్లాలో నేషనల్ డిఫెన్స్ అకాడమీలో, డెహ్రాడూన్‌లో ఇండియన్ మిలిటరీ అకాడమీలో ఆయన పనిచేశారు. అజయ్ మిశ్రా వెల్లింగ్‌ట న్‌లోని డిఫెన్స్ సర్వీస్ స్టాఫ్ కాలేజీ నుంచి గ్రాడ్యుయేషన్, ఆర్మీ వార్ కాలేజీ నుంచి హయ్యర్ కమాండ్ కోర్స్ పూర్తిచేశారు. న్యూఢిల్లీలోని నేషనల్ కాలేజీలో ప్రతిష్ఠాత్మకమైన కోర్స్ కూడా చేశారు. ఉత్తర సహరిద్దులపై ఆయనకు మంచి పట్టు ఉంది. ఏళు పనిచేసిన అనుభవం ఉంది. ఆయన వాస్తవాధీన రేఖ వెంబడి తన రెజిమెంట్‌ను, బ్రిగేడ్‌ను కమాండ్ చేశారు.త్రివిధ దళాల్లో ఆయనకు పనిచేసిన అనుభవం ఉన్నది. ఆయన అందించిన సేవలకు గుర్తుగా రెండు పర్యాయాలు చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ కమెండేషన్ కార్డు అందుకున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం అజయ్ మిశ్రా మాట్లాడుతూ.. తనకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తానని, %బాూబాూ% పురోగతికి కృషి చేస్తానని చెప్పారు.

# అనంతపురంలో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు ప్రభుత్వ వైద్యులు మృతి




**అమరావతి :** ఏపీలో అనంతపురం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు ప్రభుత్వ వైద్యులు దుర్మరణం చెందారు. బళ్లారికి చెందిన ఓపిడీ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ముగ్గురు వైద్యులు హంకాంగ్ పర్యటనకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదంలో కన్నుమూశారు. బళ్లారికి విమానాశ్రయానికి చేరుకుని నలుగురు కారులో బయలు దేరారు.ఆదివారం ఉదయం అనంతపురం విడపనకల్లు వద్ద అతివేగంగా వచ్చి చెట్టును ఢీకొనడంతో ముగ్గురు వైద్యులు గోవిందరాజులు, యోగేశ్ , ప్రైవేట్ ఆసుపత్రి మేనేజర్ వెంకట్‌నాయుడు అక్కడికక్కడే మృతి చెందగా అమరగౌడ్ అనే తీవ్రగాయాలయ్యాయి. అతడిని బళ్లారి ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందజేస్తున్నారు. .. చెట్టున ఢీకొన్న కారు నుజ్జునుజ్జయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి రూ. 50 లక్షల విరాళం



**తిరుమల :** కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వర స్వామి చెంత ఉన్న స్విమ్స్ ఆసుపత్రికి ముంబైకి చెందిన జీన్ అండ్ బోమని ఎ దుబాష్ ఛారిటీ ట్రస్ట్ రూ. 50 లక్షలు విరాళంగా అందజేసింది. ఈ మేరకు తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనంలో ఈవో జె శ్యామలరావు చాంబర్‌లో ఆ ట్రస్ట్ ప్రతినిధి చంద్రశేఖర్ చెక్కును ఈవోకు అందజేశారు. గతంలో కూడా ఈ ట్రస్ట్ వివిధ సందర్భాలలో స్విమ్స్‌కు ఏడు కోట్లు విరాళంగా అందించారు.తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 4 కంపార్టుమెంట్లులో స్వామివారి దర్శనానికి వేచియుండగా టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు తెలిపారు.నిన్న స్వామివారిని 73,619 మంది భక్తులు దర్శించుకోగా , 25,112 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.35 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

# స్మార్ట్ వర్కర్‌గా మారిపోండి ఇలా.. !

**హైదరాబాద్:**ఇప్పుడంతా స్మార్ట్ యుగం. హార్డ్‌వర్కర్ అన్న పేరుకన్నా స్మార్ట్ వర్కర్ అన్న పదానికే ఇప్పుడు క్రేజ్ ఉంది. తక్కువ శ్రమతో ఎక్కువ ఉత్పత్తిని ఇవ్వడం అన్నది ఇటు పనిచేసేవారికీ హాయిగొలిపే అంశమే. మీరూ స్మార్ట్ వర్కర్‌గా మారిపోవాలనుకుంటే ఇదిగోండి కొన్ని టిప్స్. పనుల జాబితా: రోజును ప్రారంభించబోయే ముందే ఆ రోజు ఏం చేయాలి అన్నదాని మీద అవగాహన ఉండాలి. స్టాండప్ కాల్స్, రివ్యూ, క్లయింట్ మీటింగ్, ఇంటర్నల్ డిస్కషన్స్ ఇలాంటివన్నీ ఎప్పుడెప్పుడు ఉంటాయి అన్నది ఒకసారి అవలోకించుకుంటే, ఆ సమయానికి



మిమ్మల్ని మీరు చక్కగా ప్రెజెంట్ చేసుకోగలుగుతారు. ఏ గ్యాప్ దగ్గర విశ్రాంతి తీసుకోవచ్చు. ఏ సమయంలో ఎ ని చే స ం కో వ చ ం ఛ అన్నదీతెలుస్తుంది.ప్రాధాన్యతా క్రమంలో..: పనిచేసేప్పుడు కూడా ఏ పని ఎక్కువ ప్రయారిటీ అన్నది చూసుకోవాలి. అంటే 20 శాతం టాస్కులు 80 శాతం పనిని పూర్తిచేస్తాయి. ముందుగా ప్రాధాన్యం ఉన్న అలాంటి వాటిని గుర్తించి, పూర్తి చేసుకుంటే మిగతావి చేయడం సులభం అవుతుంది.నో చెప్పండి: చెప్పిన ప్రతి పనికీ తలూపడం కాకుండా, ముందుగా మీ దగ్గర ఉన్న పనులకు పట్టే సమయాన్నీ వాటి ప్రాధాన్యాన్ని అంచనా వేసుకోండి. అవీ ఇవీ చేయడం కష్టం అనిపిస్తే తప్పకుండా నో చెప్పండి. లేకపోతే లేనిపోని గందరగోళానికి గురై సకాలంలో ఏ పనీపూర్తిచేయలేరు.ఇంటర్‌వెల్ ఉండాలి: సుదీర్ఘ సమయం పనిచేస్తూ ఉండటం అంటే హార్డ్ వర్క్ చేయడమే. కానీ, క్రమం తప్పకుండా బ్రేక్‌లు తీసుకుంటూ పనులు పూర్తి చేస్తే అది ఒత్తిడిగా అనిపించదు. అధ్యయనాలు చెబుతున్న విషయం ఏమిటంటే ఇలాంటప్పుడు పనులు త్వరగా పూర్తవుతాయట కూడా.సత్వర స్పందన: ఏదైనా ఇష్యూ మీ దగ్గరకి వచ్చినప్పుడు, ఒక మెయిల్‌కు రెస్పాండ్ అవ్వాల్సి వచ్చినప్పుడు వెనువెంటనే దానికి రిట్కప్లై ఇవ్వండి.

# చలికాలంలో మీ ఇమ్యూనిటీ పవర్‌ను ఇలా పెంచుకోండి.. ఇంట్లోనే చ్యవన్ ప్రాశ్‌ను ఇలా తయారు చేయండి..!

**హైదరాబాద్:**చిన్నతనంలో చాలా మంది చ్యవన్‌ప్రాశ్ లేహ్యాన్ని తినే ఉంటారు. ఈ రోజుల్లో చాలా మంది దీన్ని తినడం లేదు కానీ ఇమ్యూనిటీని పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. మార్కెట్‌లో మనకు పలు రకాల కంపెనీలకు చెందిన చ్యవన్ ప్రాశ్‌లు అందుబాటులో ఉన్నాయి. అయితే మార్కెట్‌లో ఉన్న చ్యవన్ ప్రాశ్‌లు వద్దనుకుంటే మీరు ఇంట్లోనే సులభంగా దీన్ని తయారు చేసుకోవచ్చు. ఇందులో అనేక రకాల ఆయుర్వేద మూలికలు కలుస్తాయి. దీన్ని రోజూ తింటే శరీర రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు అనేక లాభాలు కలుగుతాయి. ఇక చ్యవన్ ప్రాశ్ లేహ్యాన్ని ఎలా తయారు చేయాలి, దీని తయారీకి కావల్సిన పదార్థాలు ఏమిటి.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం ఇదే..అనేక రకల ఆయుర్వేద మూలికలను వేసి తయారు చేసే చ్యవన్ ప్రాశ్ అనేక బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. చ్యవన్ అంటే ఒక ముని పేరు. ప్రాశ్ అంటే ప్రత్యేకమైన ఆహారం అని అర్థం. చ్యవన్ అనే ముని దీన్ని తయారు చేసినందున దీనికి చ్యవన్ ప్రాశ్ అనే పేరు వచ్చింది. చ్యవన్ ప్రాశ్‌ను చలికాలంలో కచ్చితంగా తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు చ్యవన్ ప్రాశ్‌ను ఎవరైనా సరే తినవచ్చు. చ్యవన్ ప్రాశ్ ప్రధాన ఉద్దేశం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేయడమే. దీంతో శరీర సహజసిద్ధమైన శక్తి ఉత్తేజితం అవుతుంది. శరీరం ఎర్ర రక్త, తెల్ల రక్త కణాలను మరింత సమర్థవంతంగా ఉత్పత్తి చేసుకుంటుంది. అలాగే చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే శ్లేష్మం పోతుంది. దీంతో శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. కనుక చలికాలంలో



చ్యవన్ ప్రాశ్‌ను తప్పనిసరిగా తినాల్సి ఉంటుంది.కావల్సిన పదార్థాలు..చ్యవన్ ప్రాశ్ లేహ్యం తయారీకి గాను కంపెనీలు పొటాషియం సార్బేట్‌ను ఉపయోగిస్తాయి. ఇది ఒక ప్రిజర్వేటివ్. కానీ మనం ఇంట్లో తయారు చేసే చ్యవన్‌ప్రాశ్‌కు ఇది అవసరం లేదు. మనకు కావల్సినప్పుడు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసుకుని వాడవచ్చు. చ్యవన్ ప్రాశ్ తయారీకి గాను తురమిన బెల్లం వాడాల్సి ఉంటుంది. అలాగే తేనె, ఇతర ఆయుర్వేద మూలికలు కూడా ఇందుకు అవసరం అవుతాయి. చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసేందుకు ఉసిరికాయలు 750 గ్రాములు, చక్కెర 750 గ్రాములు, తేనె 85 గ్రాములు, వెన్న పావు కిలో, నువ్వుల నూనె 75 ఎంఎల్, యాలకులు 25 గ్రాములు, త్రిఫల చూర్ణం 12 గ్రాములు, గుడుచి సత్వ 12 గ్రాములు, వంశలోచన్ 12 గ్రాములు, చందనం 10 గ్రాములు, పిప్పళ్లు 10 గ్రాములు, అల్లం (పొడి) 10 గ్రాములు, దశమూలం 5 గ్రాములు, బిర్యానీ ఆకులు 5 గ్రాములు, జాజికాయ 5 గ్రాములు, లవంగాలు 5 గ్రాములు, చైనీస్ దాల్చిన చెక్క 5 గ్రాములు, మిరియాలు 5 గ్రాములు, ప్రవాల భస్మం 2.5 గ్రాములు, మృగశృగ భస్మం 2.5 గ్రాములు, నాగకేసరం 2.5 గ్రాములు కావల్సి ఉంటుంది.

ఎలా తయారు చేయాలి..?అన్ని పదార్థాలకు చెందిన పొడులను కలిపి ఒక గాజు పాత్రలో వేసి పక్కన పెట్టాలి. ఉసిరికాయలను బాగా కడిగి పొడిగా అయ్యే వరకు ఉంచాలి. ఉసిరికాయల్లోంచి గింజలను తీసేయాలి. ఉసిరికాయలను కుక్కర్‌లో వేసి 2 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. తరువాత వాటిని పేస్ట్‌లా చేసి పక్కన పెట్టాలి. అనంతరం నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో వెన్న, నూనె, చక్కెర వేయాలి. అందులో ముందు సిద్ధం చేసుకున్న ఉసిరికాయ పేస్ట్‌ను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్‌ను చిన్న మంటపై పెట్టి ఉడికించాలి. దీంతో అందులో ఉన్న తేమ అంతా బయటకు పోతుంది. తరువాత ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న పొడులను వేసి బాగా కలపాలి. తరువాత స్టవ్ ఆఫ్ చేసి మిశ్రమం బాగా చల్లగా అయ్యే వరకు ఉంచాలి. అనంతరం ఆర్గానిక్ తేనె వేసి బాగా కలపాలి. తరువాత ఈ మిశ్రమాన్ని పొడిగా ఉండే గ్లాస్ బాటిల్‌లోకి తీసుకోవాలి. దీంతో చ్యవన్ ప్రాశ్ రెడీ అయినట్లే. దీన్ని మీరు కావల్సినప్పుడు తినవచ్చు. పెద్దలు దీన్ని రోజుకు ఒక టీస్పూన్ తినవచ్చు. పిల్లలకు అర టీస్పూన్ నుంచి పావు టీస్పూన్ సరిపోతుంది. ఎక్కువగా తింటే వేడి చేస్తుంది. ఇక చ్యవన్ ప్రాశ్‌ను తినడం వల్ల శరీరంలో వేడి పుడుతుంది కనుక దీన్ని కేవలం చలికాలంలోనే తినాలి. ఎండాకాలంలో తినకూడదు. ఇలా ఇంట్లోనే మీరు చ్యవన్ ప్రాశ్‌ను తయారు చేసి వాడవచ్చు.

# తిరుగులేని మెంటల్ ప్రోగ్రామింగ్.. స్వీయ సంభాషణ



**హైదరాబాద్:**మీ గురువుచాలా ఏళ్ల కిందట చిరంజీవి హీరోగా 'అన్నయ్య' అనే సినిమా వచ్చింది. చూసే ఉంటారుగా.. అందులో చిరం జీవి నుంచి మరో చిరంజీవి బయటికి వచ్చి మాట్లాడుతూ ఉం టాడు. హీరోయిన్‌కి లైన్ వేయమని ఎంకరేజ్ చేస్తూ ఉంటాడు. అదంతా సినిమా. మీరు ఎప్పుడైనా ఆలోచించారా?.. మనతో మనం అలా మాట్లాడుకుంటామా అని! సమాధానం మీకు 'ఎస్' అని వస్తుంది. మనల్ని మనం తరచి చూసుకుంటే నిత్యం మన తో మనం సంభాషించుకోవడం కామనే అనిపిస్తుంది! దీన్ని సైకాలజీలో స్వీయ సంభాషణ (సెల్ఫ్ టాక్) అంటారు. ఈ సెల్ఫ్ టాక్ సంగతి మరింత వివరంగా తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..రాస్తూ, చదువుతూ, తింటూ, బండి నడుపుతూ, మెయిల్స్ చెక్ చేస్తూ.. మనతో మనం మాట్లాడుతూ ఉంటాం. మనతో మనం వాదలాడుతూ ఉంటాం. మనల్ని మనం పొగుడుతూ ఉంటాం. విమర్శిస్తూ ఉంటాం. చిన్నబుచ్చుతూ ఉంటాం. ఈ స్వీయ సంభాషణకు అంతే ఉండదు. అయితే, అందులో అర్థవంతమైన చర్చల కన్నా, తలాతోకా లేని చెత్త కబుర్లు ఎక్కువ! రోజుకు సుమారు 30 వేల ఆలోచనలు మన మైండ్‌లో వస్తూ ఉంటే, అందులో 75 శాతం స్వీయ సంభాషణలే. అంటే రోజుకు సుమారుగా 22,500 సార్లు మనతో మనం మాట్లాడుకుంటాం అన్నమాట. ఈ సంభాషణలకు ముడిసరకు మన నమ్మకాలు, ఆలోచనలే! మనలో పాజిటివ్ ధోరణి ఉంటే, ఆ సంభాషణ పాజిటివ్ పట్టాల మీద కొనసాగుతుంది. నెగటివ్ ధోరణి ఉంటే మురికి కాలువలోనే మునక ˘లేస్తుంది .ఉద్ధరేదాత్మనాత్మానామ్..ఇది భగవద్గీతలోని వాక్యం. దీని అర్థం మిమ్మల్ని మీరే ఉద్ధరించుకోవాలని, మనల్ని మనమే సంస్కరించుకోవాలని. మన జీవితాల్ని మలిచే అద్భుత స్ఫూర్తి వాక్యాలు ఏ పుస్తకాల్లోనూ, వ్యక్తిత్వ వికాస వీడియోల్లోనూ దొరకవు. తరచి చూస్తే, మన జీవిత అనుభవాల నుంచే ప్రాణం పోసుకుంటాయి. స్వీయ సంభాషణ అనే అంతర్ శక్తిని ఇప్పటిదాకా మనం చాలా నిర్లక్ష్యం చేశాం. చాలా, చాలా దుర్వినియోగం చేశాం. ఇకనైనా, మన బలహీనతను గెలవడానికి, లక్ష్యాలను సాధించడానికి, ఆత్మ బలాన్ని సమీకరించుకోవడానికి ఆ శక్తిని ఉపయోగించుకుందాం.స్వీయ సంభాషణ ఇలా..పాత భయాలను, పాతుకుపోయిన నమ్మకాలను వదిలించుకుని, సరికొత్త ఉత్సాహంతో కొత్తదారిలో ప్రయాణించడానికి సెల్ఫ్ టాక్ తిరుగులేని మెంటల్ ప్రోగ్రామింగ్. మనలో నిత్యం జరిగే స్వీయ సంభాషణ తీరును బట్టి మన మానసిక స్థితిని బేరీజు వేసుకోవచ్చు. సానుకూల, ప్రతికూల ధోరణుల్ని లెక్కగట్టకోవచ్చు. మనం ఏ దశలో ఉన్నామో, మార్పునకు ఎంత దూం ˘ంలో ఉన్నామో అంచనాకు రావచ్చు. సాధారణంగా స్వీయ సంభాషణ ఐదు దశల్లో సాగుతుంది. ఐదో దశకు చేరుకోగలిగితే అనుకున్న ఫలితాలను రాబట్టే సమర్థత మనకు దక్కుతుంది.లక్ష్యం దిశగా..సానుకూల స్వీయ సంభాషణతో ఫలితాల పట్ల ఉండే ఆందోళన తగ్గించుకోవచ్చని గ్రీస్‌లోని ఓ యూనివర్సిటీ పరిశీలనలో తేలింది. మన భవిష్యత్తు ప్రణాళికలను, గెలుపు వ్యూహాలను నిత్యం మననం చేసుకోవడం ద్వారా ఆలోచనలను లక్ష్యం దిశగా నడిపించవచ్చని మానసిక నిపుణులు చెబుతున్నారు. చివరిగా, ప్రతికూల స్వీయ సంభాషణలు తగ్గించడం, సానుకూల స్వీయ సంభాషణలు పెంచడం ద్వారా విజయ తీరాలను అందుకోవచ్చు. జీవితాన్ని తృప్తిగా సంతోషంగా ముందుకు తీసుకు వెళ్లవచ్చు. మరి ఇంకెందుకు ఆలస్యం.. ఈరోజు నుంచి సానుకూల స్వీయ సంభాషణను ప్రారంభించండి.. అందుకు అవసరమైతే సైకాలజిస్టుల సాయం తీసుకోండి.ఒకటో దశ నేను అసమర్థుణ్ని, నేను దురదృష్టవంతుణ్ని, నావల్ల ఏమీ కాదు.. లాంటి సంభాషణలు అత్యంత ప్రమాదకరమైనవి. అవి మనల్ని తీవ్ర నిర్ణయాల దిశగా తీసుకెళ్లే ప్రమాదం ఉంది. ఈ తరహా సంభాషణ మార్చడానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి.రెండో దశజీవితం గందరగోళంగా ఉంది, నేను మరింత పద్ధతిగా వ్యవహరించాలి. కుటుంబాన్ని పట్టించుకోవడం లేదు, భార్యా పిల్లలకు సమయం కేటాయించాలి.. అంటూ ఈ దశలో మనలోని లోపాలు అంగీకరిస్తూనే మార్పు వైపు మొగ్గు చూపుతాం.మూడో దశ..స్వరంలో ప్రతికూల పదాల తీవ్రత కాస్త తక్కువగానే ఉంటుంది. ఆలోచన నుంచి ఆచరణ వైపుగా అడుగులు పడతాయి. ఇంకెప్పుడూ పనులు వాయిదా వేయను, అనవసరంగా కోప్పడను.. అంటూ స్వీయ సంభాషణలో బలంగా, స్థిరంగా వాణిని వినిపిస్తారు.నాలుగో దశ..నా జీవితం నా నియంత్రణలో ఉంది.. లాంటి విశ్వాస ప్రకటనలు వెల్లువెత్తుతాయి.

# విటమిన్ బి12 లోపం వచ్చేందుకు ముఖ్య కారణాలు ఇవే.. ఈ లోపం ఉంటే ఏం చేయాలి..?

**హైదరాబాద్:** మన శరీరానికి కావల్సిన ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ బి12 కూడా ఒకటి. ఇది మన శరీరంలో అనేక విధులను నిర్వహిస్తుంది. ఎర్ర రక్త కణాల తయారీకి, నాడీ మండల వ్యవస్థకు, శరీరంలో శక్తి స్థాయిలకు మనకు విటమిన్ బి12 అవసరం అవుతుంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది విటమిన్ బి12 లోపం బారిన పడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. 2023లో ప్రచురించబడిన ఓ అధ్యయనం ప్రకారం యుక్త వయస్సులో ఉన్న ప్రతి ముగ్గురిలో ఒకరు విటమిన్ బి12 లోపంతో బాధపడుతున్నట్లు తేలింది. విటమిన్ బి12 లోపిస్తే మన శరీరం మనకు పలు లక్షణాలు తెలియజేస్తుంది. తీవ్రమైన అలసట, నాడుల సమస్యలు, మెడ, భుజాల నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే విటమిన్ బి12 లోపిస్తే వెంటనే చికిత్స తీసుకోవాలి. డాక్టర్లు విటమిన్ బి12 సప్లిమెంట్లను ఇస్తారు. వీటిని వాడడంతోపాటు ఆహారం విషయంలోనూ పలు మార్పులు చేసుకుంటే మనం ఈ లోపం నుంచి సులభంగా బయట పడవచ్చు.

శాకాహారుల్లో..విటమిన్ బి12 లోపం వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. శాకాహారుల్లో విటమిన్ బి12 లోపం వచ్చేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని ఇటీవలే కొందరు సైంటిస్టులు చేపట్టిన పరిశోధనల్లో వెల్లడైంది. సుమారుగా 50 శాతం మంది శాకాహారుల్లో విటమిన్ బి12 లోపం వచ్చే చాన్స్ ఉంటుందని వారు అంటున్నారు. ఎందుకంటే విటమిన్ బి12 ముఖ్యంగా మనకు మటన్, కోడిగుడ్లు, పాల ఉత్పత్తుల ద్వారా లభిస్తుంది. అయితే ఈ ఆహారాలను కొందరు




శాకాహారులు తీసుకోరు. ఫలితంగా విటమిన్ బి12 లోపం ఏర్పడుతుంది. కనుక మాంసాహారుల కంటే శాకాహారుల్లోనే ఈ విటమిన్ లోపం ఏర్పడే అవకాశం ఎక్కువని సైంటిస్టులు చెబుతున్నారు.

గ్యాస్ ట్రబుల్ ఉంటే..ఇక గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారిలోనూ విటమిన్ బి12 లోపం వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. ఎందుకంటే మనం తినే ఆహారంలో ఉండే విటమిన్ బి12ను శరీరం సరిగ్గా శోషించుకోదు. గ్యాస్ ట్రబుల్ ఉన్నవారిలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. కనుక విటమిన్ బి12 లోపించేందుకు గ్యాస్ ట్రబుల్ కూడా ఒక కారణమని చెప్పవచ్చు. గ్యాస్ ట్రబుల్ సమస్య దీర్ఘకాలికంగా ఉన్నవారు కచ్చితంగా విటమిన్ బి12 లోపం ఉందో లేదో చెక్ చేయించుకోవాలి. విటమిన్ బి12 లోపం ఉన్నట్లు తేలితే వెంటనే చికిత్స తీసుకోవాలి. విటమిన్ బి12 ఉండే ఆహారాలను తినాలి.వయస్సు మీద పడడం..వయస్సు మీద పడడం వల్ల కూడా విటమిన్ బి12 లోపం వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. వయస్సు మీద పడడం వల్ల శరీరం మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను సరిగ్గా శోషించుకోలేదు. దీని వల్ల విటమిన్ల లోపం ఏర్పడుతుంది. కనుక వయస్సు పైబడుతున్నవారు ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. కొన్ని రకల మందులను వాడే వారిలోనూ విటమిన్ బి12 లోపం ఏర్పడుతుంది. ముఖ్యంగా డయాబెటిస్, గ్యాస్ ట్రబుల్ సమస్యలకు గాను మందులను వాడేవారిలో విటమిన్ బి12 లోపం వస్తుందని చెబుతున్నారు. ఆటో ఇమ్యూన్ వ్యాధుల కారణంగా కూడా విటమిన్ బి12 లోపం ఏర్పడే అవకాశం ఉంటుందని అంటున్నారు. విటమిన్ బి12 లోపిస్తే తీవ్రమైన నీరసం ఉంటుంది. చిన్న పనిచేసినా అలసిపోతారు. చేతులు, కాళ్లలో స్పర్శ లేనట్లు అనిపిస్తుంది లేదా ఆయా భాగాల్లో సూదుల్తో గుచ్చినట్లు అనిపిస్తుంది. అలాగే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గుతాయి. ఏ పని మీద దృష్టి సారించలేరు. కామెర్లు, నాలుక వాపు వంటి సమస్యలు కూడా కనిపిస్తాయి.విటమిన్ బి12 ఉండే ఆహారాలు..కనుక విటమిన్ బి12 లోపం ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాలి. వారు విటమిన్ బి12 సప్లిమెంట్లను ఇస్తారు. వాటిని వాడుకోవాలి. అలాగే ఆహారంలో భాగంగా చికెన్, మటన్, మటన్ లివర్, చేపలు, గుడ్లు వంటి వాటిని తీసుకుంటే విటమిన్ బి12 పొందవచ్చు. శాకాహారులు పాలు, చీజ్, పెరుగు వంటి వాటిని తీసుకుంటే పడవచ్చు.

# ఏడు నెలల్లో 50 శాతం పెరిగాయ్.. పసిడి రుణాలకు ఫుల్ డిమాండ్

**ముంబై :** బంగారంపై రుణాలు తీసుకునేవారి సంఖ్య భారీగా పెరిగారు. ఆర్థిక ఇబ్బందులు తలెత్తినప్పుడు, అత్యవసర అవసరాలకోసం బంగారమే పరమావధిగా కనిపిస్తున్నది. సామాన్యుడి నుంచి సంపన్నవర్గాల వరకు బంగారం ఉంటేచాలు బ్యాంకులు, ఆర్థిక సేవల సంస్థలు రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇటీవలకాలంలో ప్రభుత్వరంగ బ్యాంకులు కూడా ఈ రుణాలపై ప్రత్యేక దృష్టి సారించాయి. ఇందుకోసం ప్రత్యేక వ్యవస్థను కూడా నెలకొల్పాయి.దీంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం గడిచిన ఏడు నెలల్లో(ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు) బంగారం తాకట్టుపై రుణాలు 50 శాతం మేర పెరిగాయని రిజర్వు బ్యాంక్ తాజాగా వెల్లడించింది. అక్టోబర్ 18, 2024 నాటికి పసిడి రుణాలు రూ.1,54,282 కోట్లుగా ఉన్నాయి. మార్చి 2024 నాటికి మొత్తం బంగారం రుణాలు రూ.1,02,562 కోట్లుగా ఉన్నాయి. క్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైనదాంతో పోలిస్తే గోల్డ్ లోన్లు 56 శాతం అధికమయ్యాయి.గడిచిన ఏడు నెలల్లో బంగారం రుణాలు రాకెట్ వేగంతో దూసుకుపోయాయని, ఇందుకు ప్రధాన



కారణం ఎన్‌బీఎఫ్‌సీ సంస్థలు అన్‌సెక్యూర్డ్ లోన్ల కంటే సెక్యూర్డ్ లోన్లపై ప్రత్యేక దృష్టి సారించడం వల్లనే పెరిగాయని బ్యాంకర్ వెల్లడించారు. అలాగే బంగారం ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోవడంతో రుణ గ్రహీతలు బంగారాన్ని తాకట్టుపె ట్టుకొని ఇతర రుణాలను తీర్చుకుంటున్నారని తెలిపారు. పసిడి రుణాల పాలసీలు, విధానాల్లో లోపాలు ఉంటే వచ్చే మూడు నెలల్లో సరిదిద్దుకోవాలని గత నెలలో రిజర్వు బ్యాంక్ అన్ని బ్యాంకులు, ఆర్థిక సేవల సంస్థలకు సూచిం చింది.గృహ రుణాలు కూడా..బంగారం రుణాలతోపాటు గృహ రుణాలకు కూడా డిమాండ్ నెలకొన్నది. గత నెల చివరినాటికి దేశవ్యా ప్తంగా రూ.28.7 లక్షల కోట్ల గృహ రుణాలు తీసుకున్నారు. అంతక్రితం ఏడాదితో పోలిస్తే 12.1 శాతం పెరిగాయి. దీంతోపాటు క్రెడిట్ కార్డు ద్వారా తీసుకునే రుణాలు ఏడాది ప్రాతిపదికన 9.2 శాతం ఎగబాకి రూ.2.81 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఆన్‌లైన్ ద్వారా జరిపే లావాదేవీలు అధికంగా ఉండటం ఇందుకు కారణమని సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. వ్యక్తిగత రుణాలకు దూరంబంగారం రుణాలతో పోలిస్తే వ్యక్తిగత రుణాలు తీసుకునేవారు తగ్గుముఖం పడుతున్నారు. ముఖ్యంగా ఈ రుణాలపై రిజర్వు బ్యాంక్ షరతులు విధించ డంతో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు ఇవ్వడానికి జంకుతున్నాయి. ఇటీవలకాలంలో దేశవ్యాప్తంగా వ్యక్తిగత రుణాలు మొండి బకాయిలు అధికంగా ఉండటంతో సెంట్రల్ బ్యాంక్ పలు కీలక చర్యలు తీసుకున్నది. దీంతో వ్యక్తిగత రుణాలు 3.3 శాతం తగ్గాయని తెలిపింది.

# అయ్యప్ప భక్తులకు అలర్ట్.. శబరిమల వెళ్తున్నారా..



**హైదరాబాద్:**అయ్యప్ప దర్శనం కోసం తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు తరలి వెళ్తున్నారు. అయితే.. శబరిమలకు వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. శబరిమలలో వర్షాలు కురుస్తు న్నాయని, జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేసింది. అటు వర్షాల కారణంగా రైళ్లు, బస్సులు, విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.శబరిమల ఫెంగల్ తుపాను ప్రభావంతో డిసెంబర్ 4 వరకు కేరళలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. భారత వాతావరణ శాఖ అంచనా వేసి ంది. శబరిమలకు అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షంతోపాటు, పిడుగులు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇప్పటికే శబరిమలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షంలోనూ అయ్యప్ప భక్తులు దర్శనానికి వేలాదిగా తరలివస్తున్నారు. అయ్యప్ప స్వామి దర్శనానికి ప్రస్తుతం 7 నుంచి 8 గంటల సమయం పడుతోంది. భారీ వర్షాల నేపథ్యంలో.. దర్శనం త్వరగా జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు.సహాయం కోసం..శబరిమలలో భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. దీంతో భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని దేవస్థానం బోర్డు సూచించింది. దర్శనం అనంతరం, ముందు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని విజ్ఞప్తి చేసింది. వాహనాల్లో ప్రయాణించే భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని కోరింది. ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే సమాచారం అందించాలని, సహాయం కోసం సూచించిన ఫోన్ నంబర్లకు కాల్ చేయాలని స్పష్టం చేసింది.సురక్షితంగా చేరుకోవడానికి..నీలిమల, అప్పచ్చిమేడు మీదుగా భక్తులను అయ్యప్ప సన్నిదానంలోకి అనుమతిస్తున్నారు. నీలిమల మార్గంలో మొత్తం 18 నడపండలు ఏర్పాటు చేశారు. మరకూట్టం నుండి శరంకుతి వరకు క్యూ కాంప్లెక్స్ కూడా నిర్మించారు. ప్రజలు వర్షంలో చిక్కుకోకుండా సులభంగా పుణ్యక్షేత్రానికి చేరుకోవచ్చు. అయితే పంబాలో భారీ వర్షం కురవడంతో సన్నిదానం నుంచి చంద్రనాదన్ రోడ్డు, స్వామి అయ్యప్పన్ రోడ్డు మీదుగా దిగే భక్తులకు ఇబ్బంది కలుగుతుంది.హై అలర్ట్..శబరిమల ఆలయం, పంబలో ఆదివారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. పంబా నది నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున జిల్లా అధికార యంత్రాంగం హై అలర్ట్ ప్రకటించింది. నదిలో ప్రమాదాలు జరగకుండా జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ అన్ని నివారణ చర్యలు చేపట్టింది. డీడీఎంఏతో పాటు నీటిపారుదల శాఖ కూడా పంబలో నీటిమట్టాన్ని పర్యవేక్షిస్తోంది. జాతీయ విపత్తు రెస్పాన్స్ టీమ్, ర్యాపిడ్ యాక్షన్ టీమ్, అగ్నిమాపక దళం, పోలీసులు గుడి, ప్రాంగణంలో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు.తుపాను ఎఫెక్ట్..ఫెంగల్ తుపాను ఎఫెక్ట్ విమానాలు, రైళ్లు, బస్సులపై పడింది. తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు వెళ్తున్న రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. అటు నుంచి ఏపీ, తెలంగాణకు వచ్చే ట్రైన్స్ ఆలస్యం అవుతున్నాయి. ఘాట్ రోడ్డుల్లో రాకపోకలు సాగించే బస్సులను కూడా చాలా వరకు నిలిపేశారు. అటు విమానాలపై సైక్లోన్ ఎఫెక్ట్ ఎక్కువగా ఉంది. చాలా సర్వీసులను రద్దు చేశారు. ఈ నేపథ్యంలో.. శబరిమల వెళ్లడానికి ప్లాన్ చేసుకున్న భక్తులు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు

# పది పరీక్షల్లో 'గ్రేడింగ్' ఉండదు.. ఇక నుంచి మార్కులే

**హైదరాబాద్:**పదో తరగతి పరీక్షల్లో మార్పులు వచ్చాయి. ఈ మేరకు ఇటీవలనే తెలంగాణ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఉన్న గ్రేడింగ్ విధానాన్ని పూర్తిగా ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఇక నుంచి మార్కుల రూపంలో తెలంగాణ టెన్త్ ఫలితాలను వెల్లడించనుంది.నిజానికి ఇంటర్నల్ మార్కులను కూడా తొలగించాలని విద్యాశాఖ తొలుత నిర్ణయించింది. కానీ పలు వర్గాల నుంచి అభ్యం తరా లు రావటంతో వెనక్కి తగ్గింది. అయితే గ్రేడింగ్ విధానాన్ని మాత్రం ఎత్తివేసేందుకు సిద్ధమైంది. ఈ ఏడాది నుంచి మార్కు లను ప్రకటించనుంది. తెలంగాణ విద్యాశాఖ తీసుకొచ్చిన మార్పులెంటో ఇక్కడ చూద్దాం తెలంగాణ టెన్త్ పరీక్షల్లో మార్పులు - ముఖ్యమైన అంశాలు:ఈ విద్యా సంవత్సరం జరిగే తెలంగాణ పదో తరగతి పరీక్షల్లో పలు మార్పుల ఉంటాయి. ఈ మేరకు విద్యాశాఖ ఇటీవలనే ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఏడాది(2025) ప్రకటించే ఫలితాల్లో గ్రేడింగ్ విధానం ఉండదు.గతంలో మాదిరిగానే మార్కులను ప్రకటించనున్నారు.



మెమోలపై స్కోర్ వివరాలు ఉంటాయి.ఈ ఏడాది ఒక్కసారి మాత్రమే ఇంటర్నల్ మార్కులు ( 20 ) ఉంటాయి.వచ్చే విద్యా సంవత్సరం(2025-26) నుంచి వంద మార్కుల విధానం ఉంటుంది. ఇంటర్నల్ మార్కులు ఉండవు.మరోవైపు తెలంగాణ పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజును స్వీకరిస్తున్నారు. రూ.50 ఆలస్య రుసుంతో డిసెంబర్ 2 వరకు ఫీజు చెల్లించుకోవచ్చు. రూ. 200 ఆలస్య రుసుంతో డిసెంబర్ 12 వరకు ఫీజు చెల్లించవచ్చు. ఇక రూ. 500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 21 వరకు చెల్లించుకునే అవకాశం ఉంటుంది.రెగ్యూలర్ విద్యార్థులు అన్ని పేపర్లకు కలిపి రూ. 125 ఫీజు చెల్లించాలి. మూడు పేపర్ల లోపు ఉంటే రూ. 110గా చెల్లించాలి. మూడు పేపర్ల కంటే ఎక్కువ బ్యాక్ లాగ్స్ ఉన్న విద్యార్థులు రూ. 125 చెల్లించాలి. ఒకేషనల్ విద్యార్థులు అదనంగా రూ. 60 చెల్లించాలి. వెబ్ సైట్ లోకి వెళ్లి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చు.మరోవైపు ఫీజు చెల్లింపు ఇబ్బందులకు పరిష్కరించేలా ప్రభుత్వ పరీక్షల విభాగం చర్యలు చేపట్టింది. ఆన్ లైన్ లోనే పరీక్షల ఫీజును చెల్లించేలా ఆప్షన్ తీసుకొచ్చింది. పరీక్షల ఫీజు చెల్లించాలంటే విద్యార్థులు చదివే పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఫీజు రుసుం కట్టాలి. ఫీజుల చెల్లింపుల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించేలా పరీక్షల విభాగం మరికొన్ని చర్యలను కూడా చేపట్టింది. జిల్లాల వారీగా తీసుకొచ్చింది.

# భూవివాదంతో తహసీల్దార్ ఆఫీస్ లో కొట్లాట ఆరుగురికి గాయాలు!



**హైదరాబాద్:**హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి తహసీల్దార్ ఆఫీస్ లో శనివారం సాయంత్రం రెండు వర్గాలు దాడి చేసుకున్నాయి. మండలంలోని ఓ గ్రామంలో వివాదంలో ఉన్న భూమి రిజిస్ట్రేషన్ కోసం ఒక వర్గం తహసీల్దార్ ఆఫీస్ కు చేరుకోగా.. రిజిస్ట్రేషన్ ఆపాలంటూ అవతలి వర్గం వ్యక్తులు ఎమ్మార్వోకు విజ్ఞప్తి చేశారు. కానీ రిజిస్ట్రేషన్ ఆపాల్సిందిగా కోర్టు నుంచి ఎలాంటి ఆదేశాలు లేవన్న కారణంతో తహసీల్దార్ ఆ ప్రక్రియ పూర్తి చేయబోతుండగా.. ఇంతలోనే ఇరువర్గాలు విపరీతంగా దాడి చేసుకున్నాయి.కర్రలతో దాడి చేసుకోవడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా.. నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. దీంతో వారందరినీ హుటాహుటిన వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. గ్రామస్థులు తెలిపిన ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన మారుపాక ఆనందం అనే రైతు అదే గ్రామ శివారులోని సర్వే నంబర్ 263ఏ/1, 263/బీ/1లోని ఎకరం భూమిని మారుపాక రాధకు రిజిస్ట్రేషన్ (సేల్ డీడ్) చేసేందుకు ఇటీవల శ్లాట్ బుక్ చేసుకున్నాడు.ఈ మేరకు శనివారం రిజిస్ట్రేషన్ కోసం మారుపాక ఆనందం, మారుపాక రాధ కుటుంబ సభ్యులు ఎమ్మార్వో ఆఫీస్ కు చేరుకున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఎమ్మార్వో కార్యాలయంలో వేచి చూస్తున్నారు.రిజిస్ట్రేషన్ ఆపాలంటూ మరో వర్గం ఎంట్రీమారుపాక ఆనందం, రాధ వర్గం రిజిస్ట్రేషన్ కోసం వేచి చూస్తుండగా.. అదే దండేపల్లి గ్రామానికి చెందిన మారుపాక ఉప్పలమ్మ కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకున్నారు. ఆ భూమి తమదేనని, కొద్ది రోజులుగా కోర్టులో వివాదం నడుస్తోందని తహసీల్దార్ జగత్ సింగ్ కు తెలిపారు. కానీ అన్ని పేపర్లు సక్రమంగానే ఉన్నాయని, రిజిస్ట్రేషన్ ఆపాల్సిందిగా తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని ఎమ్మార్వో జగత్ సింగ్ వారికి సమాధానం ఇచ్చారు.ఏమైనా అభ్యంతరాలు ఉంటే కోర్టు ద్వారానే తేల్చుకోవాల్సిందిగా వివరణ ఇచ్చారు. రిజిస్ట్రేషన్ ఆపాల్సి ందిగా కోర్టు నుంచి ఆదేశాలుంటే తప్ప తాము రిజిస్ట్రేషన్ ఆపలేమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఉప్పలమ్మ వర్గీయు లతో పాటు మారుపాక ఆనందం వర్గాల పెరిగింది.

## అక్రమాస్తుల కేసులో ఏఈఈ నిఖేశ్ కుమార్ అరెస్ట్.. 14 రోజులు రిమాండ్



**హైదరాబాద్:** అక్రమాస్తుల కేసులో నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నిఖేశ్‌కుమార్‌ను ఏసీబీ అరెస్టు చేసింది. అనంతరం జడ్జి ముందు హాజరు పరచగా, 14 రోజుల జ్యుడీషియల్? రిమాండ్? విధించారు. దీంతో అధికారులు ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. రంగారెడ్డి జిల్లా నీరు పారుదల శాఖ ఏఈఈగా పని చేస్తున్న నిఖేశ్ భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ అధికారులు గుర్తించింది. దీంతో శనివారం ఉదయం గండిపేట మండలం పీరంచెరువు పెబెల్‌సిటీ గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న ఆయన ఇంట్లో అధికారులు సోదాలు చేశారు. అతని బంధువులు, సన్నిహితులకు సంబంధించిన 19 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి అక్రమాస్తుల దస్త్రాలు స్వాధీనం చేసుకున్నారు.ఈ క్రమంలో నిఖేశ్‌కు మెయినాబాద్‌లో 6.5 ఎకరాల వ్యవ సాయ భూమి, మూడు ఫామ్ హౌస్‌లు, శంషాబాద్, మియాపూర్‌లో 2 కమర్షియల్ కాంప్లెక్స్‌లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆయనతోపాటు బంధువుల పేరుతో భారీగా ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. ప్రభుత్వం విలువ ప్రకారమే వాటి విలువ రూ.17.73 కోట్లు అని తేల్చారు. బహిరంగ మార్కెట్? విలువలో దాదాపు రూ.170 కోట్లు దాటొచ్చని అంచనా వేస్తున్నారు.

## తీరం దాటిన ఫెంగల్ తుఫాన్.. 16 గంటల తర్వాత తెరచుకున్న చెన్నై ఎయిర్‌పోర్ట్

**చెన్నై:** బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ తీరం దాటింది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి మధ్య మహాబలిపురం-కారైకాల్ వద్ద తీరం దాటినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది పశ్చిమ-నైరుతి దిశగా కదులుతూ క్రమంగా బలహీన పడుతుందని, దీంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరిపై తుఫాను విరుచుకుపడింది. భారీ వర్షాలు, వరదలతో ఇరు రాష్ట్రాలు అతలాకుతలమయ్యాయి. తమిళనాడులో కుండపోతగా వర్షాలు కురుస్తుండటంతో చెన్నై సహా పలు జిల్లాల్లో రాకపోకలు స్తంభించాయి.గత 34 గంటల్లో చాలా ప్రాంతాల్లో 20 సెంటీ మీటర్ల నుంచి 27 సెంటీ మీటర్ల మధ్య వర్షపాతం నమోదైంది. చెన్నై నగరవ్యాప్తంగా 134 ప్రాంతాలు నీట మునిగినట్లు



అధికారుల అంచనా వేశారు. గాలుల తీవ్రత ఎక్కువగా ఉండటం, కుండపోత వర్షాలతో సహాయక చర్యల్లో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. బలమైన గాలులు వల్ల చాలా ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయని, వాటిని తొలగిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కరెంటు షాక్‌తో ముగ్గురు మరణించారు. ఇక 14 గంటల తర్వాత చైన్నై విమానాశ్రయం తెరుచుకున్నది. ఎయిర్‌పోర్టులోకి నీరు చేరడంతో శనివారం మధ్యాహ్నం విమానాశ్రయాన్ని అధికారులు మూసివేశారు. పలు విమానాలను రద్దుచేశారు. అయితే ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు ఎయిర్‌పోర్టులో తిరిగి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. అయితే విమాన సర్వీసులు మాత్రం ఇంకా అందుబాటులోకి రాలేదు.ఏపీలో భారీ వర్షాలు..ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి జిల్లాలో తడ దగ్గర జాతీయ రహదారిపై పెద్దఎత్తున వాన నీరు నిలిచింది. జిల్లాలోని సూళ్లూరుపేట తడ, దొరవారిసత్రం, నాయుడుపేట, పెళ్లకూరు మండలాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. సూళ్లూరుపేట, ఏర్పేడు, నారాయణవనం, కేవీబీపురం మండలాల పరిధిలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. తుఫాన్ ప్రభావంతో.. గూడూరు, కోట, వాకాడు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరు జిల్లాలో కుండపోతగా వర్షం కురుస్తున్నది. దీంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.

## లంగర్‌హౌజ్‌లో కారు బీభత్సం.. దంపతులు మృతి



**హైదరాబాద్:** వారికి ఏడాది కిందే వివాహమైంది. భర్త పుట్టిన రోజు కావడంతో తల్లిగారింట్లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం స్కూటర్‌పై వారింటికి పయణమ య్యారు. ఇంతలోనే కారు రూపంలో వారికి మృత్యువు ఎదురైంది. పూటుగా తాగి అడ్డగో లుగా కారు నడుపుతూ దంపతుల మృతికి కారణయ్యాడో దుర్మార్గుడు. ఈ ఘటన హైదరా బాద్‌లోని లంగర్‌హౌస్‌లో జరిగింది.దినేశ్ గోస్వామి, మోనా ఠాగూర్ దంపతులు బంజారాహిల్స్‌లోని నందినగర్‌లో నివాసం ఉంటున్నారు. శనివారం దినేశ్ పుట్టిన రోజు కవాడంతో.. భార్యతో కలిసి లంగర్‌హౌజ్‌లోని అత్తగారింటికి వెళ్లాడు. వేడుకలు ముగించుకుని టూవీలర్‌పై నందినగర్‌కు తిరుగు పయణమయ్యారు. ఈక్రమంలో ఎదురుగా వచ్చిన కారు వారి స్కూటర్‌ను ఢీకొట్టింది. అనంతరం ఆటో, మరో బైక్‌ను కూడా గుద్దింది.ఈ ప్రమాదంలో మోనా, దినేశ్ దంపతులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు దవాఖానకు తరలించారు. మృతురాలు మోనా ఠాగూర్ ప్రస్తుతం గర్భవతి. కారు డ్రైవర్ పవన్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడు మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏటూరునాగారంలో భారీ ఎన్‌కౌంటర్.. ఏడుగురు మావోయిస్టులు మృతి



**ములుగు:** ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఏటూరు నాగారం చల్పాక అటవీ ప్రాంతంలో గ్రేహౌండ్స్, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. తెలంగాణ గ్రేహౌండ్స్, యాంటీ మావోయిస్ట్ స్క్వాడ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఎన్‌కౌంటర్‌పై పోలీసులు అధికారిక ప్రకటన చేయలేదు.కాగా, మృతుల్లో మావోయిస్టు కీలక నేతలు ఉన్నట్లు తెలుస్తున్నది. ఇల్లందు-నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి కురుసం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న (35)తోపాటు అతని దళ సభ్యులు మృతిచెందారు.
మృతిచెందినవారిలో ఏటూరునాగారం మహదేశ్‌పూర్ కార్యదర్శి ఎగోలపు మల్లయ్య అలియాస్ మధు (43), ముస్సకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), ముస్సకి జమున (23), జైసింగ్ (25), కిశోర్ (22), కామేశ్ (23) ఉన్నారు. ఘటనా స్థలంలో రెండు ఏకే 47 రైఫిల్స్, పెద్ద మొత్తం ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది. 14 ఏండ్ల తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇది అతిపెద్ద ఎన్‌కౌంటర్ కావడం విశేషం.

న్యూస్-9 తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కూతురుతో కలిసి భర్తపై పెట్రోల్ పోసి నిప్పంటించిన భార్య

**వరంగల్ జిల్లా :**వరంగల్ జిల్లా గీసుగొండ మండలం శాయంపేట హవేలి గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. తప్పు చేస్తే కొట్టడమే కాకుండా వివిధ రకాలుగా హింసిస్తున్నాడనే కారణంతో ఓ యువకుడిని అతడి భార్య, పెంపుడు కూతురు ఇద్దరూ కలిసి హతమార్చారు. ఇంట్లో ఉండగా ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించడంతో తీవ్ర కాలిన గాయాలైన ఆయన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.వరంగల్ జిల్లా గీసుగొండ మండలం శాయంపేట హవేలి గ్రామానికి చెందిన కోటగిరి సునీల్(36) అనే యువకుడు దాదాపు 12 సంవత్సరాల కిందట హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండకు చెందిన మేకల లక్ష్మిని వివాహం చేసుకున్నాడు. అంతకుముందే లక్ష్మికి వేరే వ్యక్తితో వివాహం జరగగా.. ఒక కూతురు పుట్టింది. కానీ ఆ తరువాత ఆమె భర్త చనిపోవడంతో కోటగిరి సునీల్ ను ఆమె రెండో వివాహం చేసుకుంది. ఇరువర్గాల అంగీకారం మేరకే సునీల్, లక్ష్మి వివాహం జరిగింది. ఆ తరువాత కొంతకాలానికి వీరికి ఒక బాబు కూడా పుట్టాడు. లక్ష్మితో పాటు ఆమె కూతురు సిరి బాధ్యతలు కూడా కోటగిరి సునీలే చూసుకుంటున్నాడు.ఫోన్ మాట్లాడొద్దని కొట్టినందుకు కిరాతకంలక్ష్మి



మొదటి భర్తకు పుట్టిన సిరి కొద్ది రోజుల నుంచి ఓ యువకుడితో ఫోన్ లో మాట్లాడుతోంది. విషయం తెలుసుకున్న సునీల్ సిరిని మందలించాడు. కానీ ఆమె నుంచి సరైన సమాధానం లేకపోవడంతో భార్య లక్ష్మితో పాటు సిరిని కొట్టాడు. తమను కొట్టిన విషయాన్ని లక్ష్మి.. తన భర్త సునీల్ అక్క, ఊరుగొండలో ఉంటున్న నీరజ, ఆమె భర్త రవీందర్ కు చెప్పింది. దీంతో నీరజ, రవీందర్ దంపతులిద్దరితో పాటు మరో ఇద్దరు కలిసి శుక్రవారం ఉదయం శాయంపేట హవేలికి వెళ్లి సునీల్, లక్ష్మి, సిరితో మాట్లాడారు.ముగ్గురికి సర్ది చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో మళ్లీ ఆదివారం మాట్లాడుదామని చెప్పి అక్కడి నుంచి వచ్చేశారు. ఇదిలా ఉంటే అదే రోజు రాత్రి సునీల్ కు తన భార్య లక్ష్మి, కూతురు సిరితో మళ్లీ గొడవ జరిగింది. దీంతో కోపంతో రగిలిపోయిన లక్ష్మి, కూతురు సిరి ఇద్దరూ కలిసి ఇంట్లో ఉన్న పెట్రోల్ తీసి సునీల్ పై పోశారు. అనంతరం నిప్పంటించి ఇంటికి తలుపులు పెట్టి అక్కడి నుంచి బయటకు వచ్చేశారు.కాగా సునీల్ ఒంటిపై మంటలు తట్టుకోలేక కేకలు వేయడంతో చుట్టుపక్కల జనాలు గమనించి, పరుగున వచ్చి తలుపులు తెరిచారు. అప్పటికీ సునీల్ శరీరం సగానికిపైగా కాలిపోగా.. వెంటనే అంబులెన్స్ లో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. పెట్రోల్ దాడిలో తీవ్ర గాయాలు కావడంతో ఎమర్జెన్సీ వార్డులో అడ్మిట్ చేసి ట్రీట్మెంట్ అందించారు. కానీ పరిస్థితి విషమించడంతో శనివారం సునీల్ ప్రాణాలు విడిచాడు.ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏసీపీవరంగల్ ఎంజీఎంలో కోటగిరి సునీల్ మరణించగా.. అతడి అక్క నీరజ గీసుగొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన తమ్ముడి మృతికి కారణమైన లక్ష్మి, ఆమె కూతురు సిరిపై తగిన చర్యలు తీసుకోవాలని దరఖాస్తు ఇచ్చారు.

# ఈనెలలోనే తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు 9వ తేదీన హాల్ టికెట్లు విడుదల


**హైదరాబాద్:**తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. ఈనెల 15, 16 తేదీల్లో ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లు డిసెంబర్ 9వ తేదీ నుంచి అందుబాటులోకి రానున్నాయి. టీజీపీఎస్సీ వెబ్ సైట్ నుంచి వీటిని డౌన్లోడ్ చేసుకోవాలని కమిషన్ సూచించింది.ఉద్యోగాల భర్తీపై టీజీపీఎస్సీ వేగంగా ముందుకెళ్తోంది. ఇప్పటికే గ్రూప్ 1తో పాటు గ్రూప్ 3 పరీక్షలను కూడా పూర్తి చేసింది. ఇక ఈనెలలోనే గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనుంది. ఈ మేరకు ఏర్పాట్లపై కసరత్తు షురూ చేసింది. ఈనెల 15, 16 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనుంది.15, 16 తేదీల్లో పరీక్షలుగ్రూప్-2లో మొత్తం నాలుగు పేపర్లు ఉంటాయి. టీజీపీఎస్సీ షెడ్యూల్ ప్రకారం... పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది.ఇక డిసెంబరు 16వ తేదీన పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు.గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు




నిర్వహించనున్నారు. డిసెంబర్ 9వ తేదీ నుంచి అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు. హాల్ టికెట్లు డౌన్ లోడ్ సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించాలని టీజీపీఎస్సీ తెలిపింది. లేదా ఈ-మెయిల్ సందేహాలు పంపవచ్చని పేర్కొంది.గ్రూప్ 2 హాల్ టికెట్లు ఇలా డౌన్లోడ్ చేసుకోండి: తెలంగాణ గ్రూప్ 2 అభ్యర్థులు పై క్లిక్ చేయాలి.హెూం పేజీలో కనిపించే ఆప్షన్ పై క్లిక్ చేయాలి.ఆ తర్వాత ఓపెన్ అయ్యే విండోలో టీజీపీఎస్సీ ఐడీ , పుట్టిన తేదీ వివరాలు ఎంట్రీ చేయాలి.డౌన్లోడ్ పీడీఎఫ్ పై క్లిక్ చేస్తే హాల్ టికెట్ డిస్ ప్లే అవుతుంది.ప్రింట్ లేదా డౌన్లోడ్ ఆప్షన్ పై క్లిక్ చేసి కాపీని పొందవచ్చు.కొనసాగుతున్న గ్రూప్ 1 మూల్యాంకనం :మరోవైపు గ్రూప్ 1 ఫలితాలపై టీజీపీఎస్సీ ఫోకస్ పెట్టింది. మెయిన్స్ పరీక్షలు పూర్తి కాగా జవాబు పత్రాల మూల్యాంకం కొనసాగుతోంది. మూల్యాంకనం పూర్తి కాగానే మెరిట్ జాబితాను సిద్ధం చేయనుంది. ఒక్క పోస్టుకు ఇద్దరిని ఎంపిక చేసి వారి ధ్రువపత్రాలను పరిశీలించనుంది.ఇదంతా కూడా పూర్తి చేసేందుకు రెండు నుంచి మూడు నెలల సమయం పట్టనుంది. తుది ఫలితాలను ఫిబ్రవరి మాసంలో ప్రకటించాలని టీజీపీఎస్సీ యోచిస్తోంది. ఇందుకు ఫిబ్రవరి 20వ తేదీలోపే ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది.మొత్తం 563 పోస్టులకు 2024 ఫిబ్రవరి 19న టీజీపీఎస్సీ ప్రకటన జారీ చేసింది. 4,03,645 మంది అప్లికేషన్లు చేసుకోగా జూన్ 9న ప్రిలిమినరీ ఎగ్జామ్ జరిగింది. మెయిన్స్ పరీక్షలకు 31,382 మంది అభ్యర్థులు ఎంపిక కాగా వీరిలో 21,093 మంది మెయిన్స్ పేపర్లు రాశారు.మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం నవంబర్ రెండో వారం నుంచి ప్రారంభమైంది. క్షుణ్ణంగా పరిశీలించి మార్కులను కేటాయిస్తారు. ఆ తర్వాత మెరిట్ జాబితాను ప్రకటించనున్నారు. మొత్తంగా నోటిఫికేషన్ ఇచ్చిన నాటి నుంచి ఏడాది లోపే మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలని టీజీపీఎస్సీ భావిస్తోంది.

# రూ.20తో ఈ ఎలక్ట్రిక్ టూ వీలర్ మీద 130 కి.మీ వెళ్లొచ్చు.. చాలా బరువునూ మోయగలదు!

**హైదరాబాద్:**దేశీయ మార్కెట్లో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలకు డిమాండ్ పెరుగుతోంది. తెలంగాణలో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న దేశంలోని ప్రముఖ ఈవీ స్టార్టప్ కంపెనీ. గ్రావ్‌టన్ మోటార్స్ తన ఫ్లాగ్‌షిప్ మోడల్ గ్రావ్‌టన్ క్వాంటాను విడుదల చేసింది. ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న ఈ ఎలక్ట్రిక్ టూ వీలర్ అనేక ఫీచర్లతో మార్కెట్లోకి ప్రవేశించింది. దీని డిజైన్ పెద్ద మోపెడ్ మాదిరిగానే ఉంటుంది. ఈ ఎలక్ట్రిక్ టూ వీలర్ ధర రూ.1.2 లక్షలుగా ఉంది.అయితే అంతకుముందు గ్రావ్‌టన్ ఎలక్ట్రిక్ టూ వీలర్ సరికొత్త రికార్డు సృష్టించింది. కన్యాకుమారి నుంచి ఖర్దుంగ్ లా వరకు 4,011 కి.మీల దూరాన్ని వాహనాన్ని ఛార్జ్ చేయడానికి ఆపకుండా ప్రయాణించారు. దీంతో ఈ ఎలక్ట్రిక్ టూవీలర్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ వాహనం 164 గంటల 30 నిమిషాల్లో అంటే 6.5 రోజుల్లో ఈ దూరం ప్రయాణించింది. ఇంతకు ముందు



ఏ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం ఈ ఘనత సాధించలేదు.గావ్‌టన్ క్వాంటా ఎలక్ట్రిక్ టూ వీలర్ బ్యాటరీని స్వాపింగ్ ఆర్మ్ ఉపయోగించి ఛార్జ్ చేయవచ్చు. ఛార్జ్ అయిపోయిన ప్రతిసారీ పూర్తిగా ఛార్జ్ చేయబడిన బ్యాటరీతో భర్తీ చేయవచ్చు. వివిధ రైడర్‌లతో వరుసగా 3400 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత బృందం మనాలిలో మొదటిసారి ఆగింది.ఈ బ్యాటరీ ప్యాక్‌ను పొందిన మొదటి ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం ఇదే. గ్రావ్‌టన్ క్వాంటా ఫాస్ట్ ఛార్జింగ్ సామర్థ్యంతో వస్తుంది. బ్యాటరీని 90 నిమిషాల్లో 80 శాతం ఛార్జ్ చేయవచ్చు.

# ఏసీబీ చరిత్రలోనే రెండో అతిపెద్ద ఆపరేషన్.. నిఖేష్ ఆస్తుల విలువ రూ.600 కోట్లు!

**హైదరాబాద్:** తెలంగాణలో ఇప్పుడు ట్రెండింగ్ టాపిక్.. ఇరిగేషన్ ఏఈఈ నిఖేష్ ఆస్తులు ఎంత.. అవును ఎవరి నోట విన్నా ఇదే మాట వినిపిస్తోంది. అటు మరో విషయం వైరల్ అవుతోంది. ఏసీబీ చరిత్రలోనే రెండో అతిపెద్ద ఆపరేషన్ అని అధికారులు చెబుతున్నారు. ఇటు ఏసీబీ దాడుల్లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.ఏఈఈ, నికేష్ కుమార్ఇరిగేషన్ ఏఈఈ నిఖేష్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇది ఏసీబీ చరిత్రలోనే రెండో అతిపెద్ద ఆపరేషన్ అని అధికారులు చెబుతున్నారు. బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి.. కోట్లాది రూపాయలు కూడబెట్టాడు ఏఈఈ నిఖేష్‌కుమార్. అతని ఆస్తుల మార్కెట్ విలువ రూ.600 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.నానక్‌రాంగూడ, శంషాబాద్, గచ్చిబౌలిలో విల్లాలు, నార్సింగిలో నాలుగు అంతస్తుల హాస్టల్ భవనం, మొయినాబాద్‌లో మూడు ఫామ్‌హౌస్‌లు, తాండూరులో మూడు ఎకరాలు ఉన్నట్టు ఏసీబీ తేల్చింది. ఇవే కాకుండా ఇంకా నిఖేష్ బంధువుల పేర్లపైనా ఆస్తులు ఉన్నట్టు తెలుస్తోంది. అతి త్వరలో వారి లాకర్లను ఏసీబీ తెరవనుంది. ఇప్పటికే నిఖేష్ బంధువుల ఇళ్లలో కిలో బంగారంస్వాధీనం చేసుకున్నారు. నిఖేష్‌కుమార్



బినామీ ఆస్తులు గుర్తించే పనిలో పడ్డారు.నిఖేష్ కుమార్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిశాయి. ఆయన్ను అధికారులు అదుపులోకి తీసుకుని నాంపల్లి ఏసీబీ కార్యాలయానికి తరలించారు. ఉదయం 6 గంటలకు న్యాయమూర్తి నివాసంలో హాజరుపర్చారు. జడ్జి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించారు. ఏసీబీ అధికారులు ఆయన్ను చంచల్‌గూడ జైలుకు తరలించారు.శనివారం ఉదయమే ఏసీబీ అధికారులు నికేష్ కుమార్ ఇంటికి వెళ్లారు. ఆయన సమక్షంలోనే సోదాలు ప్రారంభించారు. మరికొన్ని బృందాలు మొయినాబాద్ మండలం తోల్కట్ట, సజ్జన్‌పల్లి, నక్కలపల్లి ఫాంహౌస్‌లలో, అతని బంధువులు, సన్నిహితులకు సంబంధించిన 19 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించింది. ఈ సోదాల్లో అక్రమాస్తుల దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. నిఖేష్‌ను అరెస్టు చేసినట్లు శనివారం రాత్రి ఏసీబీ వెల్లడించింది.గండిపేట ఏఈఈగా పనిచేస్తున్న నిఖేష్ అనూహ్య పరిస్థితుల్లో మే 30న ఏసీబీకి చిక్కి కటకటాల పాలయ్యాడు. నిఖేష్ కుమార్ ఉద్యోగంలో చేరి పదేళ్లు కూడా కాలేదు. కానీ.. అతని అవినీతి సంపాదన రోజుకు లక్షల్లో ఉంటుందట. నిఖేష్ గతంలో.. వరంగల్, తాండూరులలో పనిచేశాడు. గండిపేటలో ఎక్కువ కాలం విధులు నిర్వర్తించాడు. గండిపేటలో పనిచేయడంతో నిఖేష్‌కు బాగా లంచాలు వచ్చాయి.నిఖేష్ దగ్గరకు ఏ ఫైల్ వచ్చినా.. అది అక్రమమైనా సక్రమం అవుతుందనే టాక్ ఉంది. బఫర్ జోన్ అయినా.. ఎఫ్‌టీఎల్ అయినా సరే ఎన్‌వోసీ తీసుకొస్తాడని ప్రచారం జరుగుతోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇళ్లకు గేటెడ్ కమ్యూని టీలకు, భవనాల నిర్మాణాలకు అనుమతులిచ్చేది హెచ్‌ఎండీఏ. కానీ.. నీటిపారుదల శాఖ ఇచ్చే ఎన్‌వోసీ కీలకం. సరిగ్గా ఇదే పాయింట్‌ను నిఖేష్ కోట్లు కూడబెట్టాడు.

# సౌత్ సెంట్రల్ రైల్వే ఆదాయం ఎంతో తెలుసా?

**హైదరాబాద్:** సౌత్ సెంట్రల్ రైల్వే రికార్డ్ సృష్టించింది. కరోనా కష్టకాలం నుంచి గట్టెక్కి.. భారీగా ఆదాయాన్ని పెంచుకుంది. ఊహించని విధంగా రూ.20 వేల కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చుకుంది. దీంట్లో ఒక్క సికింద్రాబాద్ నుంచే 50 శాతానికి పైగా ఆదాయం వచ్చింది.సౌత్ సెంట్రల్ రైల్వేరైల్వే శాఖపై కరోనా వైరస్ తీవ్ర ప్రభావం చూపింది. భయంతో ప్రయాణికులు రైళు ఎక్కడం తగ్గించారు. ముఖ్యంగా 2019-20లో రైళ్లలో ప్రయాణించిన వారి సంఖ్య చాలా తక్కువ. ఆ తర్వాత నుంచి ప్రయాణికుల సంఖ్య క్రమంగా పెరిగింది. అయినా.. కొవిడ్‌కు ముందున్న ప్రయాణికుల సంఖ్యను ఇప్పటికీ చేరుకోలేదు. కానీ.. ఆదాయం మాత్రం భారీగా పెరిగింది. ముఖ్యంగా సౌత్ సెంట్రల్ రైల్వే ఆదాయం ఊహించని విధంగా పెరిగింది. దీనికి సంబంధించిన 10 ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. 1.ప్రయాణికుల ద్వారా సౌత్ సెంట్రల్ రైల్వేకు రూ.20 వేల కోట్లకు పైగా ఆదాయం వచ్చింది. 2.దక్షిణ మధ్య రైల్వే ఆదాయం 2020-21లో రూ.9907.90 కోట్లు ఉండగా.. 2023-24లో రూ.20,339.40 కోట్లకు చేరింది. 3.స్పెషల్ ట్రైన్స్‌ను ఎక్కువ ఛార్జీలతో నడిపిస్తున్న కారణంగా.. టికెట్ల ద్వారా వచ్చే ఆదాయం భారీగా పెరుగుతోంది. 4.సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో ఆరు డివిజన్లు ఉన్నాయి. వాటిలో ఒక్క సికింద్రాబాద్ నుంచే 51.16 శాతం ఆదాయం వచ్చింది. 5.విజయవాడ డివిజన్ నుంచి 27.70 శాతం ఆదాయం వచ్చింది. 6.సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో ప్రయాణికుల సంఖ్య భారీగానే ఉంది. గతేడాది 26.26 కోట్ల మంది రైళ్లలో ప్రయాణించారు. 7.సికింద్రాబాద్ డివిజన్ నుంచి 8.37 కోట్ల మంది (29.68 శాతం), హైదరాబాద్-2.70 కోట్ల మంది రైళ్లలో ప్రయాణించారు. 8.ఆంధ్రప్రదేశ్‌లోని గుంతకల్ డివిజన్ నుంచి 3.90 కోట్లు, గుంటూరు-1.57 కోట్లు, నాందేడ్-3.32 కోట్లు, విజయవాడ డివిజన్ నుంచి 6.36 కోట్ల మంది (24.40 శాతం) ప్రయాణించారు. 9.ప్రయాణికులపై అధికారులు వేసిన అంచనాలు ఇలా ఉన్నాయి. 2024-25లో 28.99 కోట్ల మంది ప్రయాణిస్తారని అంచనా వేయగా.. సెప్టెంబరు నాటికే 13.06 కోట్ల మంది రైళ్లలో ప్రయాణించారు. 10.సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో సికింద్రాబాద్ స్టేషన్ నుంచి 229 రైళ్ల రాకపోకలు సాగిస్తున్నాయి. విజయవాడ నుంచి 51 రైళ్లను ఆపరేట్ చేస్తున్నారు.

# ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

## ఏడుగురు మావోయిస్టులు మృతి

**ములుగు:** ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం ఏజెన్సీ ఏరియాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. గ్రేహౌండ్స్ బలగాలు , మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు నక్సల్స్ మృతి చెందారు. ఇందులో ఇద్దరు కీలక నేతలు ఉన్నారు.ఘటనాస్థలి నుంచి పోలీసులు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి అధికారికంగా పోలీసుల నుంచి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఎన్ కౌంటర్ ను ములుగు జిల్లా ఎస్పీ ధ్రువీకరించారు. ఇక ఈ ఎన్ కౌంటర్ పై మావోయిస్టు పార్టీ నుంచి కూడా ఎలాంటి ప్రకటన ఇంకా రాలేదు. అయితే ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఎన్ కౌంటర్ లో చనిపోయినవారి పేర్లు బయటికి వచ్చాయి. కుర్సం మంగు అలియా బద్రు అలియాస్ పాపన్న, కార్యదర్శి, ఇల్లందు నర్సంపేట.మల్లయ్య అలియాస్ మధు, డీవీసీఎం కార్యదర్శి, ఏటూరు నాగారం - మహాదేవ్ పురం డివిజన్.కరుణాకర్ , ఏసీఎం.జమునా - ఏసీఎం.జైసింగ్ - పార్టీ మెంబర్.కిషోర్ - పార్టీ సభ్యుడు.కామేశ్ - పార్టీ సభ్యుడు.
మరోవైపు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ 24వ



వార్షికోత్సవాలను డిసెంబర్ 2 నుండి 8 వరకు తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించాలని మావోయిస్టు పార్టీ నిర్ణయించింది. కొయ్యూరు ఎన్ కౌంటర్ కు పాతికేళ్ళు అవుతున్న నేపథ్యంలో వారోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఓ ప్రకటన కూడా విడుదల చేసింది. విప్లవోద్యమ నిర్మూలనకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న 'కగార్' విప్లవ ప్రతీఘాతుక యుద్ధాన్ని తిప్పికొడుతామని ప్రకటించింది. 2024 డిసెంబర్ 2 నాటికి పీ.ఎల్.జీ.ఏ కి 24 సంవత్సరాలు నిండుతాయి. 24 సంవత్సరాల వార్షికోత్సవాలను పురస్కరించుకొని డిసెంబర్ 2 నుండి 8 వరకు పీ.ఎల్.జీ.ఏ వార్షికోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, మైదాన, పట్టణ ప్రాంతాల్లో విప్లవోత్సాహంతో జరపాల్సిందిగా ప్రజలకు, పార్టీ శ్రేణులకు, పార్టీ కమిటీలకు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవ విజయ సాధన కోసం ప్రజాయుద్ధం కొనసాగిస్తున్న పార్టీ పీ.ఎల్.జీ.ఏ అని స్పష్టం చేసింది. తెలంగాణలో శతృవు కల్పించిన ప్రతికూల పరిస్థితుల నడుమ విప్లవోద్యమ ప్రజా పునాదిని బలోపేతం చేయడానికి గత సంవత్సర కాలంగా కృషి చేసిన విప్లవకారులకు తెలంగాణ రాష్ట్ర కమిటీ విప్లవ అభివందనాలు తెలియ జేసింది.ఓవైపు వార్షికోత్సవాలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ములుగు జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరగటంతో ఏటూరు నాగారం దండకార్యణంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. అయితే ఈ ఎన్ కౌంటర్ లో పలువురు కీలక నేతలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. చల్పాక అటవీ ప్రాంతమంతా పోలీసుల కూంబింగ్ నడుస్తున్నట్లు తెలిసింది.

# తెరపైకి విభేదాలు...! ఓరుగల్లు బీజేపీలో ఏం జరుగుతోంది..?




**హైదరాబాద్:**ఓరుగల్లు బీజేపీలో కొద్దిరోజులుగా కోల్డ్ వార్ నడుస్తోంది. పార్టీ జిల్లా అధ్యక్షురాలికి, ఇతర నేతలకు మధ్య అంతర్గ విభేదాల కారణంగా సయోధ్య కుదరడం లేదని తెలుస్తోంది. ఇందులో మాజీ ఎమ్మెల్యేలతో పాటు ఎలక్షన్స్ టైమ్ లో పార్టీ చేరిన నేతలంతా ఒక వైపుంటే.. పార్టీ జిల్లా అధ్యక్షురాలు మరో వైపున్నట్లు స్పష్టమవుతోంది.తాజాగా కాజీపేటలోని వ్యాగన్ మ్యానుఫ్యాక్షరింగ్ యూనిట్ ను కోచ్ ఫ్యాక్టరీ గా అప్ గ్రేడ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా.. సంబరాలు జరుపుకునే సందర్భంలోనే ఈ విషయం బయటపడింది. కొద్దిరోజుల్లోనే పంచాయతీ ఎలక్షన్స్ జరగనున్న తరుణంలో ఓరుగల్లు బీజేపీ నేతల తీరుపై చర్చ జరుగుతోంది. ఓ వైపు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ఫీల్డ్ లో బలమైన క్యాడర్ ను కలిగి ఉన్న బీఆర్ఎస్ కు పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పోటీ ఇవ్వగలదా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.మాజీలంతా ఒకవైపు..?బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలిగా ప్రస్తుతం రావు పద్మారెడ్డి కొనసాగుతున్నారు. కొంతకాలంగా పార్టీని బలోపేతం చేస్తూ క్యాడర్ ను కాపాడుకునే ప్రయత్నం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ హయాంలో ఏ సందర్భం వచ్చినా నిరసనలు, ఆందోళనలతో పార్టీని జిల్లాలో యాక్టీవ్ చేశారు. దీంతో గత గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 10 కార్పొరేటర్ స్థానాలు గెలవడంలో కీలక పాత్ర పోషించారు. ఇంతవరకు బాగానే ఉండగా.. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రావు పద్మారెడ్డి వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో బీజేపీ నుంచి పోటీ చేసి ఓటమి చవి చూశారు. వరంగల్ వెస్ట్ నియోజకవర్గం జనరల్ స్థానం కాగా.. ఆ టికెట్ కోసం రావు పద్మారెడ్డితో పాటు మార్తినేని ధర్మారావు, చాడ శ్రీనివాస్ రెడ్డి, మరికొందరు నేతలు పోటీ పడ్డారు. కానీ అధిష్టానం రావు పద్మారెడ్డికి టికెట్ కేటాయించడంతో ఆశావహులంతా నిరాశకు గురయ్యారు. ఇదిలాఉంటే 2018లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసిన మార్తినేని ధర్మారావు 5,979 ఓట్లు సాధించగా.. గతంలో ఎన్నడూ లేనంతగా 2023 శాసనసభ ఎలక్షన్స్ లో రావు పద్మారెడ్డి 30 వేల మార్క్ దాటింది. మొత్తంగా 30,826 ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచింది.కాగా పార్టీలో ఉన్న కొందరు నేతలు కూడా ఆమె ఓటమికి కారణమయ్యారనే టాక్ నడిచింది. అప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యేలంతా ఒక్కటయ్యారనే ప్రచారం జరుగుతోంది. ఆ తరువాత ఎంపీ ఎలక్షన్స్ జరగగా.. వరంగల్ ఎస్సీ రిజర్వ్ స్థానం కావడంతో బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన అరూరి రమేష్ కు పోటీ చేసే అవకాశం దక్కింది. ఎంపీ ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన కూడా మాజీల చెంతనే చేరాడనే ప్రచారం ఉంది.సంబరాలతో బయటపడ్డ విభేదాలుకాజీపేటలో నిర్మిస్తున్న వ్యాగన్ మ్యానుఫాక్షరింగ్ యూనిట్ ను కేంద్ర ప్రభుత్వం నవంబర్ 28న 'ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ'గా అప్ గ్రేడ్ చేసిన విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చిందన్న ఉద్దేశంతో 30వ తేదీన బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు జరిపేందుకు పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ నేతలకు కూడా సమాచారం ఇచ్చారు.ఇంతవరకు బాగానే ఉండగా.. పార్టీ జిల్లా అధ్యక్షురాలిని పక్కన పెట్టేసి 29వ తేదీనే ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన అరూరి రమేశ్, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, వన్నాల శ్రీరాములు, మాజీ మేయర్ రాజేశ్వరరావు, ఇతర నేతలంతా కోచ్ ఫ్యాక్టరీ నిర్మించనున్న అయోధ్యపురం వెళ్లారు.

# మాల మహానాడు సింహ గర్జనకు తరలి వెళ్లిన మాల నాయకులు

**మాల మహానాడు డివిజన్ ఉపాధ్యక్షులు ముత్యాల సాయిలు, మండల అధ్యక్షులు కొత్త గైని సాయిలు**



సంగారెడ్డి,కంగ్టి,డిసెంబర్ 01 :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలోని తడ్కల్ గ్రామం పరిధిలోని పరిసరాల గ్రామాల మాల నాయకులు ఆదివారం తడ్కల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి మాల మహానాడు సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని మాల సోదరులు వెనకబాటుకు కారణమైనారని అన్నారు.మాల సహోదరులకు తోటి సహోదరులుగా, కుటుంబ సభ్యులుగా, సోదర భావాన్ని పెంపొందిస్తూ ప్రతి ఒక్కరికి ప్రభుత్వపరంగా కానీ,సమాజపరంగా కానీ,ఎటువంటి అవంతరాలను ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరికి ముందుండి పరిష్కరించే దిశగా ప్రయత్నపూర్వకంగా ప్రయత్నం చేస్తానని అన్నారు.నేటి మాల మహానాడు సింహ గర్జనకు మా హక్కులను సాధించుకునే కొరకై మాల మహానాడు మహా సింహ గర్జనకు తరలి వెళుతున్నామని అన్నారు.మాలలకు లభించే హక్కులను హరింపజేయాలన్న దానిపై ఈరోజు సింహ గర్జనతో మొదలవుతున్న మహా ఉద్యమం అని అన్నారు. మాలల హక్కులను సాధించేంతవరకు విశ్రవింంచకుండా ఉద్యమాన్ని ముందుకు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖేడ్ డివిజన్ మాల మహానాడు అధ్యక్షులు విశ్వనాథ్,ఉపాధ్యక్షులు ముత్యాల సాయిలు, డివిజన్ సెక్రెటరీ గైని మారుతి,కంగ్టి మండల మాల మాలమహానాడు అధ్యక్షులు కొత్తగైని సాయిలు,అధ్యక్షులు సిదిద్రాం,తడ్కల్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భూమయ్య, మాల పెద్దలు జైపాల్, మంచేం దర్, శ్రీపతి,మాల సహోదరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన మావోయిస్టులు వీరే..!



ములుగు జిల్లా, ఏటూరు నాగారం: డిసెంబర్ 01ములుగు జిల్లా ఏటూరు నాగరం మండలం చల్పాక వద్ద జరిగిన పోలీసు ఎన్ కౌంటర్ ఆదివారం ఉదయం 5.30 గంటలకు జరిగిన చలపాక అటవీ ప్రాంతం, పిఎస్-ఏటూరునాగారం, ములుగు జిల్లా టీజీ గ్రేహౌండ్స్ కింది మావోయిస్టు లు మృతిచెందారు. 1) కుర్సం మంగు - భద్రు - పాపన్న, 35 సంవత్సరాలు, గుత్తికోయ, ఎన్ /ఓ చెరమంగి (వి ) బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్. టి ఎస్ సిఎమ్, సెక్రటరీ యెల్లందు నర్సంపేట ఏసీ , ఏకె -47 రైఫిల్2) ఏగోళపు మల్లయ్య ఏ మధు, డివిసిఎమ్ తండ్రి గట్టయ్య, వయస్సు: 43 సంవత్సరాలు, కులం: గౌడ్ (బీసీ ), ఎన్ /ఓ రాజాపూర్ (వి ), రామగిరి (ఎమ్ ), పెద్దపల్లి జిల్లా, తెలంగాణ. డి వీసీఎ మ్ , కార్యదర్శి ఏటూరునాగారం మహదేవ్‌పూర్ ఏసీ , ఏకె -47 రైఫిల్,3) ముస్సాకి దేవల్ - కరుణాకర్, ఏసీఎమ్ , 22 సంవత్సరాలు, గుత్తికోయ, ఎన్ /ఓ తంబేల్బట్టి (వ ), ఉసూర్ (ఎమ్ ), బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్.రైఫిల్.4) ముస్సాకి జమున, ఏసీఎమ్ , 23 సంవత్సరాలు, గుత్తికోయ, ఎన్ /ఓ పొరోవాడ (వ ), బైరామ్‌ఘర్5) జైసింగ్, పార్టీ సభ్యుడు, వయస్సు: 25 సంవత్సరాలు, ఎన్ /ఓ ఇంద్రావతి ప్రాంతం, .303 రైఫిల్.6) కిషోర్, పార్టీ సభ్యుడు, వయస్సు: 22 సంవత్సరాలు, ఎన్ /ఓ పాంపాడ్ (వ ), గంగులూరు పీఎస్ , బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్, ఇన్సాస్ రైఫిల్.7) కామేష్, పార్టీ సభ్యుడు, వయస్సు: 23 సంవత్సరాలు, ఎన్/ఓ మలంపెంట (వ ), ఉసూర్ పీఎస్ , బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్, ఎస్ బిబిఎల్ గన్.

# మాల మహానాడు సింహ గర్జనకు కదలి వెళ్ళిన కక్కారవాడ యువ నాయకులు



జరాసంగం,డిసెంబర్ 01, జరాసంగం మండలంలోని కక్కరవాడ గ్రామంలో మాల యువ నాయకులు, రాష్ట్ర మాలల నాయకులు తమ హక్కుల కాపాడుకోవడం నిమిత్తం హైదరాబాద్ లో మాల సింహ గర్జన పేరుతో సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభ విజయవంతం చేయడం నిమిత్తం తమ హక్కులను సాధించడం ,తమ వర్గం అన్ని విధాల రాజకీయ, ఆర్థిక మరియు సామాజిక రంగాలలో అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో మాల సింహ గర్జనకు వెళుతున్నట్లు గ్రామ మాల మహానాడు యువ నాయకులు తెలిపారు.ఉద్యమం ఇంతటితో పూర్తి కాదని మాల సహోదరులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే ల పోరాటం చేస్తామని కక్కరవాడ గ్రామ మాల నాయకులు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



ములుగు జిల్లా,ఏటూరు నాగారం మండలం డిసెంబర్.1
ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరియు ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగ జ్యోతి ,మాజీ గ్రంథాలయం చైర్మన్ పోరిక గోవింద నాయక్ చొరవతో ఏటూరు నాగరానికి చెందిన కొండగుర్ల ముత్తయ్య కి 27. వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ .బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి .పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా. సప్పిడి రాంనర్సయ్య.దన్నపునేని కిరణ్ కుమ్మరి చంద్రబాబు. జాడి బోజారావు. వావిలాల రాంబాబు. మెరుగు వెంకటేశ్వర్లు.గార ఆనందు బట్టు రమేష్. పాలకుర్తి విజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే నర్సింహయ్యకు నివాళులుఅర్పించిన మండలఅధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు



గుర్రంపోడు : డిసెంబర్01::నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నరసింహయ్య 4 వర్ధంతి సందర్భంగా నాగార్జునసాగర్ హిల్ కాలనీ నెహ్రూ పార్కులో వారి విగ్రహానికివి పూలమాల వేసి నివాళులర్పించినఆర్ఎస్ , గుర్రంపోడ్ మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచతిరుపతి రావు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి సిరాజ్,వనమాల మహేందర్, ఆవుల కృష్ణ యాదవ్, కొండ్రపల్లి గిరి,ముడుపు ఈదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ శాఖ స్వయం సేవకులకు బిస్కెట్ల పంపిణీ



మద్నూర్: డిసెంబర్ 01, కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో భగత్ సింగ్ శాఖ స్వయం సేవకులకు అనురాసనం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆదివారం రోజున ఆ చిన్నారి విద్యార్థులకు బండి వార్ దత్తు బిస్కెట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్ సక్కర్లవార్,బోసివార్ ప్రకాష్, ఎక్స్ ఆర్మీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కొప్పోలు గ్రామంలో ఘనంగా పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి



గుర్రంపోడు : డిసెంబర్:01 :తెలంగాణ మలిదశ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి సందర్భంగా, కొప్పోలు గ్రామ ంలోని ముదిరాజ్ దిమ్మ దగ్గర, ముదిరాజ్ యువత ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించి, ఆయన ఆత్మ త్యాగాన్ని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ చైర్మన్ బైరవోని నగేష్ ముదిరాజ్, తూటిపల్లి యాదయ్య, కొత్ర సత్తయ్య, భైరవని గణేష్, తూటిపల్లి రామకృష్ణ, చిలుముల మణి, భైరవని నవీన్, శ్రీహరి, వెంకన్న, మల్లయ్య,అంజి, నితిన్, అజయ్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి

**మండల విద్యాశాఖాధికారి బైరి సరళ**



చెన్నారావుపేట,1 డిసెంబర్ వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థులకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఈ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు,మండల విద్యాశాఖాధికారి బైరి సరళ ఆధ్వర్యంలో నిర్వహించారు.5వ తరగతి నుండి 7 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు భారతదేశ అభివృద్ధిలో రైతుల పాత్ర, అలాగే 8,9,10 చదువుతున్న విద్యార్థులు నీవు ముఖ్యమంత్రి అయితే ఏమి చేస్తావు అనే అంశాలపై విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎం.ఈ.ఓ సరళ మాట్లాడుతూ:విద్యార్థులు పోటీ పరీక్షలలో పాల్గొని పోటీ తత్వాన్ని పెంచుకోవాలని,ఇలాంటి పోటీ పరీక్షలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.మండల స్థాయి పోటీల్లో విజేతలు అయిన వారు జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి 6వ తరగతి నుండి ఆర్.కిశోర్ హైస్కూల్ ఉప్పరపల్లి, ద్వితీయ బహుమతి బి.మోక్ష 7వ తరగతి కె.జి.బి.వి చెన్నారావుపేట, సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి ఆర్.కీర్తన 9వతరగతి ఉప్పరపల్లి హైస్కూల్, ద్వితీయ బహుమతి డి.స్వాతి 10వ తరగతి కె.జి.బి.వి చెన్నారావుపేట పాఠశాలల విద్యార్థులు బహుమతులు గెలుపొందారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, శౌరీలు, పల్లవి, మంజుల మరియు ఎం.ఆర్.సి. సిబ్బంది స్వప్న, అశోక్, యాదగిరి, సీఆర్పీలు సంపత్, బాలు, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పిజి ఇండస్ట్రీ ఇండయన్ హెచ్పి,భారత్ గ్యాస్ వారి ఆధ్వర్యంలో మన వంటగది మన బాధ్యత

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న విద్యాధి కార్యాలయ అధికారి ఉదయ్ ఎస్ఓ సుధాలి**




సిర్పూర్ టౌన్ డిసెంబర్ 1కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో ఎల్పిజి ఇండస్ట్రీ ఇండియన్, హెచ్పీ, భారత్ గ్యాస్ వారి ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న మన వంటగది మన బాధ్యత కార్యక్ర మంలో భాగంగా జిల్లాలోని ఇండియన్ ఆయిల్,హెచ్పి,భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు రాజేష్ అగర్వాల్,శివాజీ,శ్రీసాయి జానకిరామ్,మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్,విజయ్ సింగ్, తిలావత్, సుమిత్,శ్రీ బాలాజీ గ్యాస్ ఏజెన్సీలతో కలసి తెలం గాణ రాష్ట్ర 001, నియో జకవర్గ సిర్పూర్ టౌన్ లోహెచ్పి సెల్ డిస్ట్రిబ్యూటర్ మిత్ర మొహమ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన మన వంటగది మన బాధ్యత కార్య క్రమానికి డిఈఓ కార్యాలయ అధికారి ఉదయ్, కేజీబీవీ ఎస్.ఓ,సుధా ముఖ్య అతిథిగా పాల్గొని మన వంటగది మన బాధ్యత కార్యక్రమంలో 7 టీంలతో నిర్వహించిన వంట కార్య క్రమంలో మంచి వంటలు చేసిన జట్లలకు ఫస్ట్ ప్రైజ్ పైడి జయమాలకు బిగ్ మిక్సీ,దామరపల్లి సుధాకు రెండవ బహుమతి గ్రైం డర్,తంగడిపల్లి స్వాతి కు మూడో బహుమతి మి వీరితోపాటు వంటకా లలో పాల్గొన్న 50 మంది మహిళ లకు,చిన్న అమ్మా యిలను కూడా గ్యాస్ కు సంబంధించిన వస్తువులు అప్రాన్,టిఫిన్ బాక్స్,లైట ర్స్ అందజేశారు.కార్యక్ర మంలో పాల్గొన్న మహిళ లకు వంటకా లపై, గ్యాస్ వాడకంపై అవగా హన కల్పించిన డెలివరీ బాయ్ లకు వాటర్ బాటిల్స్,థర్మా స్ అందజేశారు.అనంతరం ముఖ్య అతిథిగా వచ్చిన వారితో పాటు,రాష్ట్రంలో నే అందరికంటే ఎక్కువ కార్యక్రమాలు నిర్వహిస్తు న్న హెచ్పీ గ్యాస్ మిత్ర,డిస్ట్రిబ్యూటర్ డీలర్, మహ మ్మద్ ఖుర్షీద్ హుస్సేన్ కు జిల్లా వ్యాప్తంగా వచ్చిన డిస్ట్రిబ్యూటర్లు ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం కార్యక్రమానికి వచ్చిన అతిథులతోపాటు మహిళలందరికీ మధ్యా హ్న భోజనం ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమంలో మండ లంలోని మహిళలు యువకులు గ్రామ స్తులుతదితరులు పాల్గొన్నారు.

# బెజ్జూర్ మండలకేంద్రంలోని ఆదివాసీ భవనంలో, టైగర్ కారి డార్,టైగర్ జోన్ పులులనుండి ఆదివాసులకు, ప్రజలకు రక్షణ కల్పించాలని సమావేశం

**పులి దాడిలో మృతి చెందిన వారికి 20లక్షలు, 5ఎకరాలు భూమి, ఒక ఉద్యోగం, ఇల్లు ఇవ్వాలని డిమాండ్ గొండ్వాన్, ఆదివాసీ కోయ సంఘము అధ్యక్షులఆధ్వర్యంలో**



బెజ్జూర్ :డిసెంబర్ 01,:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలకేంద్రంలోని ఆదివాసీ భవనంలో గొండ్వాన్, ఆదివాసీ కోయ సంఘముజిల్లా అధ్యక్షులు చిన్నయ్య ఆధ్వర్యంలో టైగర్ కారి డార్, మరియు పులులనుండి ఆదివాసులకు, ప్రజలకు రక్షణ కల్పించాలని మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూమనుషుల కంటే జంతువుల మీద ప్రేమ చూపిస్తున్న అటవీ అధికారులనిర్లక్షంతో పులులు మనుషులపై దాడీ చేసిన పట్టించుకోవడం లేదని పులి ఒకచోట దాడి చేస్తే వేరేచోట పోయి గలింపు చేస్తున్నారని, అటవీ అధికారులు, బోనులు ఏర్పాటు చేసి బందించాలని ప్రజల ప్రాణాలు కాపాడాలి. పులి దాడులలో యువతి మృతికి పూర్తి బాధ్యత కాంగ్రెస్, బీజేపీ పాలకులే అని ఆగ్రహం వ్యక్తం చేసారు.కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానం కాగజ్ నగర్ మండలం లో యువతి పులి దాడిలో మృతి చెందింది. షెడ్యూల్డ్ -5ప్రకారం ఆదివాసీ ప్రాంతాలను ఆదివాసులను గెంటేసేందుకు దేశ వ్యాప్తంగా టైగర్ జోన్, టైగర్ కారిడా ర్ నేషనల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగానే 2024ఆగష్టునెలలోకొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో వైల్డ్ లైఫ్ బోర్డులు ఏర్పాటు చేసారు. టైగర్ కారిడా ర్ పేరుతొ పులులను పెంచుతూ అమాయక ప్రజల ప్రాణాలను తీస్తున్నాయి. పులులసంరక్షణ పేరుతో ప్రజలను బయ బ్రాంతులకు గురి చేసి ఆదివాసీ ప్రాంతాలను ఖాళీ చేయించాలని ప్రజలను నిర్వాసితులు గా మార్చుకోవాలనే టైగర్ కారిడా ర్ ఏర్పాటులో దాగుందనే సిర్పూర్ నియోజకవర్గం ప్రజలు గమనించాలి. టైగర్ కారిడా ర్ వ్యతిరేకంగాప్రతి ఒక్కరు పోరాడాలని అధ్యక్షులు చిన్నయ్య పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమం లో మధుకర్, ప్రధాన కార్యదర్శి, కోరిత తిరుపతి, మండలం అధ్యక్షులు,సిడెం సాకారం..జిల్లా అంబేద్కర్ యువజన అధ్యక్షులు కోట సతీష్, సాయి క్రిష్ణ, పోరశెట్టి నీకేష్, విష్ణు,సుభాష్, నగేష్,సిడెం, రాజన్న, కమలకార్, ప్రభాకర్, దుర్గం చెర్రీ. తదితరులు పాల్గొన్నారు

# లింగాల దివ్యను సన్మానం చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ టీం సభ్యులు

**● దివ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్**

తొర్రూర్ డిసెంబర్ 01: దివ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళపెల్లి హుస్సేన్ అన్నారు. ఆదివారం అమ్మపురం గ్రామంలో లింగాల దివ్య,తల్లిదండ్రులు శంకర్, రేణుక,దంపతులకు జన్మించిన దివ్యను నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా, జాతీయ అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్,టీం సభ్యులు కలిసి వారి స్వగృహంలో సన్మానించి స్వీట్ తినిపించడం జరిగింది, ఈ సందర్భంగా అధ్యక్షులు మంగళపెల్లి హుస్సేన్ మాట్లాడుతూ.డిఆర్ఎస్ కాలేజీ పత్తేపురంలో డీఈడీ పూర్తి చేసి తర్వాత కోచింగ్ తీసుకొని ఏఆర్ కానిస్టేబుల్ గా 2023 ఎగ్జామినేషన్లో ఉత్తీర్ణత సాధించింది 2024లో ఫిబ్రవరిలో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అవడంతో పాటు ట్రైనింగ్ కూడా కంప్లీట్ చేసుకుని ఉద్యోగాలలో పనిచేస్తున్న దివ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు.ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రాష్ట్ర ట్రెజరర్ శ్రీరామ్ నవీన్, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ ధర్మేశ్వరరావు,

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా కొత్త ప్రకాశ్



కరీంనగర్ జిల్లా లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా సీనియర్ న్యాయవాది కొత్త ప్రకాశ్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆదివారము ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో బార్ అసోసియేషన్ ట్రెజరర్ గా, సీనియర్ ఇ సి మెంబెర్ గా, సెక్రటరీ గా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లే పెల్లి లక్ష్మయ్య, కాంగ్రెస్ భాద్యులు భూక్య రజనీష్, ఆర్ దేవేందర్ రెడ్డి, శ్రీరాముల కిషన్ , ఆర్ ప్రభాకర్, పంజల కుమార స్వామి లకు ఈ సంధర్భంగా ప్రకాశ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రకాశ్ నియామకంలో పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫివి రాజ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు జనార్దన్ గౌడ్, డివి రమణ, శ్రీనివాస్ గౌడ్, విలాస్ రావ్, పర్శురాములు, నర్సింహా రెడ్డి లు అభినందలు తెలిపారు.

# వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వ హామీలో భాగంగా 12000 వెంటనే ఇవ్వాలి

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ.**



**సంగారెడ్డి :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కేవల్ కిషన్ భవన్ లో నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బి.రామచందర్,ఎం. నర్సిములు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడినటువంటి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలు వెంటనే అమలు చేయాలని అన్నారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయల హామీని అమలుచేసి మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వ భూములు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నిరంతరం పోరాడుతున్న సిపిఎం ను ఆదరించాలని,ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడంలో కీలకపాత్ర వహించిన సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభల జయప్రదానికి కూలీలందరూ ఆర్థిక సహకారాన్ని అందించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.ఏ షోబు, జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, సుజాత,ఎం రాజు, షబానా, నర్సింలు, శేఖర్, జి రాజు, మమత తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసీ పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లిస్తేనే సర్వే చేస్తాం

**-సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు**




**సంగారెడ్డి :** ఆశా యూనియన్ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం సంగారెడ్డి లోని సుందరయ్య భవన్లో జరిగింది ఈ సందర్భంగా జి సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 2 నుండి లెప్రసీ సర్వే చేయాలని ఆశలకు అధికారులు చెబుతున్నారని గతం రెండు సంవత్సరాల నుండి సర్వే చేసిన డబ్బులు ఇప్పటి వరకు చెల్లించకుంటే ఎలా చేస్తామని ప్రశ్నించారు రెండు సంవత్సరాల సర్వే డబ్బులు రిలీజ్ చేస్తేనే సర్వే చేస్తామని లేకుంటే లేప్రోసి ఆర్ఐ సర్వేలు చేయమని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే లెప్రసీ పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించాలని ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి యశోద నాయకులు ప్రశాంతి లక్ష్మి శిరీష గంగ శశికళ లక్ష్మీనరసమ్మ హైమావతి వైష్ణవి లావణ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బ్రాహ్మణ సంఘ వనభోజనా కార్యక్రమం



**పటాన్ చెరు :** రామచంద్రపురం మండలం బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు అన్నాజీ ఆధ్వర్యంలో బీరంగూడ గుట్టపై శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం కార్తీకమాస వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం రుద్రాభిషేకం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు.

చిన్నారులతో సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అఖిలభారత బ్రాహ్మణ ఫ్రేడరేషన్ ఉపాధ్యక్షురాలు శశిరేఖ కులకర్ణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రాహ్మణ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. బ్రాహ్మణులు ఐక్యతగా ఉండి ఒకరినొకరు సహాయంగా ఉండి సహాయ సహకారాలు అందించుకోవాలని కోరారు. అందరం ఐక్యంగా ఉన్నప్పుడే మన హక్కులను సాధించగలుగుతామని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వాలు బ్రాహ్మణ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శేషాద్రి కుమార్, ప్రధాన కార్యదర్శి శేఖర్ శర్మ, కోశాధికారి మూర్తి, సహ అధ్యక్షులు రాజేశ్వరి శర్మ, సంయుక్త కార్యదర్శి వంశీకృష్ణ, ఉపాధ్యక్షులు ఫణి శర్మ, అనిల్ శర్మ, చంద్రబాబు, మాజీ గౌరవ అధ్యక్షులు వెంకటరమణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అదానీ స్కామ్‌పై జేపీసీ వేయాలి

## ప్రజా సమస్యల్ని చర్చించేపార్లమెంట్

**సంగారెడ్డి :** పార్లమెంట్‌లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా డా కేంద్రంలోఁ బీజేపీ ప్రభుత్వం ఇష్టపడట్లేదు. అదానీ ముడుపులు కఁంభకోణంపై జాయింట్ పార్లమెంట్ కమిటీ (జేపీసీ) వేయాలి. మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లకఁ బాధ్యుల్కైన ఆ రాష్ట్ర సీఎంపై చర్యలు తీసుకోవాలి. మరో పక్క దేశంలో పలు చోట్ల మసీదుల కింద దేవాలయాలున్నాయనే నెపంతో అల్లర్లు సృష్టిస్తున్నారు. మహారాష్ట్రలో ఎన్నికల్లో చట్ట ఉల్లంఘన జరిగింది. ఇలాంటి మౌళికమైన అంశాలపైన పార్లమెంట్‌లో చర్చ జరపాలఁ ప్రతిపక్షాలు పట్టుపడితే మోడీ ప్రభుత్వం తప్పిదాలను కప్పిపిచ్చుకఁందుకఁ ప్రయత్నిస్తుంది" అఁ సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. సీపీఐఎం ఆధ్వర్యంలో సంగారెడ్డిలోఁ కేవల్ కిషన్ భవన్‌లో "మతోన్మాదం సవాళ్లు%-%రాజ్యాంగ హక్కఁల పరిరక్షణ" అనే అంశంపై ఆదివారం సెమినార్ ఁర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశం ఁర్వహించి మాట్లాడారు. గత నెల 26న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశంలో దేశంలోఁ ప్రధాన సమస్యలపై చర్చించాలఁ ప్రతిపక్షాలు పట్టు పట్టాయన్నారు. మోడీ నాయత్వంలో ఉన్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం మాత్రం విపక్షాల మాటను దాటవేస్తూ చర్చకఁ సిద్ధపడలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన సెకిఁ అడ్డంపెట్టుకఁ ఆయా రాష్ట్రాలతో ఎక్కఁవ ఖరీదుకఁ విద్యుత్ ఒప్పందాలు చేసుకఁ వేల కోట్ల అవినీతికి పాల్పడిన అదానీ కఁంభకోణంపై జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలఁ విపక్షాలు డిమాండ్ చేసినా కేంద్రం పట్టించుకోలేదన్నారు. కేంద్రంలోఁ పెద్దల జోక్యంతోనే ఈ ఒప్పందాలు జరిగాయన్నారు. ఐదు రాష్ట్రాల్లోఁ రాజకీయ నేతలకఁ రూ.2029 కోట్ల ముడుపులు ముట్టజెప్పినట్లు అదానీ బ్రదర్స్ రాసుకఁన్న పత్రాల్లో తేలిందఁ గుర్తు చేశారు. ఇంత పెద్ద కఁంభకోణాఁకి పాల్పడిన అదానీఁ కాపాడడం కోసమే కేంద్ర ప్రభుత్వం, ప్రధాఁ మోడీ, హెూంమంత్రి పార్లమెంట్‌లో వాస్తవాలు చర్చకఁ రాకఁండా చూస్తున్నారన్నారు. మణిపూర్ అల్లర్లను ప్రేరేపిస్తున్న ఆ రాష్ట్ర సీఎంను రక్షించడం తప్ప అల్లర్లను ఆపేందుకఁ కేంద్రం ఏలాంటి జోక్యం చేసుకోలేదన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్ల పరిణామాలకఁ కారణమైన బీజేపీ తీరు ఉగ్రవాదులకఁ ఊతమిచ్చేలా ఉందఁ, ఇది దేశ ఉఁకికే ప్రమాదమన్నారు. మణిపూర్ ఘటనలపై మోడీ స్పంచించకపోవడం, సందర్శించకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. దేశంలో పలు ప్రాంతాల్లో మసీదుల కింద దేవాలయాలున్నాయనే నెపంతో అల్లర్లు సృష్టించేందుకఁ బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. షాహి జామా మసీదు సర్వే సందర్భంగా జరిగిన హింసలో ఐదురుగు మరణించారన్నారు. బాబ్రీ మసీదు%-%రామాయం తీర్పు సందర్భంగా సుప్రీం కోర్టు పేర్కొన్న కీలకాంశాలను ఉల్లంఘిస్తున్న పరిస్థితి ఉందన్నారు. 1947 నాటి ప్రార్ధనా మందిరాలేవైనా వాటిఁ యదాతద స్థితిలోనే కొనసాగించాలఁ, ఏలాంటి కూల్చివేతలు చేపట్టకూడదఁ సుప్రీం కోర్టు తేల్చి చెప్పినా దేశంలో మళ్లీ మసీదుల కింద దేవాలయాలున్నాయంటూ గొడవలు సృష్టిస్తున్నారన్నారు. అదే విధంగా మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో చట్ట ఉల్లంఘనలు చోటు చేసుకఁన్నాయనే వాదనలున్నాయి. సాయంత్రం 5 గంటల తర్వాత 55 లక్షలకఁ పైగా ఓట్లు నమోదు కావడమనేది అసాధారణమైన పరిణమమఁ, ఇందులో ఏమైన చట్ట ఉల్లంఘన జరిగిందా అనేది ఎన్నికల కమిషన్ ఁగ్గ తేల్చాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఐదు మౌళిక హక్కఁల్ని కాలరాసేందుకఁ మతోన్మాద, కార్పొరేట్ శక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు. ప్రజాస్వామ్యం, లౌకిక విదానం, సామాజిక న్యాయం, సమాఖ్య వాదం, సోషలిజం అనే అంశాలు రాజ్యాంగంలో చేర్చబడ్డాయన్నారు. వీటిఁ పూర్తిగా ఁర్వీర్యం చేయాలఁ కేంద్రంలోఁ బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు.




### రాహుల్ విమర్శల వల్లనే అదానీ ఆఫర్ వాపస్

కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అదానీపై తీవ్ర విమర్శలు చేస్తున్న ఒదున్నే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అదానీ కంపెనీ నుంచి రూ.100 కోట్ల ఆఫర్‌ను వాపస్ చేసి ఉంటారఁ రాఘవులు అన్నారు. స్కిల్ యూరివర్సిటీకి అదానీ ఇచ్చిన వంద కోట్లను వాపస్ ఇవ్వడమే కాకఁండా చేసుకఁన్న పలు ఒప్పందాలు ఏమయ్యాయఁ ప్రశ్నించారు. అదానీ తెలంగాణలో డ్రోన్‌లను తయారు చేసి మారణహెూమం సృష్టిస్తున్నపరిస్థితులున్నా యన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పండగ పేరిట సభలు జరపడమే కాకఁండా సంపదను సృష్టిస్తున్న కోట్లాది మంది కార్మికఁల గురించి కూడా ఆలోచించాలన్నారు. కార్మికఁలకఁ కనీస వేతనాలు, సంక్షేమ పథ కాలు, చట్టాల ఉల్లంఘన వంటి అంశాలపై దృష్టి సారించాలఁ సీపీఐఎం కోరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గలచర్ల భూ సేకర ణను రద్దు చేయడం రైతుల పోరాట తెగువ సాధించిన విజ యమన్నారు. సీపీఐఎంను అక్కడికి పోకఁండా అడ్డుకఁంటే జైళ్లకైనా పోయేవాళ్లం తప్ప వెనకఁ తగ్గేద్ది ఎర్రజెండా కాదన్నారు. ఫార్మా కంపెనీ కాలుష్య సమస్యతో రైతులు వ్యతిరేకించట్లేదఁ, జీవనాధారమైన భూమి కీలకంగా బావించి పోరాడుతున్నారన్నారు. ఇదనాల్ కంపెనీ ఉపసంహరణ కూడా రైతులు పోరాటం వల్లనే సాధ్యపడిరదన్నారు. ఈ సమావేశంలో సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య, అతిమేల మాణిక్ ఉన్నారు.

# తెల్లాపూర్ నైబర్హుడ్ ఆధ్వర్యంలో ఘనంగా వనభోజన కార్యక్రమం







**పటాన్ చెరు :** తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తెల్లాపూర్ లోని కొల్లూరు మామిడి తోటలో ఘనంగా కార్తీక మాస వనభోజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 50 కాలనీకి చెందిన వెయ్యి మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూసిరి చెట్టుకు, తులసి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపూజ, శ్రీ లక్ష్మీ నారాయణ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర గారి రమణ మాట్లాడుతూ కార్తీక మాసంలో వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుని పది తరాల వారికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందులో భాగంగా ప్రతి ఏటా తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వన భోజన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఒక పండగ ఎలా జరగడం ఎంతో సంతోషంగా ఉందని వివరించారు.

# మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు పల్నాటి నర్సింహా గౌడ్ తొలగింపు

**సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు అందోల్ మండల్ అన్న సాగర్ ( జోగిపేట్ ) గ్రామానికి చెందిన పల్నాటి నర్సింహా గౌడ్ మోకుదెబ్బ జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగించడం జరిగిందని మొక్కు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. నరసింహా గౌడ్ తమ సంఘానికి జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతూ అప్కారీ అధికారులతో పాటు కోపరేటివ్ ఇన్స్పెక్టర్ తో కుమ్మక్కై గౌడకుల వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ... గౌడకులస్తులను సొసైటీలో లేకుంట చేస్తూ ఇతర కులస్తులను, కల్లు గీత వృత్తి రాని వాళ్ళను వృత్తి తో ఎలాంటి సంబంధం లేని వారిని టి సి ఎస్ అన్న సాగర్ లో సభ్యత్వం కల్పిస్తూ గౌడ కులస్తులను వేధింపులకు గురించేయడం తో పల్నాటి నర్సింహా గౌడ్ ను జిల్లా అధ్యక్షులు పదవి నుండి, సాధారణ సభ్యత్వం నుండి తొలగించడం జరుగుతుందన్నారు.
డిసెంబర్ 1 నుండి మోకుదెబ్బ కు పల్నాటి నర్సింహా గౌడ్ కు ఎలాంటి సంభంధం లేదనీ దీనిని జిల్లా గౌడ కులస్తులు గుర్తి %శీ%చాలని కోరారు.
అధికలంచాలు తీసుకోని గౌడకులస్తులను తొలగించి కల్లుగీత వృత్తి తో ఎలాంటి సంబంధం లేని ఇతర కులస్తులంతో నూతనంగా అన్న సాగర్ %ుజూ% ను ఏర్పాటు చేసిన అబ్కారి %జూ% సంగారెడ్డి, %జ×% జోగిపేట్, కోపరేటివ్ ఇన్స్పెక్టర్ సంగారెడ్డి లను వెంటనే సస్పెండ్ చేసి బినామి అన్న సాగర్ %ుజూ% ను రద్దు చేసి అర్హులైన గౌడ కులస్తులకు %ుఖీ% లైసెన్స్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు బినామి %ుజూ% ను రద్దుచేసి అర్హులైన గౌడ కులస్తులకు %ుఖీ% లైసెన్స్ లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ బినామీవిషయం అబ్కారి శాఖ మంత్రికీ, రాష్ట్ర అబ్కారి కమిషనర్ కు పిర్యాదు చేయడం జరుగుతుంది అన్నారు.

# మాలల సింహగర్జన బహిరంగ సభకు వెళ్లిన మాల మహానాడు జిల్లా శ్రేణులు

**తొర్రూర్, డిసెంబర్1:** మాలల సింహగర్జన బహిరంగ సభకు ఆదివారం మాలమహానాడు మహబూబాబాద్ జిల్లా శ్రేణులు భారీగా బయలుదేరి వెళ్ళారు.తొర్రూర్ అంబేద్కర్ సెంటర్ లో మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా మాలమహానాడు అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్, రాష్ట్ర నాయకులు గుండాల బిక్షం,మాల జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు చంద శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎనమాల రాకేష్,తొర్రూర్ టౌన్ అధ్యక్షులు గార అనిల్,జిల్లా మండల నాయకులు, పాల్గొన్నారు.

# ఘనంగా పోలీస్ కృష్ణయ్య వర్ధంతి వేడుకలు

**గణపురం:** తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు స్వరాష్ట్ర సాధనలో ఆత్మ బలిదానం చేసుకున్న తొలి అమరుడు పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతిని మండల కేంద్రంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ చాడ కిష్ట స్వామి గణపురం మత్స్యశాఖ చైర్మన్ మలవేణి రాజు మాజీ చైర్మన్ మునిగాల రమేష్ మత్స్యశాఖ కార్యదర్శి కొంతం గణపతి ముదిరాజ్ నాయకులు పరిషబోయిన రాజయ్య బోళ్ల బాలకృష్ణ ఒద్దుల రాందాసు తేలు రామ్ చందర్ పెండ్యాల రవి బోళ్ల లింగయ్య లు పాల్గొన్నారు.

# సత్యభామసమేత వేణుగోపాల స్వామి ఆలయం ప్రత్యేకత

లోకంలో దీపాలకాంతులు వెలగడానికి దుష్టసంహారం రూపంలో చీకట్లు పారదోలే గొప్ప ప్రయత్నం జరిగింది. ఆ ప్రయత్నంలో ప్రధాన భూమిక సత్యభామదే. అందుకే... దీపావళి పండుగలో ప్రధాన పాత్ర సత్యభామదే. ఈ కథనంలో కృష్ణుది సపోర్టింగ్ పాత్ర మాత్రమే. నరకాసుర వధ జరిగిన సందర్భాన్ని పురస్కరించుకుని దీపకాంతులతో ఆనందంగా నిర్వహించుకునే ఈ వేడుక అందరికీ తెలిసిందే. అయితే అంత గొప్ప మహిళకు ఆలయం ఎక్కడైనా ఉందా?... ఉంది.



కార్వేటి నగరం ఆలయ ముఖద్వారం

అనంతపురం జిల్లా మడకశిర సమీపాన కృష్ణుని విగ్రహంతోపాటు సత్యభామ విగ్రహం కూడా ఉంది. ఇక్కడ కృష్ణాష్టమి వేడుకల కంటే మిన్నగా దీపావళి వేడుకలు జరుగుతాయి. అలాగే చిత్తూరు జిల్లా కార్వేటి నగరంలో కృష్ణుడితోపాటు సత్యభామ పూజలందుకుంటోంది. ధీర వనిత సత్యభామను పూజలందుకునే పౌరాణిక పాత్రగా గౌరవించింది మన సంస్కృతి. ఈ పండుగలో సత్యభామది నాయిక పాత్ర అయితే ప్రతినాయక పాత్ర నరకాసురుడిది. నరకాసురుడికి ఆలయం లేదు కానీ, అస్సాంలో నరకాసురుడు కట్టించిన ఆలయం ఉంది. అది గువాహటిలోని కామాఖ్య ఆలయం. చిత్తూరు జిల్లా, కార్వేటి నగరంలో సత్యభామసమేత వేణుగోపాల స్వామి ఆలయానికి ఓ విశిష్టత ఉంది. తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారితో పూజ లందుకొంటున్న రుక్మిణి, సత్యభామ, వేణుగోపాలస్వామి మూర్తులను కార్వేటి నగరానికి తెప్పించి వైఖానసులచే ప్రతిష్టించినట్లు పురాణ కథనం. ఆకాశరాజు వంశానికి చెందిన నారాయణరాజుకు సంతానం లేకపోవడంతో తపస్సు చేసినట్లు, అదే వంశానికి చెందిన వెంకట పెరుమాళ రాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం. ఈ ఆలయంలో శిల్పనైపుణ్యం అద్భుతంగా ఉంటుంది. ఆలయంలో



రాణి మహల్

మకరతోరణం, రుక్మిణి, సత్యభామ సమేత వేణుగో పాలస్వామి విగ్రహాలను ఏకశిలతో రూపొందించడం విశేషం. గాలి గోపురానికి ఎదురుగా ఉన్న 105 అడుగుల ధ్వజస్తంభం ఏకశిల నిర్మితం.

### 14 ఎకరాల పుష్కరిణి

ఈ ప్రాంతాన్ని 19వ శతాబ్దంలో తీవ్రమైన కరువుపీడించింది. అప్పుడు ప్రజలను కాపాడేందుకు కార్వేటినగరం సంస్థానధీశుడు వెంకట పెరుమాళ్ రాజు 14 ఎకరాల విస్తీర్ణంలో స్కంధపుష్కరిణిని నిర్మించాడు. ఏ దిక్కు నుంచి చూసినా నీటి మట్టం సమాంతరంగా కనిపించడం దీని



స్కంద పుష్కరిణి

నిర్మాణ విశిష్టత. పుష్కరిణి మెట్ల మీద దేవతామూర్తులు, సర్పాలు, శృంగార శిల్పాలు నాటి శిల్పకళకు ప్రతిబింబిస్తున్నాయి. పుష్కరిణి కోసం పని చేసిన వారికి వెంకట పెరుమాళ్ రాజు స్వయంగా దోసిళ్లతో నాణేలను ఇచ్చారని స్థానిక కథనం. ఇక్కడి చెరువుకు ఓ ప్రత్యేకత ఉంది. ఈ చెరువు నుంచి ఏడు బావులకు నీరు సరఫరా అవుతుంది. ఏడు బావుల నుంచి స్కంద పుష్కరిణికి చేరుతుంది. కార్వేటి నగరంలో చూసి తీరాల్సిన మరో నిర్మాణం రాణి మహల్ (అద్దాల మహల్). ఈ మహల్ నిర్మాణంలో కోడిగుడ్డు సొన ఉపయోగించిన కారణంగా



రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల ఆలయం

ఇప్పటికీ పటిష్టంగా ఉండడంతోపాటు నీటితో తుడిస్తే గోడలు అద్దంలా మెరుస్తుంటాయి. అందుకే దీనికి అద్దాల మహల్ అనే పేరు వచ్చింది. ఏపీ టూరిజం నిర్వహించే ప్యాకేజ్ టూర్‌లో తిరుమలతోపాటు చంద్రగిరి, నారాయణవనం, నాగులాపురం, కార్వేటి నగరం ఉంటాయి.



ఏకశిల ధ్వజస్తంభం

## బరువు తగ్గాలని బ్రేక్‌ఫాస్ట్ మానేస్తున్నారా.. అయితే..

*ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంతోపాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు తలెత్తే ప్రమాదం తగ్గుతుంది. అధిక బరువు... టైప్ 2 డయాబెటిస్, కొన్ని క్యాన్సర్లు, గుండె జబ్బులు వంటి అనారోగ్య పరిస్థితులకు దారితీస్తుంది.*




అలాగే, తక్కువ బరువు ఉండటం కూడా ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకోవడం తగినంత బరువుతో ఆరోగ్యకరంగా జీవించడానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను ఎంత చిన్న వయసులో ఆరంభిస్తే అంత మంచిది. అయితే, అలా ఆరంభించలేకపోయినందుకు విచారించవద్దు. మీరు ఇప్పుడు నలభైలలో ఉన్నారనుకోండి, ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను, జీవన శైలిని ఇప్పటినుంచి ఆరంభించినా, కనీసం అయిదారేళ్లకుపైగా జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చు. అదే అరవైలలో అయితే నాలుగయిదేళ్లు అదనంగా ఆరోగ్యకరంగా జీవించవచ్చు. అన్నిటికన్నా ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయం ఆరోగ్యకరమైన ఆహారంతోపాటు ఆరోగ్యకరమైన ఆలోచనలు కూడా అలవరచుకోవాలి. సానుకూలమైన ఆలోచనలు, స్వచ్ఛమైన గాలి, నీరు, వాతావరణం కూడా అవసరం. కనీసం ఇప్పుడైనా, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటే జీవిత కాలాన్ని పొడిగించుకుని ఆరోగ్యంగా... ఆనందంగా జీవించవచ్చు.

అల్పాహారం మానద్దు కొంతమంది అల్పాహారం తినడం తగ్గిస్తే బరువు తగ్గుతామని భావిస్తారు. కానీ ఫైబర్ అధికంగా ఉండే ఆరోగ్యకరమైన అల్పాహారం సమతుల్య ఆహారంలో భాగం అవుతుంది. మంచి ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను పొందడానికి సహాయపడుతుంది కాబట్టి బ్రేక్‌ఫాస్ట్‌కు బ్రేక్ వేయకూడదు.

తక్కువ ఉప్పు... తక్కువ ముప్పు! ఎక్కువ ఉప్పు తినడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. అధిక రక్తపోటు గుండె వ్యాధులకు దారితీస్తుంది కాబట్టి రుచి కోసం అదనపు ఉప్పును తీసుకోవడం తగ్గించాలి.

## ఈ నౌకకు ఇంధనం అక్కరలేదట! కేవలం గాలితోనే...

చిన్న చిన్న పడవలైతే గాలివాలుకు అలా ముందుకు సాగిపోతాయి గాని, భారీ నౌకలు సముద్రంలో ముందుకు సాగాలంటే ఇంధనం కావాలి కదా! కేవలం గాలితో ఇంత పెద్ద నౌక సముద్రంలో ఎలా ప్రయాణం సాగించగలుగుతుందనేగా మీ అనుమానం? ఇందులో అణుమాత్రమైనా అనుమానానికి ఆస్కారం లేదు. ఫొటోలో కనిపిస్తున్న ఈ నౌక పూర్తిగా గాలి ఆధారంగానే నడుస్తుంది. కెనడాకు చెందిన 'కేఫ్ విలియమ్' తన అంతర్జాతీయ కాఫీ రవాణా కోసం ప్రత్యేకంగా తయారు చేయించుకున్న ఈ నౌక పూర్తిగా పవనశక్తినే ఇంధనంగా మార్చుకుని, సముద్రంలో ప్రయాణిస్తుంది. 'కేఫ్ విలియమ్' కోసం 'సెయిల్ కార్గో' సంస్థ ఈ నౌకను ప్రత్యేకంగా రూపొందించింది. ఈ నౌక 2023లో తొలి సముద్రయానం చేయనుంది.




## ప్రకృతే నేస్తం.. ప్రకృతే పరమాత్మ..!

చిన్న..చిన్న మొక్కలే ఓ పెద్ద వనం అవుతుంది. మనం నాటిన మొక్కే మనకు నీడను ఇస్తుంది, ప్రాణ వాయువు ఇస్తుంది. మానవ జీవితంలో మనం చేయాల్సిన ముఖ్య విధానం ప్రకృతి పరిరక్షణ. ప్రకృతి అనేది భగవంతుడే ఏర్పరచిన ఓ అద్భుత సంపద. దాన్ని వినాశనానికి గురి చేయకుండా ప్రకృతి పట్ల అర్థవంతంగా నడచుకో అనే సందేశాన్ని ప్రతి వారు గ్రహించాలి. అప్పుడే ప్రకృతికి పరమార్థం ఇచ్చినట్లు అవుతుంది.




ఈ ప్రకృతి ఏర్పడటమే ఓ విచిత్రం. చెట్లు, చేమలు, వివిధ జంతువులు, విహంగాలు, నదులు, పర్వతాలు... ఇవన్నీ ఎవరి సృష్టి అని ప్రశ్నించుకుంటే ఆశ్చర్యం అనిపిస్తుంది. సృష్టికర్త ఆజ్ఞ వలన ఈ సృష్టి ఏర్పడింది. సృష్టిని నిర్మించింది ఆ పరమాత్మనే అనే మాట వినిపిస్తుంది. పరమాత్మ ప్రకృతికి ప్రాణం పోస్తే, పరమాత్మ ద్వారా సృష్టించబడిన మానవుడు నేడు ప్రకృతి వినాశనానికి కారకుడు అవుతున్నాడు. స్వేచ్ఛగా చెట్లు నరకడం, అనువుగాని చోట్ల నిర్మాణాలు చేయడం, పర్యావరణానికి విఘాతం కలిగించే కలుషిత కర్మాగారాలు స్థాపించడం వంటి వాటి వలన ప్రకృతి పాడవుతున్నది. మానవుడు తన స్వలాభాలను చూసుకుంటున్నాడే గాని పదిమందికి ఉపయోగపడే ప్రకృతికి ప్రాణం పోయాలి అనే విషయం మరచి నట్లు ఉన్నాడు. విచ్చలవిడిగా వ్యర్థ పదార్థాలను ధరణిపై వేసి ప్రకృతి నిరోధానికి పరోక్షంగా కారకుడు అవుతున్నాడు. ప్రకృతి అనేది ఓ దైవం అనే మాటను విస్మరిస్తున్నాడు. పచ్చని ప్రకృతిని ఓ క్షణం పరిశీలిస్తే మనసు ఆనందంతో నిండిపోతుంది. ప్రకృతిలోని పక్షుల కిల.. కిల రావాలు, పారే సెలయేర్లు, శబ్దం చేసే పాల పొంగులాంటి జలపాతాలు, అందంగా పేర్చినట్లు ఉండే పర్వత శ్రేణులు చూస్తుంటేనే ఓ మధురానుభూతికి లోనవుతాం. రోజు కొంత సేపు ప్రకృతిలో విహరిస్తే మనం పొందే అనుభూతే వేరు. అయితే నేడు చాలామంది వాకింగ్ వంకతో ప్రకృతిని ఆస్వాదిస్తామంటారే కానీ వాళ్ళు ఆస్వాదించేది అంతా వాళ్ళ చెవులలో పెట్టుకుని వినే పాటలే. ఈరోజుల్లో ఎక్కడ చూసినా ఇయర్ ఫోన్లు పెట్టుకునే వారే కనిపిస్తారు. వాళ్ళు ఏమి ఆస్వాదిస్తున్నారో, ఏమి వింటున్నారో అర్థం కాదు. మనం ప్రయాణిస్తున్నప్పుడు కనపడే చెట్టు, చేమ చూడటం వలన ఓ ఆనందం కలుగుతుంది. ఈ విశ్వంలో జరిగే కార్యాలు అన్నీ ప్రకృతి వల్లనే జరుగుతూ ఉంటాయి. కానీ అహంకారం, గర్వం కారణం మూలంగా మనిషి మాత్రం తానే అన్నిటికీ కర్తనని, మూలం తానేననీ, తన ప్రయోజకత్వం వల్లనే అన్ని కార్యాలు జరుగుతున్నాయని భావిస్తూ ఉంటాడు. ఏ వ్యక్తి అయినా 'నేను చేస్తున్నాను' అనుకోకపోతే ఏ పనినీ చేయలేడు. చిక్కు అంతా ఎక్కడ వస్తుందీ... అంటే సమస్తం నేను చేస్తున్నాను. నా వల్లే అన్నీ జరుగుతున్నాయి అని అహంకార పూరితుడిగా మారినప్పుడే. అప్పుడే వ్యక్తి పతనపు అంచులకు ప్రయాణం సాగిస్తున్నాడని తెలుసుకోవాలి. ఇటువంటి అహంకారం మానవుణ్ణి కిందకు లాగుతుంది. సత్వ రజస్తమోగుణాలతో కూడిన ఈ ప్రకృతిని అధిగమించడం కష్టం. ఈ సువిశాల విశ్వమంతా చాలా వరకు అన్ని కార్యాలు ప్రకృతి పర్యవేక్షణలోనే జరిగిపోతూ ఉంటాయి. భూమిలో విత్తనం వేసి నీళ్ళు పోయాడమే మనం చేయగలిగేది. కాని ఆ విత్తనం నుండి మొలక రావడం, మొక్క పెరగడం, అది కిరణ జన్య సంయోగ క్రియ ద్వారా సూర్యుని నుండి ఆహారం స్వీకరించడం మొదలగు అన్ని క్రియలలో వ్యక్తి ఏమి చేయగలుగుతున్నాడో అని బేరీజు వేసుకుంటే విశ్వంలో జరిగే ప్రతి క్రియలో ప్రకృతి పాత్ర మిక్కుటం. తల్లి గర్భంలో ఫలదీకరణ చెందిన జీవి ఎన్ని మార్పులకు గురవుతుందో సరిగ్గా ఆచి తూచగలిగే జ్ఞానం, విజ్ఞానం మనకు ఇప్పటికీ అందుబాటులో లేదు. ఇది కేవలం ప్రకృతి ద్వారానే సాధ్యం. ఇంతటి మహత్తర కార్యం ప్రకృతి వలననే జరుగుతుండగా మనిషి 'నేనే కర్తను' అని అహంకరించడం ఏ మాత్రం సబబు? ఎప్పుడైతే నేనే అని అనుకుంటున్నాడో అప్పుడే నాది... నాదే అనే మమకారం మొదలవుతుంది. ఈ 'అహం', 'మమ' అనే రెండు భావాలే ఇరువైపులా నుండి వ్యక్తిని పతనం వైపుకు నెడతాయి. అహంతో నేనే కర్తను అని భావించుకుంటూ తమ పతనానికి తానే గోతిని తవ్వుకుంటూ ఉంటారు కనుక ఈ సృష్టిలో ఏది జరిగినా అంతా ప్రకృతి మయమనే, ప్రకృతే సర్వం, సర్వం ప్రకృతే అని భావించవలసి వస్తుంది. అందమైన ప్రకృతిని వీక్షించడం అంటే ఆ భగవంతుని చూడటమే. ప్రకృతికి మనం ఎంత దగ్గర అవుతామో అంత భగవంతునికి దగ్గర అయినట్లు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క ను నాటి దాని ఆవశ్యకతను తెలియజేస్తే మొక్కలు పట్ల అభిరుచి పెరుగుతుంది. విద్యార్థులలో కూడా ప్రకృతి అంటే జిజ్ఞాస కలుగుతుంది.

కనుమ ఎల్లారెడ్డి, పౌరశాస్త్ర ఉపన్యాసకులు.

## 137 టన్నుల బండ రాయి..

### పిల్లలు కూడా సింపుల్‌గా జరపగలరు.. కారణం తెలుసా?

తన చిటికెన వేలితో కృష్ణుడు గోవర్ధన గిరిని ఎత్తినట్లు.. మీరు కూడా వంద టన్నుల బరువైన ఓ బండరాయిని కదిలించగలరు. ఆశ్చర్యపోనక్కర్లేదు.. ఫ్యాక్ట్ ఇది. ఫ్రాన్స్‌లోని హుయెల్‌గోట్ అడవిలో 'షేకింగ్ రాక్' పేరుతో ఓ బండరాయి ఉంది. ఏడు మీటర్ల పొడవు, 137 టన్నుల బరువైన ఈ రాయిని ఈ మధ్యనే శాస్త్రవేత్తలు గుర్తించి, ఓ ఆశ్చర్యకరమైన విషయాన్ని కనుగొన్నారు.. ఈ రాయిని కదిలించడానికి కండలు తిరిగిన శరీరం ఉండాల్సిన పనిలేదు.. పిల్లలు కూడా కదలించవచ్చు అని. కేవలం రాయి ఉండే కోణం, ప్రదేశం కారణంగానే ఇది సాధ్యమవుతోందని, అడవి నుంచి బయటకు తీసుకొస్తే ఆ ప్రత్యేకత పోతుందని బండరాయిని అక్కడే ఉంచారు. అప్పటి నుంచి రోజూ ఈ రాయిని చూడ్డానికి ఎంతోమంది వస్తున్నారు. మ్యాజిక్ చేసేవారు చిన్న చిన్న లాజిక్స్ ఉపయోగించి అసాధ్యాన్ని సుసాధ్యంగా భ్రమింప చేస్తున్నట్లు... మీరెప్పుడైనా ఫ్రాన్స్‌కు ప్రయాణమైతే అ అడవికి వెళ్లి చిన్న లాజిక్‌ను వాడి ఆ బండరాయిని కదిలించి ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపచేసుకోండి.





## మగువల మనసు దోచుకుంటున్న 'తంగ్కా' డిజైన్

జానపదుల కళారూపాల్లో ఆత్మ ఉంటుంది. బౌద్ధ కళలో ఆధ్యాత్మికత కూడా తోడవుతుంది. వేడుకలకు కాంతిమంతమైన రంగుల రంగేళీ జతగా చేరుతుంది. వీటి మేళవింపుతో చేసే పెయింటింగ్.. దారపు పోగులతో అల్లే అల్లికలు.. అద్దకం పనితనం.. ముత్యాల అలంకరణ.. గోటా ఆప్లిక్ వర్క్‌ల మెరుపుదనం అన్నీ ఈ డిజైన్లలో చూపితే అవి శీతాకాలపు ఫ్యాషన్‌గా ఇలా మన కళ్లముందు నిలుస్తాయి. జానపద కళల వేడుకకు వేదికైన ఫ్యాషన్ హౌజ్ 'సౌంద్' విడుదల చేసిన కలెక్షన్ ఇది. సంప్రదాయ ఎంబ్రాయిడరీలు, మోటిఫ్‌లు, చేతితో చేసిన ఇతర అలంకరణలు, డిజిటల్ ప్రింట్లు ఈ డిజైన్లకు పండగల కళను తీసుకు వచ్చాయి. దుపట్టా, అనార్కలీ, లాంగ్ కుర్తా, చీర కొంగు.. బౌద్ధ కళకు కాన్వాస్‌లు అవుతున్నాయి. వీటికి దేశమంతటా గల జానపద సంస్కృతిని ప్రతిఫలింపజేసే ఎంబ్రాయిడరీ, కచ్ వర్క్, గోటా పట్టీ, టాజిల్స్.. వంటి హంగులు అమరితే ఈ సీజన్‌ని మరింత కాంతిమంతంగా మార్చేస్తాయి. 'తంగ్కా' అనేది టిబెటన్ బౌద్ధ కళ. ఈ నమూనాలతో కనువిందు చేసే డిజైన్లు ఇప్పుడు అంతటా మగువలను ఆకట్టుకుంటున్నాయి.



## 'చెత్త' అపార్ట్‌మెంట్ రికార్డు..

### భూ ఉపరితలంపై అడుగుపెట్టిన మొదటి మనిషి నేనే!!



ఆ అపార్ట్‌మెంట్ నిండా చెత్తే.. ఎక్కడ చూసిన దుమ్ము, ధూళే.. పైగా ఆ చెత్తను నాలుగు దశాబ్దాలుగా పరిరక్షిస్తున్నారు. పుట్టగొడుగులు, పురుగులు రాకుండా ప్రతిరోజూ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇదంతా వింటుంటే.. వెంటనే ఆ అపార్ట్‌మెంట్ 'చెత్త' కథ ఏంటో తెలుసుకోవాలని ఉంది కదూ! అసలు విషయం ఏంటంటే.. న్యూయార్క్‌కు చెందిన వాల్టర్ డి మారియా అనే వ్యక్తి 1977లో దుమ్ము, ధూళి ఉపయోగించి, ఓ అందమైన ఆర్ట్ తయారు చేయాలని నిర్ణయించుకున్నాడు.వెంటనే 250 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న ఓ అపార్ట్‌మెంట్ నిండా 140 టన్నుల దుమ్ము, ధూళి నింపాడు. తర్వాత వివిధ మార్పులు, చేర్పులు చేస్తూ.. చెత్తతో నింపిన అందమైన కళాకృతిని తయారు చేశాడు. దీనికి 'న్యూయార్క్ ఎర్త్ రూమ్'గా పేరు పెట్టి, సందర్శకులను ఆహ్వానించాడు. మొదట్లో అందరూ అతన్ని పిచ్చివాడిగా భావించినా.. ఆ గదిని చూసి ఆశ్చర్యపోయారు. మానవ మనుగడ మొదలు కాకమునుపు ఉన్నటువంటి భూ ఉపరితలంగా ఆ గది కనిపిస్తుంది.చెట్టు చేమ.. పుట్ట పురుగు ఉండవు. ఒకరకంగా చెప్పాలంటే అక్కడ అడుగుపెడితే.. భూ ఉపరితలంపై అడుగుపెట్టిన మొదటి మనిషి మనమే అన్న అనుభూతి కలిగిస్తుంది. అయితే, ఆ అదృష్టం మనకు లేదు. సందర్శకులు కేవలం ఆ గదిని చూడవచ్చు, ఆ మట్టి వాసనను ఆస్వాదించవచ్చు. ప్రస్తుతం పెరిగిపోతున్న సందర్శకుల ర ద్దీని నియంత్రించడానికి రోజులో ముందుగా బుక్‌చేసుకున్న వందమందికి మాత్రమే అనుమతి ఇస్తున్నారు.





# నగరంలో నయా ట్రెండ్

### డిజైన్‌లను బట్టి బ్లౌజ్‌కు రూ.600 నుంచి 5వేల వరకు చార్జీ! రోజుకు రూ. 1000 వరకు వస్తున్నాయి!

### కంప్యూటరైజ్డ్ బొటిక్‌ల హవా

### గంటల వ్యవధిలోనే ఎంబ్రాయిడరీ డిజైన్ పూర్తి

### ఆసక్తి చూపుతున్న మహిళలు

**విద్యానగర్/కరీంనగర్:** బొటిక్ రంగం పెరిగిన ఆధునికతతో మగ్గం వర్క్ నుంచి కంప్యూటరైజ్డ్ రంగంలోకి అడుగిడింది. మనకు నచ్చిన డిజైన్లలో బ్లౌజులు, డ్రెస్‌లను కుట్టించుకునే అవకాశం కంప్యూటరైజ్డ్ బొటిక్ ద్వారా మహిళలకు లభించింది. ఫ్యాషన్ డిజైనర్లు మహిళల కలలకు రూపమిస్తూ బొటిక్ ప్రపంచాన్ని కలర్‌ఫుల్‌గా మారుస్తున్నారు. అతివల మనసు దోచే బొటిక్‌లెన్నో రోజురోజుకూ కరీంనగర్‌లో వెలుస్తూ ఫ్యాషన్‌మయంగా మార్చేస్తున్నాయి. వైవిధ్యాన్ని కోరుకునేవారికి సృజనాత్మకతను జత చేస్తూ కంప్యూటర్ ద్వారా కొత్త ఫ్యాషన్లు రూపొందిస్తున్నారు.

డిజైన్ బట్టి ధరలు:

కరీంనగర్‌లో ప్రస్తుతం కంప్యూటర్ బొటిక్ ఎంబ్రాయిడరీ బ్లౌజులు ధరించడానికి మహిళలు ఆసక్తి చూపిస్తున్నారు. వారు ఎంచుకున్న డిజైన్‌లను బట్టి బ్లౌజ్‌పై డిజైన్ వేయడానికి రూ.600 నుంచి 5వేల వరకు చార్జీ తీసుకుంటున్నారు.

రోజూ మూడు బ్లౌజ్‌లు..:

బొటిక్ కంప్యూటర్ మిషన్స్ రాక ముందు మగ్గం వర్క్ చేసేవారు. రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన బొటిక్



కళాకారులు ఒక్క బ్లౌజ్‌పై మగ్గం వర్క్ చేస్తే వారం

కామాఖ్య ఆలయం.. విహార విశేషాలు!

%వాష్ 30, 2021, 12:00 ×ూ

ఖుఏుఖునెప్ర్తుఖు ౧వవఎజూశ్రీవ ౧శీబతీ +బఱఒవశ్రీఱఅవం – ూఖునెంప్ర్తుఱ

%శుభ కామన దీపం

అస్సాం రాష్ట్రం, గువాహటి. నీలాచల పర్వత శ్రేణులతో అందమైన ప్రదేశం. ఇక్కడే ఉంది కామాఖ్య ఆలయం. ఇది శక్తిపీఠాల్లో ఒకటి. ఈ ఆలయాన్ని పురాణకాలంలో నరకాసురుడు నిర్మించాడని చెబుతారు. పదహారవ శతాబ్దం నాటి పాలకులు ధ్వంసం చేయడంతో పదిహేడవ శతాబ్దంలో స్థానిక కూచ్‌బేహార్ పాలకుడు మహారాజా బిశ్వసింగ్ పునర్నిర్మించాడు. కామరూప రాజ్యానికి ప్రతీక దేవత కాబట్టి కామాఖ్య అనే పేరు వచ్చినట్లు మరో కథనం. ప్రధాన ఆలయానికి సమీపంలో సౌభాగ్య కుండం ఉంది. దీనిని దేవతల రాజు దేవేంద్రుడు తవ్వించాడని నమ్మకం. మరో ప్రధాన కుండం పేరు భైరవ్ కుండం. ఇందులో మనం ఊహించనంత పెద్ద సైజు తాబేళ్లుంటాయి.

కటి బిహు పంటల వేడుక కూడా ఈ సమయంలో జరుగుతుంది. దీపాలు వెలిగించడమే ప్రధానం. తులసి చెట్టు దగ్గర మొదలు పెట్టి ఇంటి ఆవరణ అంతా దీపాలతో వెలుగులు నింపుతారు. ఇంటింటా వెలిగే దీపాలతోపాటు ఊరంతా సామూహికంగా వెలిగించే దీపాన్ని ఆకాశబంటి అంటారు. దీపం వెలిగిస్తూ ఏ కోరిక కోరితే అది తప్పక నెరవేరుతుందని నమ్ముతారు.

బ్రహ్మపుత్రలో విహారం

మూడు రోజుల కామాఖ్య టూర్ ప్యాకేజ్‌లో గువాహటి విమానాశ్రయంలో టూర్ ఆపరేటర్‌లు పికప్ చేసుకుంటారు. హొటల్‌లో చెక్ ఇన్ అయిన తరవాత సాయంత్రం బ్రహ్మపుత్ర నదిలో సన్‌సెట్ క్రూయిజ్ విహారం ఉంటుంది. మరుసటి రోజు ఉదయం కామాఖ్య దేవి దర్శనం, ఆ తర్వాత బాగలా ఆలయం, భువనేశ్వరి, ఉమానంద, నబగ్రహ, ఉగ్రతార, సుక్లేశ్వర్, బాలాజీ ఆలయాలు, భీమశంకర్ జ్యోతిర్లింగ క్షేత్రం, వశిష్ట ఆలయం, హస్తకళల ఎంపోరియమ్ సందర్శనం ఉంటాయి. మూడవ రోజు గువాహటి ఎయిర్‌పోర్టులో డ్రాప్ చేయడంతో టూర్ ప్యాకేజ్ పూర్తవుతుంది. ఈ సీజన్‌లో క్రూయిజ్ ప్యాకేజ్‌లో కటి బిహు వేడుకలను కూడా చూసే అవకాశం ఉంటుంది.

కన్నడ తీరాన రాయల విడిది

మడకశిరలో సత్యభామ సంతాన వేణుగోపాల స్వామితోపాటు దర్శనమిస్తుంది. అదే విగ్రహంలో రుక్మిణి కూడా ఉంటుంది. దీపావళి సందర్భంగా ఇక్కడ ఉత్తరాది రాష్ట్రాలతో సమానమైన వేడుకలు జరుగుతాయి. ఈ ఆలయాన్ని విజయనగర రాజు శ్రీకృష్ణ దేవరాయలు కట్టించాడు. కర్నాటక %––%







# కామాఖ్య ఆలయం.. విహార విశేషాలు!

### శుభ కామన దీపం

అస్సాం రాష్ట్రం, గువాహటి. నీలాచల పర్వత శ్రేణులతో అందమైన ప్రదేశం. ఇక్కడే ఉంది కామాఖ్య ఆలయం. ఇది శక్తిపీఠాల్లో ఒకటి. ఈ ఆలయాన్ని పురాణకాలంలో నరకాసురుడు నిర్మించాడని చెబుతారు. పదహారవ శతాబ్దం నాటి పాలకులు ధ్వంసం చేయడంతో పదిహేడవ శతాబ్దంలో స్థానిక కూచ్‌బేహార్ పాలకుడు మహారాజా బిశ్వసింగ్ పునర్నిర్మించాడు. కామరూప రాజ్యానికి ప్రతీక దేవత కాబట్టి కామాఖ్య అనే పేరు వచ్చినట్లు మరో కథనం. ప్రధాన ఆలయానికి సమీపంలో సౌభాగ్య కుండం ఉంది. దీనిని దేవతల రాజు దేవేంద్రుడు తవ్వించాడని నమ్మకం. మరో ప్రధాన కుండం పేరు భైరవ్ కుండం. ఇందులో మనం ఊహించనంత పెద్ద సైజు తాబేళ్లుంటాయి.

కటి బిహు పంటల వేడుక కూడా ఈ సమయంలో జరుగుతుంది. దీపాలు వెలిగించడమే ప్రధానం. తులసి చెట్టు దగ్గర మొదలు పెట్టి ఇంటి ఆవరణ అంతా దీపాలతో వెలుగులు నింపుతారు. ఇంటింటా వెలిగే దీపాలతోపాటు ఊరంతా సామూహికంగా వెలిగించే దీపాన్ని ఆకాశబంటి అంటారు. దీపం వెలిగిస్తూ ఏ కోరిక కోరితే అది తప్పక నెరవేరుతుందని నమ్ముతారు.

### బ్రహ్మపుత్రలో విహారం

మూడు రోజుల కామాఖ్య టూర్ ప్యాకేజ్‌లో గువాహటి విమానాశ్రయంలో టూర్ ఆపరేటర్‌లు పికప్ చేసుకుంటారు. హొటల్‌లో చెక్ ఇన్ అయిన తరవాత సాయంత్రం బ్రహ్మపుత్ర నదిలో సన్‌సెట్ క్రూయిజ్ విహారం ఉంటుంది. మరుసటి రోజు ఉదయం కామాఖ్య దేవి దర్శనం, ఆ తర్వాత బాగలా ఆలయం, భువనేశ్వరి, ఉమానంద, నబగ్రహ, ఉగ్రతార, సుక్లేశ్వర్, బాలాజీ ఆలయాలు, భీమశంకర్

జ్యోతిర్లింగ క్షేత్రం, వశిష్ట ఆలయం, హస్తకళల ఎంపోరియమ్ సందర్శనం ఉంటాయి. మూడవ రోజు గువాహటి ఎయిర్‌పోర్టులో డ్రాప్ చేయడంతో టూర్ ప్యాకేజ్



పూర్తవుతుంది. ఈ సీజన్‌లో క్రూయిజ్ ప్యాకేజ్‌లో కటి బిహు వేడుకలను కూడా చూసే అవకాశం ఉంటుంది.

### కన్నడ తీరాన రాయల విడిది

మడకశిరలో సత్యభామ సంతాన వేణుగోపాల స్వామితోపాటు దర్శనమిస్తుంది. అదే విగ్రహంలో రుక్మిణి కూడా ఉంటుంది. దీపావళి సందర్భంగా ఇక్కడ ఉత్తరాది రాష్ట్రాలతో సమానమైన వేడుకలు జరుగుతాయి. ఈ ఆలయాన్ని విజయనగర రాజు శ్రీకృష్ణ దేవరాయలు కట్టించాడు. కర్నాటక ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతం ఇది. ఇక్కడి ప్రకృతి రమణీయతకు ముగ్ధుడైన రాయలు ఇక్కడ ఆలయాన్ని కట్టించి, తన విహారకేంద్రంగానూ, విడిది కేంద్రంగానూ మలుచుకున్నాడు. ఆలయ ప్రాంగణంలో ఇప్పుడు వృద్ధాశ్రమం నిర్మించి అభాగ్యులైన వృద్ధులకు ఆశ్రయం కల్పించడమైంది. ఇక్కడ మరో విశిష్టత ఏమిటంటే... తులసీమాత ఆలయం. దేశంలో మరెక్కడా తులసీమాతకు ఆలయం లేదని ఇది మాత్రమే ఏకైక ఆలయం అని ఇస్కాన్ ధృవీకరించింది. దీపావళి పండుగతోపాటు దీపావళి తర్వాత పన్నెండు రోజులకు వచ్చే చిలకద్వాదశి కూడా వేడుకగా నిర్వహిస్తారు.

### ట్రావెల్ టిప్స్

మీరు వెళ్తున్న ప్రదేశంలో కరోనా కేసుల తీవ్రతలేదని నిర్ధారించుకున్న తరవాత మాత్రమే ప్రయాణానికి సిద్ధం కావాలి. అలాగే మీరు నివసిస్తున్న ప్రదేశంలో కూడా కరోనా తీవ్రత లేకపోతేనే ఇతర ప్రదేశాలకు వెళ్లాలి.

మీ బస శానిటైజ్ అయినదీ లేనిదీ నిర్ధారించుకోవాలి. అవసరమైతే మరోసారి శానిటైజ్ చేయవలసిందిగా కోరాలి.

మీరు కోవిడ్ వ్యాక్సిన్ రెండు డోసులు ఇంకా వేసుకోనట్లయితే పర్యటన ఆలోచనను వాయిదా వేసుకోవడం మంచిది.

పర్యాటక ప్రదేశంలో పరిసరాల పరిశుభ్రత, ఆహార శు భ్రతతోపాటు భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి.

మీ ఇంట్లో కోవిడ్ హైరిస్క్ పీపుల్ ఉంటే మీ పర్యటన ఆలోచన మానుకోవడమే మంచిది.



# మొట్టమొదటి టూత్ బ్రష్ ఎలా తయారుచేశారో తెలిస్తే..

### యాక్!! పంది శరీరంపై...!

మొదట పెరుగు తయారు చేసినప్పుడు తోడు ఎలా వచ్చింది..? విత్తనం ముందా, చెట్టు ముందా..? లాంటి అనుమానాలు మీ కెప్పుడైనా వచ్చాయా! అలాగే మనం రోజూ ఉదయానే పళ్లు తోమే బ్రష్ ఎలావచ్చింది.. ఎప్పుడు వచ్చింది? మొదట ఎవరు తయారు చేశారు, అది ఎలా ఉండేది? ఆ విశేషాలు తెలుసుకుందామా..మన పూర్వులు వేపపుల్లలతో పళ్లు తోమేవారని అందరికీ తెలిసిందే. ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో పళ్లు తోముకోడానికి పుల్లలను వినియోగిస్తున్నారు కూడా! క్రీస్తుపూర్వం 3000 సంవత్సరాలకు ముందే టూత్ బ్రష్ వినియోగం ఉందట! ప్రస్తుతం వినియోగంలో ఉ?న్న బ్రష్‌ను మొదట వినియోగించింది మాత్రం చైనా దేశం. 600 యేళ్లకు ముందే మన ప్రపంచానికి బ్రష్‌లను పరిచయం చేసింది ఈ దేశమే.జూన్ 26, 1498న మొదటిసారిగా ఒక చైనీస్ రాజు



టూత్ బ్రష్‌పై పేటెంట్ పొందాడు. ప్రపంచంలో మొట్టమొదటి టూత్ బ్రష్‌ను పంది వెంట్రుకలతో తయారు చేశారట. ఈ టూత్ బ్రష్‌పై ఉండే బ్రస్సెల్స్ చాలా గట్టిగా ఉండేవి. వీటిని పందుల మెడ వెనుక ఉండే మందపాటి జుట్టుతో తయారు చేయబడ్డాయి. ఈ వెంట్రుకలను వెదురు కర్రకు కట్టి టూత్ బ్రష్ లు తయారు చేశారు. 20వ శతాబ్ధం వరకు ఈ బ్రష్‌లను యూరప్, ఇంగ్లాండ్ దేశాలు చైనా నుంచి దిగుమతి చేసుకునేవి. 1780లో ఇంగ్లాండ్‌కు చెందిన విలియమ్ ఈడిస్ అనే ఖైదీ కనుగొనేంతవరకూ ఈ బ్రష్‌లనే వాడేవారు. ఆ కాలంలో విలియమ్ కూడా పంది వెంట్రుకలతోనే టూత్ బ్రష్‌ను తయారు చేసేవాడట. జైలు నుండి విడుదలయ్యాక 'విజ్‌డమ్ టూత్ బ్రష్' అనే కంపెనీని ప్రారంభించి, ఇంగ్లాండ్‌లో టూత్ బ్రష్‌ల ఉత్పత్తిని ప్రారంభించాడు. ప్రస్తుతం ఈ కంపెనీలో ఏటా 70 మిలియన్ టూత్ బ్రష్‌లు తయారు చేయబడుతున్నాయి.1950లో డుపాంట్ డె నెమోర్స్ అనే వ్యక్తి నైలన్ బ్రిస్టల్ టూత్ బ్రష్‌లను ప్రపంచానికి పరిచయం చేశాడు. నవంబర్ 7, 1857లో హెచ్ఎన్ వడ్స్‌వర్త్ అనే వ్యక్తి టూత్ బ్రష్‌లపై పేటెంట్ పొందిన మొదటి అమెరికన్‌గా పేరుగాంచాడు. ఆ తర్వాత 1885లో అమెరికా దేశంలో పెద్ద ఎత్తున టూత్ బ్రష్‌ల ఉత్పత్తి ప్రారంభమైంది. ఇలా వచ్చిందన్నమాట!! ప్రస్తుతం మనందరం వాడుతున్న టుత్ బ్రష్..!

# మిద్దె మీద వరి చేను. వారెవ్వా!

మిద్దె పైకి వెళ్దాం పద... కొత్త మాట. ఒకప్పుడు సేద్యం అంటే పొలం అనే భావన. ఇప్పుడు అది మారింది. టెర్రస్ కూడా పంట చేనే అనే ధోరణి పెరిగింది. అయితే ఇన్నాళ్లు కూరగాయలు ఆకుకూరలు మాత్రమే టెర్రస్ మీద పండించడం చూశాం. కాని కేరళలోని స్త్రీలు కొందరు మిద్దె మీద ఏకంగా వరే పండించేస్తున్నారు. కుండీల్లో వరి పండి కంకులుగా కోతకు సిద్ధం కావడం విశేషమే.ఆడవాళ్లు ఇప్పుడు ఆధునిక సేద్యవనితలు.

మిద్దె మీద వరి చేను ప్రత్యక్షం కావడం కొంత వింతగానే ఉండొచ్చు. పూల కుండీలు, వంకాయలు, బెండకాయలు మిద్దె తోటల్లో కనిపించడం సాధారణం. కొందరు ఆకుకూరలు, సొరకాయలు, పొట్ల కాయలు కూడా పండిస్తున్నారు. కాని వరిని కూడా మిద్దె మీద పండించవచ్చని కేరళ మహిళలు పదేళ్లుగా నిరూపిస్తున్నారు. గత రెండేళ్లుగా కోవిడ్ మూలంగా ఇళ్లకే పరిమితం కావాల్సి రావడం వల్ల ఈ మిద్దె వరి సేద్యం ఇంకా పెరిగింది.

కుండీల్లో వరి: తిరువంతపురం సమీపంలోని శ్రీకారయంకు చెందిన అంబిక అనే గృహిణి ఐదేళ్ల క్రితం తన టెర్రస్ మీద ప్లాస్టిక్ కుండీల్లో వరి పండించి అందరి దృష్టినీ ఆకర్షించింది. తన మిద్దె మీద మొత్తం 100 ప్లాస్టిక్ కుండీలు పెట్టి వాటిలో సేంద్రియ ఎరువు నింపి, ఒక్కోకుండీలో మూడు నాలుగు వరి మొలకలు నాటి 'ఉమ' అనే వరి వంగడాన్ని 110 రోజుల్లో పండించింది. ఆమె తన పైరు ఎదగడానికి బెల్లం, ఆవు పేడ, ఆవు మూత్రం, ఆకుపచ్చ కసువు, కోడిగుడ్ల సొనలు కలిపి తయారు చేసిన 'హృదయామృతం' అనే ద్రావణాన్ని ఉపయోగించింది. చీడ పీడలకు వేప గింజల పొడిని ఉపయోగించింది. మిద్దె ఎక్కితే వంగిన వరి కంకులతో నిండిన పంట కనపడటం ఎంత ఆనందంగా ఉంటుంది. పైగా అది ఇంట్లో రోజూ తినే బియ్యంగా మారినప్పుడు.

బాటిళ్లలో వరి: ఇది ఇలా ఉంటే కొట్టాయంకు చెందిన సెలెని అనే గృహిణి తన భర్త శామ్ జోసఫ్ సహకారంతో ఇటీవలి కోవిడ్ కాలంలో తన టెర్రస్ మీద ఖాళీ వాటర్ బాటిల్స్‌లో (లీటర్‌వి) వరి పండించి ఆశ్చర్యపరిచింది. వాడి పడేసిన 175 ఖాళీ లీటర్ బాటిల్స్‌ను ఆమె తన వరి సేద్యానికి ఉపయోగించింది. వాటర్ బాటిల్స్‌ను సగానికి కోసి మట్టి, పేడలతో నింపి నీరు ఆరకుండా చూస్తూ వరి పండించింది.ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా చక్కగా ఈ బాటిల్స్‌లోనే ఆమె నాలుగు కేజీల వరిని పండించింది. కాలక్షేపానికి కాలక్షేపం... రెండు రోజులకు సరిపడా అయినవే కావచ్చు... కాని మన బియ్యం మనం తిన్నాం కదా అంటుంది.45 కేజీల పంట: కొల్లాంకు చెందిన సుగంధా దేవి మిద్దె మీద వరి పంట పండించడంలో మేటిగా మారింది. ఆమె ఏకంగా ప్రతి సంవత్సరం 40 కిలోల బియ్యం దిగుబడి వచ్చేలా టెర్రస్ మీద వరి పండిస్తోంది. పదేళ్ల క్రితం మొదలెట్టిన ఈ పనిలో ఇప్పుడు ఆమె నిష్ణాతురాలిగా మారింది. 56 ఏళ్ల సుగంధా దేవి తన ఇంటి మీదే కాక కూతురి ఇంటి మీద కూడా సేద్యం చేస్తోంది. 'నేను సంవత్సరానికి ఒకసారి, అదీ వర్షాకాలంలో మాత్రమే వరి పండిస్తాను. ఎందుకంటే వరికి తేమ జాస్తిగా కావాలని మనకు తెలుసు. అందుకే జూన్ నుంచి మొదలెట్టి సెప్టెంబర్ మధ్య కాలంలో వరి పండిస్తాను' అంటోంది సుగంధా దేవి. కేరళలో వ్యవసాయాన్ని, మిద్దె తోటల్ని ప్రోత్సహించేందుకు గ్రామ పంచాయతీల్లో ఎరువు, మట్టి సంచులు అమ్ముతారు సబ్సిడీకి. ప్రతి సంవత్సరం ఈ సంచులు కొని వాటిలోనే వరి పండిస్తుంది సుగంధా దేవి. మిద్దె మీద బల్లలాంటివి ఏర్పాటు చేసి ఆ బల్లల మీద ఈ సంచులను ఉంచి వాటిలోనే వరి నాటి పండిస్తుంది. మిద్దె మీదకు వెళితే దట్టంగా ఎదిగిన వరి కనిపిస్తుంది.'120 రోజుల్లో 45 కిలోల వరి పండిస్తాను' అంటుందామె. మిగిలిన కాలంలో ఆమె తన మిద్దె మీద, కూతురి మిద్దె మీద కూరగాయలు పండిస్తోంది. 'నేను నా చిన్నప్పటి నుంచి పంట చేలలో పని చేశాను. ఆ అనుభవం వృధా పోలేదు. ఇప్పుడు నేను, నా కూతురి కుటుంబం కల్తీ లేని భోజనం చేస్తున్నాం. ఈ కరోనా కాలంలో మేము ఆరోగ్యం గా ఉన్నామంటే మేము పండించుకునేది తినడం వల్లే' అంటోందామె.మట్టి, కలప రజను, పేడను సమ పాళ్లలో కలిపిన మిశ్రమాన్ని ఆమె వరి పండించడానికి వాడుతుంది. పంటకు తేమ పోకుండా ఉండటానికి రోజుకి రెండుసార్లు నీరు స్ప్రే చేస్తుంది. మూడు నాలుగు రోజులకు ఒకసారి వేప నూనెను క్రిమి సంహారకంగా ఉపయోగిస్తుంది. 'మా బియ్యం ఎవరికీ అమ్మం. కాని ఒక కేజీ రెండు కేజీలైనా ఇమ్మని వారూ వీరూ అడుగుతుంటారు. ఒక్కోసారి ఇస్తాం' అంటుందామె గర్వంగా.సుగంధాదేవికి ఇటీవలే ఆమె ఊరి పంచాయతీ 'ఉత్తమ రైతు' పురస్కారం ఇచ్చింది. ఒకప్పుడు వడియాలు, బట్టలు ఆరేసుకోవడానికి మాత్రమే టెర్రస్‌ను ఉపయోగించే మహిళలు ఇవాళ ఆ చోటును ఆకుపచ్చగా మారుస్తున్నారు. వరినే మిద్దెకు ఎక్కిస్తున్నారు. శభాష్.





# ఐసీసీ అధ్యక్షుడిగా జై షా బాధ్యతలు.. అతిపిన్న వయస్కుడిగా రికార్డు..

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (%×జజ%) చైర్మన్‌గా జై షా బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయాన్ని ఐసీసీ ఆదివారం ప్రకటించింది. ఈ ఏడాది ఆగస్టులో ఆయన ఐసీసీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఐసీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అతిపిన్న వయస్కుడు ఆయనే. గతంలో ఆయన భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శిగా పని చేసిన విషయం తెలిసిందే. ఇంతకు ముందు ఐసీసీ చైర్మన్ గ్రెగ్ బార్‌క్లే పని చేసిన విషయం తెలిసిందే. ఆయన నాలుగు సంవత్సరాల పాటు అధ్యక్షుడిగా కొనసాగారు. జై షా రెండేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారు. ఐసీసీ అధ్యక్షుడిగా నియామకమైన భారతీయుడు జై షా. ఇంతకు ముందు దివంగత జగ్‌మోహన్ దాల్మియా, శరద్ పవార్, శశాంక్ మనోహర్, పారిశ్రామికవేత్త ఎన్ శ్రీనివాసన్ ఐసీసీ అధ్యక్షులుగా పని చేశారు. ప్రస్తుతం జై షా ముందు సవాళ్లు ఉన్నాయి. దాయాది దేశం పాక్ వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది. ఈ ట్రోఫీ కోసం జట్టును పాక్‌కు పంపేది లేదని భారత్ స్పష్టం చేసింది. ఈ



క్రమంలో ఐసీసీ చైర్మన్‌గా ఆయన వ్యవహరిస్తారు ? హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు ఆ దేశాన్ని ఒప్పించడం సవాల్‌గా మారనున్నది.కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ సీనియర్ నేత అమిత్ షా తనయుడు జై షా క్రికెట్ అడ్మినిస్ట్రేటర్‌గా తన కెరీర్‌ను 2009లో ప్రారంభించింది. అహ్మదాబాద్‌లోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ క్రికెట్‌లో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా పని చేశారు. ఆ తర్వాత సెప్టెంబర్ 2013లో గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ నియామకమయ్యారు. ఆ తర్వాత 2015లో బీసీసీఐ బోర్డ్ ఫైనాన్స్, మార్కెటింగ్ కమిటీ సభ్యుడిగా చేరారు. 2019 అక్టోబర్‌లో బీసీసీఐ సెక్రెటరీగా బాధ్యతలు స్వీకరించారు. అతిపిన్న వయసులో బీసీసీఐ సెక్రెటరీ బాధ్యతలు తీసుకున్నారు. బీసీసీఐ కార్యదర్శి పదవీకాలంలో సౌరవ్ గంగూలీతో పని చేశారు. ఆ తర్వాత రోజర్ బిన్నీతో కలిసి పని చేశారు. ప్రస్తుతం బీసీసీఐ అధ్యక్షుడిగా బిన్నీ కొనసాగుతున్న విషయం తెలిసిందే. 2022లో ఐదేళ్లపాటు ఐపీఎల్ మీడియా హక్కులను రూ.48,390 కోట్లకు విక్రయించేలా జై షా కృషి చేశారు. ప్రతి మ్యాచ్ విలువ ఆధారంగా.. ఎన్‌ఎఫ్‌ఎల్ తర్వాత ఐపీఎల్ రెండో అత్యంత విలువైన క్రీడగా తీర్చిదిద్దారు. ఇక 2021లో ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా పని చేశారు. ఈ ఏడాది జనవరిలో మరోసారి ఆయనకే ఏసీసీ బాధ్యతలు అప్పగించారు. నవంబర్ 2022లో ఐసీసీ ఫైనాన్స్ అండ్ కమర్షియల్ అఫైర్స్ సబ్–కమిటీకి చీఫ్‌గా నియామకమయ్యారు.

# ఈ బుజ్జి ఎలక్ట్రిక్ కారు ధర చాలా తక్కువ.. 200 కి.మీ రేంజ్, 2 సీటర్ మాత్రమే!



కొన్నేళ్లుగా భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు ఫ్యాన్స్ పెరుగుతున్నాయి. టాటా మోటార్స్, మహీంద్రా, ఎంజీ మోటార్‌తో సహా ప్రధాన వాహన తయారీదారులు ఎలక్ట్రిక్ కార్లను మార్కెట్‌లోకి తీసుకొస్తున్నారు. ముంబైకి చెందిన ఈవీ స్టార్టప్ పీఎంవీ ఎలక్ట్రిక్ 2022లో పేరుతో సరికొత్త మైక్రో ఎలక్ట్రిక్ కారును తీసుకొచ్చింది. ఇది తక్కువ ధరతో అనేక ఫీచర్లతో వస్తుంది.కొత్త పీఎంవీ ఎలక్ట్రిక్ కారు కోసం బుకింగ్‌లు ఇప్పటికీ తెరిచి ఉన్నాయి. ఆసక్తిగల కస్టమర్‌లు కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి రూ.2,000 ముందస్తుగా చెల్లించి కొత్త పీఎంవీ ఈఏఎస్–ఈ ఈవీని బుక్ చేసుకోవచ్చు. ఈ కారును ప్రవేశపెట్టి దాదాపు మూడు సంవత్సరాలు అవుతుంది. అయితే వివిధ కారణాల వల్ల కంపెనీ ఇప్పటి వరకు ఈ ఈవీని పంపిణీని ప్రారంభించలేదు.గతంలో ఈ కారు గురించి పీఎంవీ ఎలక్ట్రిక్ కంపెనీ అధినేత మాట్లాడారు. కొత్త పీఎంవీ ఈఏఎస్–ఈ ఈవీ మైక్రో కారు డెలివరీ 2023 మూడో త్రైమాసికంలో ప్రారంభమవుతుందని చెప్పారు. అయితే ఇప్పటికీ అది ప్రారంభం కాలేదు. అన్నీ అనుకున్నట్లు జరిగితే వచ్చే ఏడాది (2025) నుంచి దేశీయ కస్టమర్ల ఇళ్లలోకి కొత్త కారు ప్రవేశిస్తుందని తెలుస్తోంది.పీఎంవీ ఈఏఎస్–ఈ మైక్రో ఎలక్ట్రిక్ కారు ధర రూ. 4.79 లక్షలు ఎక్స్–షోరూమ్‌గా నిర్ణయించారు. ఇది ప్రీమియం బైక్ కంటే తక్కువ ధర అని చెప్పవచ్చు. ఈ కారు రాయల్ బీజ్, డీప్ గ్రీన్, స్పార్కిల్ సిల్వర్, బ్రిలియంట్ వైట్, మెజెస్టిక్ బ్లూ, వింటేజ్ బ్రౌన్ వంటి ఆకర్షణీయమైన కలర్ ఆప్షన్స్‌లో అందుబాటులో ఉంది.ఈ కారులో 10 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్ ఆప్షన్ ఉంది. వేరియంట్‌ను బట్టి 120, 160, 200 కిలోమీటర్ల రేంజ్ అందిస్తుంది. ఇది 13.41 బిహెచ్‌పి హార్స్ పవర్, 50 ఎన్ఎమ్ గరిష్ట టార్క్‌ని విడుదల చేసే సింగిల్ ఎలక్ట్రిక్ మోటారును ఉపయోగిస్తుంది. పీఎంవీ ఈఏఎస్–ఈ మైక్రో ఎలక్ట్రిక్ కారు బ్యాటరీ ప్యాక్ 15%ూా% సాకెట్‌ని ఉపయోగించి 3 నుండి 4 గంటలలో పూర్తిగా ఛార్జ్ అవుతుంది. ఇది కేవలం 5 సెకన్లలో 0 నుండి 40 కిమీ వేగాన్ని అందుకుంటుంది. గరిష్టంగా 70 కేఎంపీహెచ్ వేగాన్ని కలిగి ఉంటుంది.ఈ కారులో ఎల్‌సీడీ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, కీలెస్ ఎంట్రీ, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్స్, డోర్ లాక్/అన్‌లాక్ వంటి వివిధ ఫీచర్లు ఉన్నాయి. ప్రయాణికుల సేఫ్టీ కోసం డ్రైవర్ ఎయిర్‌బ్యాగ్, సీట్‌బెల్ట్‌లు, క్రూయిజ్ కంట్రోల్, పార్కింగ్ అసిస్ట్, రియర్ వ్యూ కెమెరా కూడా ఉన్నాయి. ఇది 2 సీటర్ మాత్రమే. ఈ కారు కావాలి అనుకున్నవారు ఇప్పుడు కూడా బుక్ చేసుకోవచ్చు. 2025లో డెలివరీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# యువ భారత్‌కు పాక్ ఝలక్

**దుబాయ్:** అండర్–19 ఆసియాకప్‌ను భారత కుర్రాళ్లు పేలవంగా ఆరంభించారు. శనివారం గ్రూప్ 'ఎ'లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో భారత్ 44 పరుగులతో ఓటమి పాలైంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాక్.. ఓపెనర్ షాజైబ్ ఖాన్ (159) రికార్డు శతకంతో చెలరేగడంతో నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 281 పరుగులు సాధించింది. మరో ఓపెనర్ ఉస్మాన్ ఖాన్ (60) హాఫ్ సెంచరీ సాధించాడు. షాజైబ్, ఉస్మాన్ తొలి వికెట్‌కు 160 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ టోర్నీ చరిత్రలో పాక్ తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన షాజైబ్.. ఒకే ఇన్నింగ్స్‌లో ఎక్కువ సిక్సర్లు (10) బాదిన బ్యాటర్‌గానూ నిలిచాడు. సమర్థ్ నాగరాజ్‌కు మూడు, ఆయుష‌కు రెండు వికెట్లు దక్కాయి. ఛేదనలో భారత్ 47.1 ఓవర్లలో 238 పరుగులకే కుప్పకూలింది. నిఖిల్ కుమార్ (60) ఒక్కడే ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత పదో నెంబర్ బ్యాటర్ మహ్మద్ ఇనాన్ (30)ది రెండో అత్యధిక స్కోరు. ఇక ఐపీఎల్ కాంట్రాక్ట్ దక్కించుకున్న పిన్న వయస్కుడు.. 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కేవలం ఒక్క పరుగుతో నిరాశపర్చాడు. అలీ రజాకు 3.. ఫహామ్, సుభాన్ రెండేసి వికెట్లు తీశారు.



# టీమ్ కోసం భారీ త్యాగం.. కెప్టెన్ అంటే రోహిత్‌లా ఉండాలి

భారత జట్టు కోసం కెప్టెన్ రోహిత్ శర్మ ఏం చేయడానికైనా సిద్ధంగా ఉంటాడు. ఎన్ని విమర్శలు వచ్చినా తట్టుకునేందుకు వెనుకాడడు. జట్టు గెలుపు తప్పితే అతడికి వేరే ఆలోచన ఉండదు. గతంలో ఎన్నోసార్లు ఇది చూశాం. తాజాగా ఇది మరోమారు ప్రూవ్ అయింది. జట్టు కోసం భారీ త్యాగం చేశాడు రోహిత్. తన కంటే టీమ్ విజయానికి ఏది ముఖ్యమో అదే చేశాడు. హిట్‌మ్యాన్ తీసుకున్న నిర్ణయం ఏంటో తెలిస్తే ఎవ్వరైనా సరే ప్రశంసించకుండా ఉండలేరు. కెప్టెన్ అంటే ఇలా ఉండాలని కదా అని అనకమానరు. ఇంతకీ భారత సారథి చేసిన ఆ త్యాగం ఏంటో ఇప్పుడు చూద్దాం..జట్టు కోసం వెనకడుగు..టీమ్ కోసం ఓపెనింగ్ పొజిషన్‌ను త్యాగం చేశాడు రోహిత్. పెర్త్ టెస్ట్‌లో తన స్థానంలో ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన కేఎల్ రాహుల్‌కు అతడు అండగా నిలిచాడు. ప్రైమ్ మినిస్టర్స్ ఎలెవన్‌తో జరుగుతున్న వార్మప్ మ్యాచ్‌లో యంగ్ ఓపెనర్



యశస్వి జైస్వాల్‌కు జతగా రాహుల్‌ను ఓపెనింగ్‌కు పంపాడు హిట్‌మ్యాన్. కొడుకు పుట్టడంతో ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్ట్‌కు రోహిత్ దూరమైన సంగతి తెలిసిందే. దీంతో అతడి స్థానంలో రాహుల్ ఆ మ్యాచ్‌లో ఇన్నింగ్స్‌ను మొదలుపెట్టి సక్సెస్ అయ్యాడు. సెకండ్ ఇన్నింగ్స్‌లో జైస్వాల్‌తో కలసి తొలి వికెట్‌కు ఏకంగా 201 పరుగుల భారీ భాగస్వామ్యం జోడించాడు కేఎల్. దీంతో ఈ జోడీని మార్చొద్దని భావించాడు రోహిత్. అందుకే ప్రైమ్ మినిస్టర్ ఎలెవన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సేమ్ కాంబినేషన్ రిపీట్ చేశాడు. స్వార్థం లేని సారథిజైస్వాల్–రాహుల్‌తో ఓపెనింగ్ చేయించిన రోహిత్.. తాను మాత్రం నాలుగో పొజిషన్‌లో ఆడాడు. దీంతో అతడ్ని అందరూ ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. తాను రెగ్యులర్‌గా ఆడే ఓపెనింగ్ స్లాట్‌లో ఆడొచ్చు. అయినా టీమ్ కోసం సక్సెస్ కాంబోను మార్చొద్దనే ఉద్దేశంతో హిట్‌మ్యాన్ బ్యాటింగ్ ఆర్డర్‌లో కిందకు వచ్చి ఆడటంకామెంట్స్ చేస్తున్నారు.

# హైబ్రిడ్‌కు ఓకే కానీ.. ఐసీసీ అల్టిమేటంతో వెనక్కి తగ్గిన పీసీబీ



**దుబాయ్/కరాచీ:** చాంపియన్స్ ట్రోఫీ(2025) నిర్వహణపై సందిగ్ధత కొనసాగుతూనే ఉన్నది. హైబ్రిడ్ మోడల్ విషయంలో ఐసీసీ అల్టిమేటంకు ఒకింత వెనుకకు తగ్గిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) పలు డిమాండ్లు ముందుపెట్టింది. ఓవైపు హైబ్రిడ్ పద్ధతికి ఓకే అంటూనే వచ్చే మూడేండ్లు భారత్‌లో జరిగే ఐసీసీ టోర్నీలకు ఇదే పద్ధతి వర్తింపజేయాలని షరతులు పెట్టింది. శనివారం చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై పీసీబీ చీఫ్ మోహిసిన్ నక్వీ స్పంది స్తూ ' టోర్నీ నిర్వహణపై నేను అతిగా మాట్లాడాను.అలా చేస్తే పరిస్థితులు ఇంకా క్లిష్టంగా మారుతాయి. మేము మా ప్రతిపాదనలు ఐసీసీ ముందు ఉంచాం,
భారత్ కూడా వారి సిఫార్సులు చెప్పింది. ఏ నిర్ణయం తీసుకున్నా..అది అందరికీ సమానంగా ఉండాలి. అంతిమంగా క్రికెట్ గెలువాలన్నదే మా తపన అదే సమయ ంలో పాకిస్థాన్ ఆత్మగౌరవం కూడా ముఖ్యమే' అని అన్నాడు. దీనికి తోడు వార్షిక ఆదాయ వాటాలను కూ డా ఐసీసీ పెంచాలని పీసీబీ డిమాండ్ చేస్తున్నది.

# వినియోగదారులకు షాక్ ఇచ్చిన చమురు కంపెనీలు.. వరుసగా ఐదోసారి సిలిండర్ ధర పెంపు..

చమురు కంపెనీలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. వాణిజ్య సిలిండర్ ధరను పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర రూ.16.50 పెరిగింది. పెరిగిన ధరలు ఆదివారం నుంచి అమలులోకి వచ్చాయి. పెంపు తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో వాణిజ్య సిలిండర్ ధర రూ.1818.50కి పెరిగింది. ధరలు పెరుగడం వరుసగా ఇది ఐదోసారి. అలాగే, ఐదు కిలోల ఎఫ్‌టీఎల్ సిలిండర్ ధరపై రూ.4 వరకు పెంచింది. ఇక గృహ వినియోగ 14.2 కిలోల సిలిండర్ ధరలను మాత్రం పెంచలేదు. గత నెలల ప్రారంభంలో కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ లిండర్ ధరను రూ.62 పెంచగా.. అక్టోబర్ 1న రూ.48.5 పెరిగి రూ.1,740కి చేరింది. ఆగస్ట్ 1న సిలిండర్‌పై రూ.6.5 పెరిగింది. సెప్టెంబర్ 1న రూ.39 పెరిగింది. ఇప్పటికే పెరిగిన ధరలతో అందరూ ఇబ్బందులకు గురవుతున్నారు .ఎళ్లిళ్ల సీజన్‌లో సిలిండర్ల ధరల పెంప ుదలతో ఎల్పీజీపై ఆధారపడే వాణిజ్య సంస్థలు, చిరువ్యాపారులపై భారీగా ప్రభా వం పడే అవకాశం ఉన్నది. కమర్షియల్



ఎల్పీజీ ధరలు పెరిగినప్పటికీ డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్ ధరలో మార్పులు చేయకపోవడం స్వల్పంగా ఊరటనిచ్చినట్లయ్యింది. అంతర్జాతీయ చమురు ధరల ట్రెండ్‌కు అనుగుణంగా ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధరను ఆదివారం 1.45 శాతం పెంచారు. దేశ రాజధానిలో ఏవియేషన్ టర్బైన్ ఇంధనం ధర కిలోలీటర్‌కు రూ.1,318.12 పెరిగి రూ.91,856.84కి చేరింది. తాజాగా పెరిగిన ధరలతో కోల్?కతాలో రూ.1927, ముంబయిలో రూ.1771, చెన్నైలో రూ.1980, హైదరాబాద్‌లో రూ.2066 పలుకుతున్నది. ఇక డొమెస్టిక్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ.803 ఉండగా.. ఉజ్వల పథకం లబ్ధిదారులకు రూ.603కే అందుబాటులో ఉంది. ముంబయిలో రూ.802.50, చెన్నైలో రూ.818.50, హైదరాబాద్‌లో రూ.855 వద్ద కొనసాగుతున్నది.

# రోహిత్ శర్మ కొడుకు పేరు ఎంటో తెలుసా..? సోషల్ మీడియాలో నేమ్ రివీల్ చేసిన రితికా..!

భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ, రితికా దంపతులకు ఇటీవల తనయుడు జన్మించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు రోహిత్ దంపతులు తనయుడి పేరును గానీ, ఫొటోనుగానీ అభిమానులతో పంచుకోలేదు. ఈ క్రమంలో హిట్‌మ్యాన్ అభిమానులంతా ఏం పేరు పెట్టారు? అని తెలుసుకునేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో రితికా తనయుడి పేరును సోషల్ మీడియా వేదికగా రివీల్ చేసింది. రోహిత్ %–% రితికా జంట తనయుడికి 'అహాన్' అని పేరు పెట్టినట్లు ఇన్‌స్టా స్టోరీలో రితికా పేర్కొంది. క్రిస్మస్ నెల ప్రారంభమైన నేపథ్యంలో సెలబ్రేషన్స్ మొదలయ్యాయంటూ పేర్కొంది. ఫొటోలో నాలుగు శాంటాక్లాజ్‌లు ఉండడం విశేషం. ప్రస్తుతం రోహిత్ కుటుంబంలో నలుగురు సభ్యులు ఉన్నారు.ఇప్పటికీ ఈ జంటకు తనయ సమైరా ఉన్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన తనయుడి పేరును రివీల్ చేసిన రితికా.. ఎక్కడ ఆ పేరును పెట్టినట్లు చెప్పకుండా.. శాంటాలకు పేర్లు రాసి షేర్ చేయడం విశేషం. శాంటాలకు రో, రిట్స్, సమ్మీ, అహాన్ పేరు రాసి ఉన్న ఫొటోను షేర్ చేయడం అభిమానులను ఆకట్టుకున్నది. ఇక అహాన్ పేరుకు అర్థం ఏంటో తెలుసుకునేందుకు పలువురు అభిమానులు ప్రయత్నించారు. అహాన్ అనే పేరుకు అర్థాలు చాలానే ఉన్నాయి. సూర్యోదయం, ఆశాకిరణం, ఆరంభం అనే అర్థనాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం టీమిండియా ఆస్ట్రేలియాలో పర్యటిస్తుంది. అక్కడ ఐదు టెస్ట్ సిరీస్‌లో తలపడుతున్నది. ఇప్పటికే 1–0తో ఆధిక్యలో ఉన్నది.



పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌కు రోహిత్ దూరమైన విషయం తెలిసిందే. ప్రస్తుతం ప్రైమ్ మినిస్టర్ లెవెన్‌తో ప్రాక్టీస్ మ్యాచ్ జరుగుతున్నది.రోహిత్ మిడిలార్డర్‌లో దిగి.. మూడు పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. ఇక రెండురోజుల ప్రాక్టీస్ మ్యాచ్‌ని వర్షం కారణంగా 46 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన ప్రైమ్ మినిస్టర్ ఎలెవెన్ 43.2 ఓవర్లలో 240 పరుగులకు కుప్పకూలింది. సామ్ కోన్స్టాస్ (107) రాణించాడు. హన్నో జాకబ్స్ (61) అర్ధ సెంచరీ చేశాడు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా నాలుగు వికెట్లు, ఆకాశ్ దీప్ 2, సిరాజ్, ప్రసిద్ధ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా తలో వికెట్ దక్కించుకున్నారు. 241 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ప్రస్తుతం 37 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 204 పరుగులు చేసింది. ఇంకా లక్ష్యానికి 33 పరుగుల దూరంలో ఉన్నది.

# మన షట్లర్లు.. అదరగొట్టారు

సొంతగడ్డపై జరుగుతున్న సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత షట్లర్లు సత్తా చాటారు. సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్.. ఇలా ప్రతి విభాగంలోనూ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు...మన షట్లర్లు.. అదరగొట్టారు సయ్యద్ మోదీ బ్యాడ్మింటన్‌సింగిల్స్ తుదిపోరుకు సింధు, లక్ష్య సేన్ డబుల్స్‌లో గాయత్రి,మిక్స్‌డ్‌లో తనీషా జోడీలు ఐదు విభాగాల్లోనూ ఫైనల్స్‌కులఖ్‌నవూ: సొంతగడ్డపై జరుగుతున్న సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత షట్లర్లు సత్తా చాటారు. సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్.. ఇలా ప్రతి విభాగంలోనూ ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. పురుషుల సింగిల్స్‌లో లక్ష్య సేన్, మహిళల్లో రెండుసార్లు విజేత పీవీ సింధు, పురుషుల డబుల్స్‌లో పృథ్వీ కృష్ణమూర్తి/సాయి ప్రతీక్, మహిళల్లో గాయత్రి గోపీచంద్/ట్రీసా జాలీ, మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా క్యాస్ట్రో/ధ్రువ్ కపిల తుది పోరులో నిలిచారు. సెమీఫైనల్లో టాప్ సీడ్ సింధు 21–12, 21–9తో భారత్‌కే చెందిన 17 ఏళ్ల సంచలనం ఉన్నతి హుడా జోరుకు బ్రేక్ వేసింది. సింధు ఆదివారం జరిగే ఫైనల్లో వూ లూ యూ (చైనా)తో అమీతుమీ తేల్చుకోనుంది.టాప్ సీడ్ లక్ష్య 21–8, 21–14తో షోగో ఒగావ (జపాన్)ను ఓడించి జియా హెంగ్ జాసన్ (సింగపూర్)తో ఫైనల్‌కు సిద్ధమయ్యాడు. పురుషుల డబుల్స్ సెమీసలో పృథ్వీ/ప్రతీక్ ద్వయం 21–17, 17–21, 21–16తో భారత్‌కే పాలైంది.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఓటీటీలో హెబ్బా పటేల్ ఫీవర్.. ట్రెండింగ్‌లో సందేహం



కుమారి 21ఎఫ్ మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది హెబ్బా పటేల్ ఈ ముంబై భామ ఆ తర్వాత నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయినా.. ఓటీటీలో మాత్రం ఈ భామ నటిస్తోన్న సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటికే హనీమూన్ ఎక్స్‌ప్రెస్, వ్యవస్థ ట్రెండింగ్‌లో నిలుస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాయి.

తాజాగా ఇదే లైన్‌లో వెళ్తోంది సందేహం ఊరికి ఉత్తరాన ఫేం సతీశ్ పరంవేద డైరెక్ట్ చేసిన ఈ మూవీ థియేటర్లలో మంచి స్పందన రాబట్టుకోగా.. థ్రిల్లింగ్ లవ్ స్టోరీతో తెరకెక్కిన ఈ మూవీ మూవీ రీసెంట్‌గా ఈటీవీ విన్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ వారం విడుదలైన సినిమాల్లో సందేహం ముందు వరుసలో నిలిచి ట్రెండింగ్ అవుతోంది. విష్ణు వర్షిని క్రియేషన్స్ బ్యానర్‌పై సత్యనారాయణ తెరకెక్కించిన ఈ మూవీలో శ్వేతావర్మ, రాశిక శెట్టి, శుభ శ్రీ రాయగురు, శ్రీనివాస్ బోగిరెడ్డి, సుందర్ రావు పర్చా, చంద్రశేఖర్ రావు ఇతర కీ రోల్స్ పోషించారు. ప్రేమ, నమ్మకం, షాకింగ్ ట్విస్టుల నేపథ్యంలో సాగే ఈ చిత్రాన్ని ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేసేయండి.

# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న నటుడు శ్రీకాంత్



భక్తుల కొంగుబంగారం అయిన కొండగట్టు అంజన్నను టాలీవుడ్ సీనియర్ నటుడు శ్రీకాంత్ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం ఆలయానికి చేరుకున్న శ్రీకాంత్‌కు అర్చకులు, అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి శ్రీకాంత్ ప్రత్యేకపూజలు చేశారు. పూజానంతరం వేదపండితులు నటుడికి ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# విడుదల తేదీ ప్రకటించిన మోహన్ లాల్ 'ఎల్2 ఎంపురాన్'




మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం మలయాళంలో బ్లాక్ బస్టర్ అందుకుంది. ఈ సినిమాలో మంజు వారియర్ వివేక్ ఒబెరాయ్ టోవినో థామస్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇక ఇదే సినిమాను తెలుగులో మెగాస్టార్ చిరంజీవి గాడ్ ఫాదర్ పేరుతో తెలుగులో రీమేక్ చేశాడు. తెలగులో కూడా ఈ సినిమా మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. కాగా ఈ చిత్రం నుంచి సీక్వెల్ వస్తున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. లుసిఫర్ 2 ఎంపురాన్ అనే టైటిల్‌తో ఈ సినిమా రానుండగా.. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ అయ్యిందని సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. ఈ మూవీ షూటింగ్ ఈరోజు ఉదయం 5:35 గంటలకు, మలంపూజ రిజర్వాయర్ ఒడ్డున కంప్లీట్ అయ్యిందని.. సినిమాని కూడా మార్చి 27 2025న విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. ఇక సీక్వెల్‌కు కూడా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వం చేయనుండగా మురళి గోపి స్టోరీ అందిస్తున్నాడు. కాగా ఇందులో సూపర్ స్టార్ మోహన్ లాల్ మరింత స్టైలిష్?గా కనిపించనున్నట్లు టాక్. ఇదిలా ఉంటే.. పృథ్వీరాజ్‌కు దర్శకుడిగా ఇది మూడో సినిమా. మూడు సినిమాల్లో మోహన్‌లాల్ ప్రధాన హీరోగా ఉండటం విశేషం. ఇక ఈ సీక్వెల్ సినిమాను డబ్బును మంచి నీళ్ళలా ఖర్చు పెట్టే లైకా సంస్థ టేకోవర్ చేసుకుంది.

# పోలీసులు స్పందిస్తే విచారణకు వెళ్తా : రాంగోపాల్ వర్మ



ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన వ్యవహారంలో టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ పై ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ కేసు విచారణకు హాజరుకావాలని ఏపీ పోలీసులు రెండు సార్లు నోటీసులు పంపినప్పటికీ.. విచారణకు వెళ్లలేదు వర్మ. ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశాడు. కాగా తానేనెక్కడికీ పారిపోలేదు. చట్టాన్ని గౌరవిస్తా. ఇంకో షాక్ ఏంటంటే పోలీసులు ఇంత వరకు నా ఆఫీసులోకి కాలే పెట్టలేదంటూ ట్వీట్‌లో పేర్కొన్నాడు వర్మ. తాజాగా మీడియాతో వర్మ మాట్లాడుతూ.. నేను పారిపోలేదు.. హైదరాబాద్‌లోని డెన్‌లో ఉన్నా. నాపై ఐదు కేసులు పెట్టడం వెనుక కుట్ర ఉంది. నా రిప్లైపై పోలీసులు స్పందిస్తే విచారణకు వెళ్తానన్నాడు. అరెస్ట్ చేస్తారనే ముందస్తు బెయిల్ పిటిషన్ వేశా. అభిప్రాయాలు తెలుసుకునేందుకు ట్వీట్లు పెట్టా. నా ట్వీట్ల వెనుక రాజకీయ దురుద్దేశం లేదని క్లారిటీ ఇచ్చాడు. మరి దీనిపై పోలీసులు ఎలా స్పందిస్తారనేది చూడాలి.

# ధనుష్‌తో వివాదం.. సోషల్ మీడియా నుంచి వైదొలిగిన నయనతార భర్త



లేడి సూపర్ స్టార్ నయనతార తమిళ అగ్ర కథానాయకుడు ధనుష్‌ల మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది.

అయితే, ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాతగా వ్యవహరించిన 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారు. ఆ క్లిప్పింగ్‌ను డాక్యుమెంటరీలో వాడుకునేందుకు అనుమతి లేకపోవడంతో రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నయనతారకు లీగల్ నోటీసులు కూడా పంపారు. ఈ క్రమంలోనే ధనుష్‌ని లక్ష్యంగా చేసుకొని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. చట్టపరంగా తేల్చుకుంటానని తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యవహారం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే ధనుష్ కోర్టును ఆశ్రయించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ విషయంపై ఇప్పటికే కోలీవుడ్ రెండు గ్రూప్‌లుగా విడిపోయి కొందరూ నయన్‌కు సపోర్ట్ చేస్తుండగా మరికొందరు ధనుష్‌కి మద్దతుగా నిలుస్తున్నారు. అయితే ఈ వివాదంకి సంబంధించి ప్రస్తుతం కోర్టులో కేసు విచారణ జరుగుతుండగా.. తాజాగా నయనతార భర్త విఘ్నేశ్ శివన్ సోషల్ మీడియా నుంచి వైదొలిగినట్లు తెలుస్తుంది. రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న నయనతార భర్త విఘ్నేశ్ మాట్లాడుతూ.. అజిత్ సినిమా ఎంతవాడు గాని సినిమా కోసం తాను పాటలు రాశానని.. అయితే అజిత్ నేను రౌడీనే సినిమా చూసి తనను మెచ్చుకున్నారని తెలిపాడు. అయితే నేను రౌడీనే విడుదల కావడానికి ముందే ఎంతవాడు గాని విడుదల పెట్టారు.

# 'క' ఫ్లాప్ అయితే సినిమాలు వదిలేసి వెళ్లేవాడిని : కిరణ్ అబ్బవరం



తెలుగు ఇండస్ట్రీలో చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అందుకుంది 'క' చిత్రం. టాలీవుడ్ యువ నటుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు సుజీత్, సందీప్ ఇద్దరు దర్శకులు సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. కిరణ్ అబ్బవరం సోంత బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమాను చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ బడ్జెట్‌తో నిర్మించారు. నయన్ సారిక కథానాయికగా నటించింది. దీపావళి కానుకగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా.. రూ.50 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చి సందడి చేస్తున్న విషయం తెలిసిందే. ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లో 'క' ప్రస్తుతం రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఇదిలావుంటే ఈ సినిమాకు ఓటీటీలో వస్తున్న రెస్పాన్స్ సందర్భంగా చిత్రయూనిట్ తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ ప్రెస్ మీట్‌లో కిరణ్ మాట్లాడూతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఈ సినిమా ఇంతటి విజయం సాధించినందుకు చాలా హ్యాపీగా ఉంది. థియేటర్‌తో పాటు ఓటీటీలో కూడా మంచి టాక్‌తో ఈ సినిమా నడుస్తుంది అని తెలిపారు. ఈ సినిమా సక్సెస్ కాకపోతే సినిమాలు మానేస్తా అన్నారు. నిజంగానే అదే చేసేవారా? అని రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు కిరణ్ సమాధానమిస్తూ.. నేను మాట మీద నిలబడే మనిషిని. ఈ సినిమా ఫ్లాప్ అయ్యి ఉంటే కచ్చితంగా సినిమాలు వదిలేసి వెళ్లేవాడిని చెప్పుకోచ్చాడు.

# బిగ్ బాస్ నుంచి ఎలిమినేట్ అయిన టేస్టీ తేజ.!



బుల్లితెర ప్రేక్షకుల ఫేవరేట్ షో బిగ్ బాస్ సీజన్ 8 చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే 13 వారాలుగా అలరిస్తున్న ఈ షో మరికొన్ని రోజుల్లో ముగియనుంది. అయితే ఈ షోకి సంబంధించి ఆదివారం వస్తుందంటే చాలు ప్రేక్షకులు టెన్షన్‌తో టీవీలకు అతుక్కుపోతారన్న విషయం తెలిసిందే. ఇప్పటికే హౌజ్ నుంచి బేబక్కతో పాటు, శేఖర్ బాషా, అభయ్, సోనియా ఆకుల, గంగవ్వ, హరితేజ, నవీన్ తదితరులు ఎలిమినేట్ అవ్వగా.. ఈ వారం ఎవరు ఎలిమినేట్ అవ్వబోతున్నారు అనేది ఆసక్తికరంగా మారింది. ఇక ప్రస్తుతం హౌజ్‌లో 9 మంది మిగిలారు. అందులో ఈ వారం నామినేషన్స్ లో 8 మంది ఉండగా.. ఎలిమినేషన్స్ షాకింగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. ఎవరు ఊహించని విధంగా ఈ వారం డబుల్ ఎలిమినేషన్ ఉందని బిగ్ బాస్ తెలిపాడు. దీంతో శనివారం నాడు హౌజ్ నుంచి టేస్టీ తేజ ఎలిమినేట్ అయ్యాడు. వైల్డ్ కార్డు ద్వారా బిగ్ బాస్ సీజన్ 8లో అడుగుపెట్టిన తేజ.. ఈ వారం నామినేషన్స్‌లో ఉండగా.. తక్కువ ఓటింగ్‌తో డేంజర్ జోన్‌లో ఉన్నాడు. దీంతో తక్కువ ఓటింగ్ ఉన్న తేజ హౌజ్ నుంచి బయటకు వచ్చేశాడు. మరోవైపు ఈరోజు పృథ్వీ ఎలిమినేట్ అవ్వనున్నట్లు సమాచారం. అయితే హౌజ్ నుంచి బయటకు వెళ్లిన టెస్టీ తేజ ఎంత రెమ్యునరేషన్ తీసుకున్నారనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ సీజన్‌లో అక్టోబర్ 6 న వైల్డ్ కార్డు ద్వారా ఎంట్రీ ఇచ్చిన టేస్టీ తేజ. దాదాపు 8 వారాల పాటు బిగ్ బాస్ హౌస్ లో ఉన్నాడు. దీంతో అతడికి వారానికి రూ. 4 లక్షల చొప్పున తెలుస్తుంది.

# నా ఫేవరేట్ హీరో ప్రభాస్.. రాజాసాబ్ షూట్‌పై మాళవిక మోహనన్ ఆసక్తికర కామెంట్స్



గ్లోబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి మారుతి డైరెక్షన్‌లో నటిస్తోన్న రాజాసాబ్ హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన మోషన్ పోస్టర్ ఇప్పటికే రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ మాళవిక మోహనన్ ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. కాగా తెలుగులో తొలి సినిమానే ప్రభాస్‌తో చేయడం పట్ల చాలా ఎక్జయిటింగ్‌కు లోనవుతోంది మాళవిక. తాజాగా మీడియాతో చేసిన చిట్‌చాట్‌లో రాజాసాబ్ గురించి ఆసక్తికర వార్త షేర్ చేసి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. రాజాసాబ్ షూటింగ్ దాదాపు పూర్తయింది. ఇది నా తెలుగు డెబ్యూ సినిమా. అంతేకాదు ఇది నా ఫేవరేట్ హీరో ప్రభాస్ సినిమా. రాజాసాబ్ అవుట్‌పుట్ చాలా బాగా వచ్చిందని చెప్పింది. తాజా టాక్ ప్రకారం రాజాసాబ్‌లో ఓ పాట పెండింగ్‌లో ఉండగా.. 2024 ముగిసే లోపు ఇటలీలో షూట్ పూర్తి చేయనున్నారట. మొత్తానికి రాజాసాబ్ ఈ ఏడాది ఫినిషింగ్ టచ్ ఇవ్వబోతున్నాడన్నమాట. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ సరికొత్తగా కనిపిస్తూ సందడి చేస్తున్నాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861